




నందినీ ఫిలింస్ వారి "ఇల్లు-ఇల్లాలు" చిత్రంలో ఆలుమగలుగా వాణిశ్రీ, కృష్ణ



Interpub/BG-15 TEL

NIKETAN

యువతీ యువకుల ఆనందానికి
ఆంతరంగిక సమస్యా పరిష్కారానికి
అనుభవానికి, లైంగిక విజ్ఞానానికి
ఎల్లప్పుడూ— **అంబడిపూడి**
పుస్తకాలనే చదవండి. మీ ఊళ్లో
న్యూస్ ఏజెంటును అడగండి. లేదా
10 రూపాయలు పంపుతూ మాకు
వ్రాయండి. పంపుతాము.
జలజ ప్రచురణలు, విజయనగరం-3

ఉబ్బసమునకు వనమూలిక

స్వర్గీయ శ్రీ శంభూనాథ్, రాజస్థాన్ నందు ప్రఖ్యాత రాజకీయ మరియు సాంఘిక ప్రజానాయకుడు. ప్రస్తుతము యీ వనమూలికను వీరి మనుమడైన శ్రీ కేశవ మోహన్‌లాల్ ఉబ్బస వ్యాధి నివారణకొరకై (బీదలకు) పంచిపెట్టుచున్నారు. మొట్టమొదట యీ వనమూలికను శ్రీ శంభూనాథ్ వారికి ఒక సన్యాసిచే యివ్వబడెను. అదిమొదలు ఉచితముగా వీరు దీనిని 40 యేండ్లు పంచిపెట్టిరి. వీరి నిస్వార్థ సేవ కొరకై ప్రభుత్వంవారు వీరికి ఉపకారవేతనం ఇచ్చిరి. అటుపైన వీరు ఈ నిస్వార్థ సేవను తన మనుమునికి అందజేసి సన్యాశ్రమము స్వీకరించెను. ఇప్పుడు ఈ మనుమడు ఈ కార్యమును చేయుచున్నారు. వీరు ఈ సందర్భమున యీ ప్రజాసేవకు ధనికులనుండి ధన సహాయం కోరుచున్నారు. ఈ వనమూలి కనుమూడుదఫాలువ్పుకొన్నవెంటనే అనేక ఉబ్బస వ్యాధిగ్రస్తులు స్వస్థతచెందిరి. బాధితులు ఈ ఓషధికై ఇంగ్లీషులో వ్రాయండి.

SRI KESHAV MOHAN LAL
P. B. No. 11463,
Calcutta—6

ప్రకటన కర్తలు :

బాబా శ్రీ శంభూనాథ్ సేవా కేంద్రం పశ్చిమబెంగాల్ సొసైటీస్ రిజిస్ట్రేషన్ 1961 చట్టముప్రకారము రిజిష్టరైనది.

ఇది ఉబ్బస వ్యాధి బాధితుల కొరకై వ్యాధిగ్రస్తుల చందాలతో నడుపబడుచున్నది. ఇందులో డాక్టర్లు మరియు మెడికల్ ప్రాక్టీషనర్లు కూడా కలరు.

ఉత్తరాలు

ముఖ చిత్రం

అట్ట వెనుక చిత్రాలు యిలాంటి ప్రసిద్ధికెక్కిన పత్రికలో, అందరూ చదివే యీ పత్రికలో ఉండడం శోచనీయం. ఇప్పటికే యీ విషయం మీద చాలా మంది వ్రాసారు. దయచేసి ఆ ఫోటోలను వేయటం ఆపుతారని ఆశిస్తున్నాను.

చంద్రమౌళి (విజయవాడ)

*

మా అభిమానులు కృష్ణ, శుభల ముఖచిత్రం ఎంతో చక్కగా వుంది. 'రాగధార' సీరియల్ వచ్చే పత్రిక కొరకు ఎదురుచూసేలా చేస్తూంది.

ఎస్. రమేష్, లక్ష్మి (రాజమండ్రి)

*

హాలీవుడ్ స్థాయిలో 'మోసగాళ్ళకు మోసగాడు' వంటి గొప్ప క్రైయిమ్‌చిత్రం నిర్మించిన ఆంధ్రుల ఏకైక అభిమాన జేమ్సుబాండ్ హీరో కృష్ణగారి ముఖచిత్రం సన్నెంతగానో ఆకర్షించింది.

పి. జోసఫ్ (వాల్తేరు)

కథలు


ఉన్న కథలలో కాటేశాడు, కథ చాలా బావుంది సుబ్బారావు కేవలం తనతోపాటు వుంటున్న జయ లాగే ఆమె చెల్లెలు కూడా అలాంటిదే అనుకోడంలో బుద్ధి తక్కువపని చేసినాడు. జయ తన వాళ్ళకు తన జీవితం నాశనం చేసుకుంది. అయితే జయకున్నంత త్యాగబుద్ధి సుబ్బారావుకు లేకపోయింది. వాడొట్టి ఫూల్.

నేటి కాలేజి వాతావరణంకు దగ్గరగా వున్నటువంటి 'దూతమేఘం' కథ చాలా ఇంట్రెస్టుగా వుంది. గీతాన్నృతం అనుకున్నట్లుగా పార్వతి తనది కాకుండా మబ్బుగాడికి కావడం తలతీసేసినట్లు అయ్యింది. ఏమయినా పోటీ లేకుండా గీతిగాడు ఎన్నికయినాడు.

యస్. యుగంధర్, విజయ. (కరీంనగర్)

వాయిదాల పద్ధతిపై ట్రాన్సిస్టరు

సూపర్ డీలక్స్



3 బ్యాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ ధర రు. 165/—.

నెలకు రు. 10/—వంతున చెల్లించి ప్రతి గ్రామమునకు మరియు పట్టణమునకు పంప వచ్చును. ఇంగ్లీషులో మాత్రమే వ్రాయండి.

RAJ AGENCY (A. P. W.)
Post Box No. 2166, Delhi-7.

వ్యాసాలు

శ్రీమతి రామలక్ష్మిగారు 31—3—72 సంచికలో వ్రాసిన 'ఎక్కడుంది సభ్యత?' వ్యాసంలో యువతరమును అడ్డుపెట్టుకొని, నడివయస్కులు, పెద్దలు చేసే అసభ్య మనస్తత్వాల్ని చక్కగా విమర్శించారు. నారీలోకంలో కనీసం వారైనా మమ్మల్ని అర్థం చేసుకున్నందుకు నా అభినందనలు. ఇకముందు కూడా సంఘ చైతన్యానికి పనికి వచ్చే వ్యాసాల్ని వ్రాయాలని కోరుతున్నాను.

ఎ. వి. రమణ (పూరి)

* *

అమెరికాని కనిపెట్టిన వ్యక్తి కొలంబస్ అని చదివేవారము. ఆ తర్వాత ఎవరెవరో ఏవేవో సిద్ధాంతాలు చెప్పారు. కొలంబస్‌కాదు 'స్కాండినేవియా' (స్వీడెన్, నార్వే మొదలయిన దేశాల ప్రాంతం)వారు, అని కొందరు చరిత్రకారులు అన్నారు. మరికొందరు ఇద్దరకాకారు 'ఫొనీషియన్'లు (నేటి లెబనాన్ ప్రాంతం వారు) అన్నారు. ఇప్పుడు సుప్రసిద్ధ మానవజాతి శాస్త్రజ్ఞుడు థార్‌హెయెర్‌డాల్ (ఈయన నార్వే దేశంవాడు) మొట్టమొదట అమెరికా చేరిన ఇతర ప్రాంతం వారు నేటి ఇస్రాయెల్ నుంచి బయలుదేరిన కొందరు నావికులు అయిఉండవచ్చునని ప్రకటన చేశారుట 'న్యూస్‌ఫ్రమ్ ఇస్రాయెల్' 1—4—72 తేదీ సంచిక). అయితే, ఆయన ప్రకటన ప్రకారం వీరితో బాటు ఈజిప్టు, ఫొనీషియా ఆసియా మయినర్ ప్రాంతం నావికులు కూడా వెళ్ళి ఉండవచ్చుట. . . . .

జి. రామలింగం (మదరాసు)

ఓం నమఃశివాయ

పూజ్యులైన సరస్వతీగిరిగారూ!

కం. అమ్మా! తమరి కవిత్వం
ఆంధ్రపత్రికలో చదువుతూచదువుతూ
ఇంటింటా పుట్టాడో కని
ఈ కవిత్వంఇంతేకదా హోంచ్‌అంటూ!

కం. ఉడతా భక్తిగ వ్రాశా
మీరికేగాదు, అంటే అనుకున్నారు
బుస్సులే కవిత్వం వ్రాయాలని
బూతుశబ్దాలకుతట్టుకోలేమావనం?


కం. ఎక్కడా యతిలేదని
ఏదోమతిలేదని ప్రాసంలేదనిఅంటున్నారు
ఐరావతాన్ని చూసి కుక్కలు
అర్చుతున్నాయి అనుకుంటే చాలుకదండి

కం. ఓనామాలు మరచిపోయిన నాకు
ఔరా! ఇన్నాళ్లకుఅవసరం మీ కవిత్వం వల్ల కాదే!
అంతా ఏమనుకుంటే నేం
అః! మనపని మనం చేసుకుందాం తలీ!

కం. కవిసామ్రాజ్ఞీ! కవిత్వాన్ని
కాకరువుల పాలుచేసే వాళ్లకుకాకుండా
కితాబులు ఎలా దక్కును
కీరములకు, కవికోకిలములకు? అంటే నంటారా?

గాలికితోడు అందము !

ర్యాలిఫాన్ యొక్క ఇంజినీర్లు అందమును మెచ్చుకొంటారు.
కనుక ర్యాలిఫాన్ యితర టేబుల్ ఫాన్లకంటె
ఆకర్షణీయముగా ఉండేలా డిజైనుచేయబడినది.



తరగని అందము

ర్యాలిఫాన్ యొక్క అందము ఆకర్షిస్తూనే ఉంటుంది. దానికి మేము అదనముగా ఒక పెయింటు కోటింగు యిస్తాము. కనుక దాని అందము చాల కాలము ఉంటుంది. ర్యాలిఫాన్ ఏ రంగు చోటుకైనా సరిపోయేలా నీలి, లేత పసుపు పచ్చ మరియు ఆకుపచ్చని రంగులో లభిస్తుంది.

20% ఎక్కువ చల్లగాచేసే శక్తి

ర్యాలిఫాన్ దాదాపు నిమిషానికి 85 ఘన మీటర్ల గాలిని మారుస్తుందని పరీక్షలలో తేలింది. అంటే వేరే ఏ యితర టేబుల్ ఫాన్ కంటె 20% హెచ్చు గాలిని మారుస్తుందన్న మాట.

పిల్లలకు అపాయములేని చక్రము

పొరపాటున చేయి వేసినా, పాపాయి చిన్న వేళ్లు కూడ దూరని విధముగా దాని చక్రము నిర్మించబడినది.

ర్యాలిఫాన్లు వివిధ రకములవి టేబుల్, సీలింగ్, వాల్, పెడెస్టల్, ఎక్స్‌హాస్ట్, మిని మల్టి-పర్పస్ మరియు కారు ఫాన్లు లభిస్తున్నాయి.

ర్యాలిఫాన్ మోటారు దిట్టమైన, నిశ్శబ్దముగా పనిచేసే రకముది.

అది ఎన్నో గంటలు ఆగకుండా, చప్పుడు లేకుండా తిరిగేలా ప్రత్యేకముగా డిజైను చేయబడినది. నిజానికి, ర్యాలిఫాన్ మీరు కొనగలిగే అతి నిశ్శబ్దమైన టేబుల్ ఫాను. మీ వాడుకలో మీకు పొదుపు చేకూర్చాలని మేము మోటారును యితర టేబుల్ ఫాన్ల మోటర్ల కంటె తక్కువ కరెంటు తీసుకొనేలా డిజైనుచేసేము. దానితో మేము పూర్తిగా 2-ఏళ్ల గ్యారంటీ యిస్తాము. మీ యింటికో హాంగు ఏర్పరుచుకోండి: ఒక ర్యాలిఫాన్ కొనుక్కోండి.

చల్లని, మంచి గాలికి

ర్యాలిఫాన్

RI 3493

డిస్ట్రిబ్యూటర్లు: జెల్ డి ఎంటర్‌ప్రైజెస్, 141, దుర్గ భవన్, రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద

కం. కురంగములకు వడకాల
కూజితములు కోకిలంకు నేర్పాడెవడు?
కృపచేతను ఆ అ
క్ష్వారవరదుడే మనకందానికిఛందంకాదా!

కం. కెనలేని భక్తియుక్తుని
'కేవలం శివోహం అనుచు వ్రాసినట్టి ఈ
శైత్రలు ప్రకటించుకొనుచు
కొసరికొసరి పత్రికలు, ఒద్దనుటకు
ధైర్యం కద్దా?

కం. కోపము వలదో తల్లీ!
కాపీన పటాటోపము కలిగెను మనకీ
కంపగు సందన్న వలన,
కఃవిత్వము ఒక్క నన్నయుకే కాపీ
రైటా?

ప్రేమ (హనుమకొండ)

శివుడికి సవాలు

కం. పురహర! గర్వింపకు మా
గరళమ్మునవలీల మింగగరిగితివనుచున్
గిరిగారి కావ్యరస మొక
అరగుక్కెడు త్రాగిచూడుమా పస తెలి.
యున్

"శిశిర"

పుస్తకాలు

శివాచంద్రవర్మార్ ముఖచిత్రం గల పత్రికలో పుస్తకాలు శీర్షికలో శ్రీశ్రీ గారు రాసిన రెక్కవిప్పిన రివల్యూషన్ మీద శ్రీ వి. యస్. అవధానిగారు రివ్యూ రాస్తూ ప్రొఫెసర్లు ప్రశ్నల వల్ల బట్టలూడిపించుకున్న రాజులు (7 పుట) అనే బదులు ప్రశ్నలవల్ల బట్టలూడిపించుకున్నరాజులు ప్రొఫెసర్లు అంటే తప్పవుతుందా? అర్థంలో తేడా వస్తుందా? ఏవరిశైలి వారిది, ఫలానా రీతిలోనే మాత్రమే రాయాలని నియమమేమీ లేదు గదా అని రాశారు.

ఉత్తరాలు

అవధానిగారూ! తేడా ఏమీ రాదు. తప్పు అంతే కన్నాకాదు. శ్రీశ్రీ గారి శైలి శ్రీశ్రీ గారిదే. తన స్టైలులోనే రాయాలని శ్రీశ్రీ గారు ఎవర్నీ ఎప్పుడూ బలవంత పెట్టలేదు.

ఉదాహరణ

వగైరామంతా కవితాశ్రైలిలో రాసిన శ్రీశ్రీ ఇంగ్లీష్ మాటలను ధారాళంగా ఉపయోగించుటలో ఏదో విశేషమేదో ఉండితీరుతుంది అని సందేహం వెలిబుచ్చారూ! ఆ 'విశేషం' మీకు అర్థం కాలేదా? అర ంకాని మీరు శ్రీశ్రీ పుస్తకం మీద రివ్యూ రాయడం హాస్యాస్పదం. ఏదో విమర్శించాలి గదా అనుకొని మాత్రం ఎవర్నీ విమర్శించవద్దు.


"విమర్శ ఎప్పుడూ సృజనాత్మకంగా ఉండాలి."

ఈ ఉత్తరాన్ని 'ఉత్తరాలు' శీర్షికలో ప్రచురిస్తారని ఆశిస్తూ......

ఎమ్. మోహన్‌దాస్ (ముద్దనూరు)

రచయిత జవాబు

24—3—72 పత్రికలో 'ఇప్పుట మనుష్య అను కొనవచ్చు' అన్న కథలోని ఏకవాక్యం మీద కర్నూలు పాఠకులు వ్రాసిన వుత్తరం ఆశ్చర్యాన్ని కలుగజేసింది. మేరీ అగజలీన, మరియు సుశీలలాంటి వారు ఆ కంపార్టుమెంటులో లేకపోవటం వలన ఈ వివరణ కథలో రాలేదు. ఒకవేళ అలాంటి వారున్నా కేవలం 'కేరళ', 'ఆడపిల్లలు', 'ట్రయినింగ్' అన్న మాటలు విన్నంతనే యింత వివరణ చేయాల్సిన అవసరం వారికి కలగలేదేమో. ఏమైనా కథకూ, వార్తాపత్రికలలో వచ్చే "వార్త"కూ భేదం వున్నదని వారు గ్రహిస్తే అంత ఆవేశానికి లోనయ్యేవారు గాదేమో!—'రచయిత'(మద్రాసు) ●



ఆంధ్రసచిత్ర వారపత్రిక

స్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
శుక్రవారం: 21-4-72
శ్రీ పరీధావినామ సం॥అధికవైశాఖమాస॥శు అష్టమి
సంపుటము: ౬౨ సంచిక: 35
స్థాపితము:
1908
సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్
ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి. మద్రాసు - 1
విడి ప్రతి వెల 50 పైసలు

పోస్టుద్వారా

సంవత్సర చందా	31.20
6 మాసముల చందా	15.60
3 మాసముల చందా	7.80

విషయానుక్రమణిక

ముఖచిత్రం: నటి రాజశ్రీ
(ఫోటో: శ్రీ వి. అర్జునరావు)


అధిక పన్నులు
రక్షించండి!
బంగ్లాదేశ్
భారత దేశంతో తగాదా ద్వారా వినాశనానికి దారి
మర్యాదకరమైన మార్గంలో భారత దేశంతో శాంతి సాధన
రహదారుల కూడలిలో భుట్టో



చుట్టమొచ్చి...

కాటూరు రవీంద్ర-త్రివిక్రమ్

వీధి "తలుపు చప్పుడవుతోంది. వెళ్లి చూసిరా కామాక్షీ ..." వరలక్ష్మి వంకాయ ముక్కలు తరుగుతూ కూతురికి పురమా యించింది. చేతిలోవున్న వారపత్రిక క్రింద పెట్టి సణుక్కుంటూ వెళ్లి తలుపుతీసి నిర్ఘాంతపోయింది.

"ఎవరండీ....మీరు?" అంది కళ్లు రెప రెపలాడిస్తూ.

చేతుల్లో సూట్‌కేసు, హాండ్‌బ్యాగు లతో భార్యా భర్తలూ, యిద్దరూ పిల్లలూ గుమ్మంలో నిల్చుని ఉన్నారు. వాళ్ల నేనాడూ చూసిన జ్ఞాపకంలేదు పదహా రేళ్ల కామాక్షికి.

"సీతారాం యిల్లు యిదేనా?"

"వారు మా నాన్నగారే! రండి లోపలికి" అంటూ ఆహ్వానించింది.

వాళ్లకంటే మునుపే పరుగెత్తుకొచ్చి తల్లి చెవిలో "అమ్మా ఎవరో చుట్టా లొచ్చారే" అంది గాభరాగా.

నీరుకారిపోతూ "చుట్టాలా?!" అంది వరలక్ష్మి. సగం తరిగిన వంకాయ అలాగే చేతులమధ్య ఉండిపోయింది. "ఈ కరువు రోజుల్లో...." అనుకుంటూండగానే వాళ్లొ చ్చేసారు లోపలికి.

"వరాలూ! నేనోయ్ శ్రీపతిని" అంటూ చనువుగా వంటింటి గుమ్మం దగ్గరికి వచ్చాడు అతను. వరలక్ష్మి దిగ్భ్రాంతితో వెనుదిరిగి "అరే....నువ్వట్రా అన్నయ్యా" అంది సంతోష సంభ్రమాలతో.

కామాక్షి కళ్లప్పగించి చూస్తూండి పోయింది.

"ఏం వదినా, కులాసాగా ఉంటు న్నారా?" అంటూ పలకరించింది శ్రీపతి భార్య.

"ఏవమ్మా సుభద్ర వదినా, బొంబాయి వెళ్ళినా వళ్ళు చెయ్యలేదేమిటి?" అంది

ఖలోక్తిగా.

"బొంబాయి నీళ్లల్లో టానిక్కేమన్నా కలుపుతారని చెప్పారేమిటి నీ కెవరన్నా?" అన్నాడు శ్రీపతి నిండుగా నవ్వుతూ.

"లేదులేరా. ఎలాగైనా పై వూళ్లు వెళ్లినవాళ్లు పళ్లుచేసో, రంగు తిరిగో రావటం రివాజయ్యో" అంది వరలక్ష్మి.

"అద్సరేగానీ, సీతారాం బావ ఏడీ?"

"ఆఫీసునుండి యింకా రాలేదు. వచ్చే వేళయింది. నిల్చోబెట్టే మాట్లాడు తున్నాను. ఒసేవ్ కామాక్షీ, అలా మొద్దు లాచిప్పలా నిల్చోపోతే మామయ్యకో కుర్చీ వెయ్యకూడదూ?" అని గదమాయించింది కూతుర్ని.

"ఆ....దానికేం తెలుసులెద్దూ చిన్న పిల్ల. అయినా, పరాయి వాడికిలాగ నాకు మర్యాదలేమిటి? ఆ పీట యిలా పడెయ్యి కూర్చుంటాను" అంటూ తనే లాక్కుని కూర్చున్నాడు.

కామాక్షి తెగ సిగ్గుపడిపోయింది.

తల్లితో యింత చనువున్న మామయ్య గురించీ, తన కసలు బొత్తిగా తెలియనందుకు చాలా విచారం కలిగింది. తనకు ముందుగా చెప్పనందుకు తల్లిమీద కోపం కూడ వచ్చింది. ఇందాక సగంలో వదిలేసిన వారపత్రికలో సీరియల్ జ్ఞాపకానికొచ్చి వాళ్ల మధ్యలోంచి వెళ్లి గదిలో కూర్చుంది, పుస్తకం ముందేసుకుని.

ఒక పేజీ చదివిందో లేదో శ్రీపతి కూతురు పన్నెండేళ్లదీ, కొడుకు పదేళ్లవాడూ వచ్చి మొహంలోకి చూస్తూ నిల్చున్నారు. తలెత్తి చూసింది. వాళ్ల కళ్లల్లో స్నేహాభిలాష గోచరించింది.

"నీ పేరు ఏమిటమ్మడూ?"

"ఇందుమతి"

"నీ పేరు?"

"సుధాకర్..." చలాకీగా సమాధానం చెప్పాడు.

"ఏం చదువుతున్నారు?"

"నేను టెన్త్. వీడు సెవెన్త్."

"కూర్చోండి"

యిద్దరూ మంచంమీద కూర్చున్నారు. వాళ్ల మొహాల్లో చిరునవ్వు. కామాక్షికి వాళ్లతో యింకేమి మాట్లాడాలో అర్థం కాలేదు. మనసు కథమీదకి పీకుతున్నా, 'పిల్లలతో మాట్లాడకపోతే బావుండదు' అనే సందిగ్ధంలో బలవంతాన బొంబాయి గురించి తెలిసీ, తెలియని ప్రశ్నలు వేసింది. ప్రతి ప్రశ్నకీ చక్కగా సమాధానాలు చెప్పారు. వాళ్ల మాటలెంత ముచ్చట గొలిపినాయి కామాక్షికి. వాళ్లకబుర్లమధ్య వాళ్లకి బి.టెక్.చదువుతున్న 'శ్రీకాంత్' అనే అన్నయ్యఉన్నట్లు తెలుసుకుని తెల్లబోయింది.

"అయితే మామయ్యకీ, అత్తయ్యకీ పెళ్లీడు కొచ్చిన కొడుకున్నాడన్నమాట?!" అనుకుంది మనస్సులో. "వాళ్ల కంత వయసున్నట్లే కనిపించరు!" అని ఆశ్చర్యపోయింది.

పిల్లలకి కాస్త కొత్త వదలి కబుర్లలో పడ్డారు. కామాక్షి మాత్రం 'శ్రీకాంత్' గురించి వూహించుకుంటోంది. "అత్తయ్య, మామయ్య, పిల్లలిద్దరూ ఎర్రగానే ఉన్నారు కాబట్టి, శ్రీకాంత్ కూడ ఎర్రగా ఉండొచ్చును...." అనుకుంటూ తను చూసిన కుర్రాళ్లల్లో అందంగా వున వాళ్లతో పోల్చుకుని శ్రీకాంత్ రూపాన్ని వూహించుకో సాగింది. మరికాస్సేపు సినిమా హీరోలతో కూడ పోల్చుకుంది!

అంతలో భోజనాలకి పిలుపు రావటంతో, వడ్డన ఏర్పాట్లకోసం వంటింట్లోకి వెళ్లింది. ఆసరికి సీతారాం వచ్చి శ్రీపతితో భేటీ వేసుక్కూర్చున్నాడు. సుభద్ర కూడ చనువుగా కలిసిపోయి, వద్దు వద్దంటున్నా వినకుండా తను కూడా వడ్డనకి దిగింది. మగవాళ్లు, పిల్లలూ భోజనాలు చేసిన తర్వాత ఆడవాళ్లు కూర్చున్నారు.

"ఏమిటోనమ్మా సుభద్ర వదినా! వాడు మా పిన్ని కొడుకేగానీ, సొంత అన్నయ్య కంటే ఎక్కువ ఆపేక్షగా ఉంటాడు. మాకు కూడా ఆ భేదాలులేవు. వాడు ఒక్కగా నొక్క కొడుకు. చదువులో రత్నం. వాడి చదువు మద్రాసులో, విదేశాల్లో కావటంవల్ల నీ పెళ్లికి చూట్టమేగానీ, మళ్లీ నా పెళ్లితో నేను మన వాళ్లందర్నీ వదిలి యిటు వచ్చిం తర్వాత చూసింది లేదు! అబ్బ.....ఎన్నాళ్లయిందనీ...... మిమ్మలి మళ్లీ చూస్తుంటే యింకో జన్మలా ఉంది నాకు...."

వరలక్ష్మి మాటలకి మందహాసం చేసింది సుభద్ర.

"నువ్వు కూడ చంద్రుడికి వెన్నెలలా వాడికి తగ్గదానివి. మరో ఆడపడుచయితే, వాడి హోదాకి ఎంత అహంభావమున్నా చూపేది"

"చాల్లే వదినా! మరీ పొగిడేస్తే కడుపు నిండిపోయి అన్నం సయించదు. పైగా, నీ వంట కూడ అద్భుతంగా ఉండి, వదల బుద్ధికావటం లేదు" అంది సుభద్ర.

వరలక్ష్మి నోరారా నవ్వింది, "నువ్వు మాత్రం ఏం తక్కువలే" అన్న అర్థంతో. కామాక్షి మౌనంగా వాళ్ల సంభాషణ వినసాగింది.

* * *

"కరువులో అధికమాసమని అసలే అప్పులబాధతో చస్తుంటే వీళ్లొచ్చి పడ్డారేమిటి కొంపమీద?"

"సర్లెండి, మెల్లగా మాట్లాడండి వినగలరు! మన కొంపకిది షరా మామూలేగా! క్రిందటి నెలలో మీ తమ్ముడి కుటుంబంవచ్చి, ఆవిడకి వైద్యమని చెప్పి నానాయాగీ చేసి, రెండొందల అప్పులు చేయించి మరీ వెళ్లారు. ఇప్పుడు వీళ్లు! ఎలా కాదంటాం చెప్పండి? మన మధ్యతరగతి కుటుంబాల కొచ్చిన ప్రమాదమే యిది. ఇదెక్కడి శాపమొ, ఈ చుట్టాలు కూడ పని గట్టుకుని మన కొంపలమీదే వాలతారు. డబ్బున్నవాళ్ల కొంపల కెళితే నౌకర్లచేత మాట్లాడిస్తారు. ఇక్కడ చింపిరితలలతో, మాసిన చీరలతో మనమే దేభ్యాల్లా దర్శనమిచ్చి వెళ్లమనలేక 'రండి.. రండి....' అంటూ ఆహ్వానాలు పలుకుతాం"

"నాకు రావాల్సిన ప్రమోషను కూడా సమయానికి రాకుండా ఏడిపిస్తోంది వరాలూ. లేకపోతే నా కింత బాధలేకపోను. ఆ పైవాడికి 'రికమండేషన్' చేసే నాథుడు దొరకలేదు. డబ్బు లివ్వటం మనవల్ల ఎలాగూ కాదనుకో, అంతా అగమ్యంగా ఉంది. దీనికితోడు కామాక్షి పెళ్లి ఒకటి" తలపట్టుకుని గాఢంగా నిట్టూర్చాడు.

"సరే యిది మనకి ఎప్పుడూ ఉండే భాగోతమేగా! చాలా పొద్దయింది పడుకోండి. మళ్లీ ప్రొద్దున్నే లేవాలి"

సీతారాం బలవంతంగా కళ్లు మూసుకున్నాడు.

జానవుల్లా ఆయుధాలతో నిలబడి "మా డబ్బు, మా డబ్బు" అంటూ గర్జిస్తున్నారు. మరో ప్రక్క పెళ్లికూతురు దుస్తుల్లో కామాక్షి నిలబడి ఉంది. ఆమె చేతిలో వున్న పళ్లెంలో "కట్నం" అన్న అక్షరాలు మెరుస్తున్నాయి. ఆమె కాటుక కళ్లనుండీ ముత్యాలు జారుతున్నట్లు కన్నీళు. మూడో ప్రక్క నిలువుటద్దంలో తన ప్రతిబింబం చూసుకున్నాడు సీతారాం. చింపిరి జట్టు. గుంటలు పడిన కళ్లచుట్టూ నల్లటి చారలు. మాసిపోయి, అతుకులతో ఉన్న బట్టలు. "ఏమిటీ, యీ అవతారం నాదేనా?" అనుకుంటూ ఉలిక్కిపడ్డాడు. వెనకాల రిక్షాలు ఆగిన శబ్దం. అదిరిపడి అటు చూసేడు. పెళ, పెళలాడుతున్న పట్టు చీరలు, నగలు పెట్టుకుని రిక్షాలు దిగుతున్నారు చుట్టాలు. సూట్లు, పంచెలు కట్టుకుని మగవాళ్లు, అందరూగుంపుగా వస్తుంటే, కళవళపడిపోతూ "రాకండి.... రాకండి....ఆగండి" అని అరిచాడు.

వరలక్ష్మి అదిరిపడి లేచింది. సీతారాం కూడ లేచాడు.

"వరాలూ! హో గ్లాసుతో నీళ్లివ్వు" అన్నాడు. ఆమె అర్థం చేసుకుని నీళ్లిచ్చింది. గట, గట త్రాగి పడుకున్నాడు. హాయిగా నిద్ర పట్టింది.

* * *

"సీతారాం! మేమిక్కడ ఒక వారం ఉండదల్చాముర. అయితే ఒక్క షరతు మీద. మేం ఎలా వున్నా, ఏమి చేసినా మీరు అభ్యంతరాలు పెట్టకూడదు. మా ఆత్మీయత కది గౌరవంగా తలుస్తాం. లేదంటే వెళ్లి, ఏదన్నా హోటల్లో ఉంటాం."

సీతారాంకి మాటలు పెగల్లేదు. వరలక్ష్మికేసి సాయం కావాలన్నట్లు చూసేడు.

"నువ్వెన్నాళ్లుంటే మాత్రం ఎవరు కాదంటార్రా? నీ వెలా ఉన్నా మాకు అభ్యంతరాలుండవ్. సరేనా?" అంది వరలక్ష్మి.

"వెరీగుడ్! ఆమాటమీదనే నిలబడు" అని శ్రీపతి, సీతారాం భుజంమీద చెయ్యి వేసి బయటకు లాక్కుపోయేడు.

'రేయ్, నేను కూరల బజారుకి వెళ్తున్నా. క్లబ్బుకి కాదుసుమా!" అన్నాడు సీతారాం, పరాచికంగా.

"నేను కూరలసంచీనే పుచ్చుకున్నాను టెన్నిస్ రాకెట్ని కాదుసుమా!" అన్నాడు శ్రీపతి ప్రతిగా.

"నువ్వు తెస్తున్న సంచీ కూరలకా?"

"అబ్బే....క్లబ్బుకి!"

"నువ్వు...."

"ష్! షరతులు ముందరే చెప్పాను. ఇహ ఎదురు మాట్లాడితే కొడతా".

సీతారాంకి ఏమి మాట్లాడాలో తోచ లేదు. శ్రీపతి పెట్టిన షరతు కిది తాత్పర్యం అని మొదట అర్థం కాలేదతనికి. అపార్థం కూడ చేసుకున్నాడు. కానీ, యిప్పుడు 'శ్రీపతి' కూరల బేరానికి తయారైతే, అతనికేదో చిన్నతనమనిపించింది. వారిద్దామనిపించింది కానీ, 'పోన్లే యిదీ చూద్దాం' అని మిన్నకున్నాడు.

మార్కెట్టంతా తిరిగి మోయలేవన్ని కూరలు బేరం చేసాడు శ్రీపతి. సీతారాం నోరు మెదపకుండా తన దగ్గర సంచులు నిండేవరకు కూరలు పోయించుకుంటూ అతనివెంట నడిచాడు. చివరకి శ్రీపతి సంచీ కూడా కూరలతో, పళ్లతో నిండింది. రిక్షా కేకేసి సంచులందులో పెట్టించి, ఇంటిదారి పట్టాడు శ్రీపతి. బెల్లం కొట్టిన రాయిలా కూర్చున్నాడు సీతారాం.

వీళ్లు వెళ్లేసరికి సుభద్ర వంటపనిలో ఉంది! ఇందుమతి ప్రెషర్‌కుక్కర్లో పప్పు వగైరాలు పోస్తోంది. సీతారాం ఆశ్చర్యంగా "యిదెక్కడిది?" అనబోయి మళ్లీ వూరుకున్నాడు.

వరలక్ష్మి చెప్పింది. "బొంబాయినుంచీ బహుమతిగా తెచ్చారని" ఆమాట అంటున్నప్పుడు తొణికిసలాడిన ఆనందం ప్రస్ఫుటంగా కానవచ్చింది సీతారాంకి.

"అలాగా?" అన్నాడు క్లుప్తంగా.

సుధాకర్ తండ్రి చేతుల్లోంచి సంచులు తీసుకుని, 'రా వదినా' అని కామాక్షిని పిలిచి ఏ రకాని కా రకం వేరుచేసి, కూరల బీరువాలో సర్దాడు. అది నిండిపోయింది.

వరలక్ష్మి అన్ని కూరలు చూసి తెల్లబోతూ "యిదేమిటి, మనింట్లో ఏమన్నా సంతర్పణ అనుకున్నారేమిటండీ, ఇన్నికూరలేం జేసుకోనూ...." అంటుంటే "ష్" అని వారించి "అదంతా మీ అన్నయ్య శ్రీపతి...." అన్నాడు.



"ఆడేమిట్రా - అన్నయ్యా..." అని ముక్కుమీద వేలేసుకుని ఏదో అనబోతున్న వరలక్ష్మిని వారించి "మన షరతు మర్చిపోకు" అని హెచ్చరించి గదిలోకి వెళ్లిపోయాడు శ్రీపతి....

"బాగానేవుంది" అనుకుంది వరలక్ష్మి.

"నీ కెందుకమ్మా వదినా బెంగ? నువ్వు అలా కూర్చో నేను చేసి పెడతాను కద? మా బొంబాయి వంటలు రుచి చూడు" అంది సుభద్ర. వరలక్ష్మి కళ్లు ఆర్ద్రమైనాయి. "వీళ్లకి అరవ చాకిరీచేసి నడుం విరగ్గొట్టుకోవాలేమోనని భయపడింది తను. కనీసం చిన్న మెత్తు పని కూడ ముట్టుకోనియ్యడం లేదు వీళ్లు. మా మరిది కుటుంబానికీ వీళ్లకీ ఎంత తేడా! చుట్టాలందరూ యింత కలుపుగోలుగా, ఆత్మీయంగా ఉంటే 'చుట్టమైవచ్చి దెయ్యమై కూర్చున్నాదన్న' సామెత ఉండకపోయేది గద?" అనుకుంది వరలక్ష్మి మనసులో.

ఏ గృహిణి బాధపడినా యిదే. ఏమధ్యతరగతి కుటుంబీకుడు భయపడినా పిశాచాల్లా పీక్కుతినే బంధువుల గురించే. శ్రీపతి కుటుంబం మాత్రం సరిక్రొత్త పంథాలో సీతారాం కుటుంబానికి బరువు లేకుండా మసలసాగేరు.

శ్రీపతి కొడుకు సుధాకర్ మరచి పోలేక కుర్రాడు. ఆ ఇంట్లో కూసాలు విరిగిన రెండు పాత మంచాల్నీ, కాలు విరిగిన కొయ్యకుర్చీని బాగు చేసాడు! తండ్రిచేత తీగ అల్లిక తెప్పించి వంటింటి కిటికీలకు బిగించి, ఈగలు రాకుండా చేసాడు. ఇందుమతితో కలిసి దొడ్లో కూరగాయలు, పూలమొక్కలు పాతాడు. కామాక్షి కూడ ఉషారుగ వాళ్లతో పాల్గొంది.

ఇప్పుడా యింట్లో చుట్టాలంటే బెదురు పోయింది.

శ్రీపతి రాకతో యింటి ఖర్చులు తగ్గాయి. చాలావరకు అతను కర్చు పెట్టటంవల్ల సీతారాంకి ఆర్థికమైన వత్తిడి తగ్గింది. ఇంట్లో రోజూ పుష్టికరమైన ఆహారం తినటంతో వరలక్ష్మిలో నీరసం, బలహీనత పోయి చురుకుదనం, ఆరోగ్యం మూర్తీభవించాయి. కామాక్షి క్రొత్త వంటలు నేర్చుకుంది సుభద్ర దగ్గర. అల్లికలు, కుట్టుపనులు కూడ నేర్చుకుంది.

వారం రోజులు చిటికెలో అయిపోయాయి!

రేపు వెళతారనగా ఈరోజు సీతారాంని పిలిచి అన్నాడు శ్రీపతి.

"రేపు నువ్వు ఆఫీసుకెళ్లగానే ప్రమోషను ఆర్డరు చేతిలో పడుతుంది. నాకిక్కడ వున్న సొంత పనుల్లో అది కూడ ఒకటిగా వేసుకున్నాను. పోతే, వరలక్ష్మికి చిన్నప్పుడు ఒక వాగ్దానం చేసాను. దానితో వియ్యం పొందుతానని! ఇన్నాళ్ళా మా సుభద్ర, కోడలు తెలివి తేటల్నీ చురుకుదనాన్నీ పరీక్ష చేసింది. మీ అమ్మాయి పరీక్షలో ప్యాసయింది. అంటే మా శ్రీకాంత్ గాడికి - పెళ్లాం అయిందన్నమాట!"

"ఏమిటి, మూడు ముళ్లు వెయ్యకుండానే?" అంది నవ్వుతూ సుభద్ర.

"ఆ ముళ్లేమిటో నువ్వే వేసేద్దూ నీ కొడుకు నీ మాట కాదంటాడా?" అన్నాడు శ్రీపతి. కామాక్షి కెంపులయిన బుగ్గలతో రివ్వున అవతలకి పారిపోయింది.

"రేయ్, మాకు మీ దంపతుల ఫోటో కావాల్రా" అన్నాడు సీతారాం.


"ఎందుకుట?" అన్నాడు శ్రీపతి సీరియస్‌గా.

"చుట్టాల్లో దెయ్యాలేకాదు, దేవుళ్లు కూడా ఉంటారని ప్రపంచానికి చాటటానికి!"

నవ్వులతో ఆ యిల్లు ప్రతిధ్వనించింది.

ఆంధ్రప్రదేశంలో అన్ని షాపులలోను దొరుకుచున్నది

గోపాల్ పళ్ళపొడి



25 సంవత్సరాల భారత-సోవియట్ దౌత్య సంబంధాలు

భారత జాతీయ విముక్తి ఉద్యమానికి అన్నివిధాలుగా మద్దతు ఇస్తూ, సోవియట్ యూనియన్ 1947 ఆగస్టుకు పూర్వమే, భారతదేశంతో దౌత్య సంబంధాలు ఏర్పర్చుకుంది. 1947 ఏప్రిల్ 14వ తేదీన 'ప్రావ్దా'లో ఈ క్రింది అధికార ప్రకటన వెలువడింది.

"సోవియట్ యూనియన్, భారతదేశాల మధ్య నున్న స్నేహ సంబంధాలను మరింత పటిష్ఠం చేసుకోడానికి, పదిలపర్చుకోడానికిగాను, రాయబార స్థాయిలో దౌత్య సంబంధాలు ఏర్పర్చాలని సోవియట్ యూనియన్, భారతదేశ ప్రభుత్వాలు నిర్ణయించాయి".

ఆ సమయంలో మూడు దేశాలతో ఏదో ఒక దేశానికి రాయబారిగా వెళ్ళడానికి నిర్ణయించుకోవలసిందిగా నన్ను కోరడం జరిగింది. అవి రెండు యూరోప్ దేశాలు, మూడవది భారతదేశం. నేను భారతదేశం వెళ్ళడానికే నిర్ణయించుకున్నాను. దీనికి మూడు కారణాలు వున్నాయి. ఒకటి, బ్రిటిష్ సామ్రాజ్యానికి సంబంధించిన సమస్యల్ని, భారతదేశంతో సహా దాని వలస ప్రాంతాల గురించీ నేను అనేక సంవత్సరాలుగా పరిశీలిస్తున్నాను. భారత దేశంలో రాజకీయశక్తుల పరస్పర అన్యోన్యత నాకు తెలుసు. రాయబారిగా నా విధి నిర్వహణకు ఇది ఎంతగానో తోడ్పడింది. రెండవది. భారత దేశంలో అధికార భాష అయిన ఇంగ్లీషులో నాకు ప్రవేశం వుంది. మూడవది. అత్యద్భుతమైన భారతదేశాన్ని చూడాలన్న కాంక్ష కూడా ఎంతో ప్రముఖ పాత్ర వహించింది.

1947 సంవత్సరాంతంలో ఢిల్లీలో సోవియట్ రాయబార కార్యాలయం ఏర్పాటు చేయబడింది. డిసెంబరులో నా అధికార పత్రాల్ని సమర్పించాను. మమ్మల్ని ఢిల్లీకి తీసుకువచ్చిన సోవియట్ విమానం, శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నాయకత్వాన గల భారత దౌత్య సిబ్బందిని మాస్కోకు తీసుకు వెళ్ళింది.

న్యూఢిల్లీలో సోవియట్ రాయబార కార్యాలయం, మాస్కోలో భారత రాయబార కార్యాలయం ఏర్పడిన తొలిదినాల నుంచి ఉభయదేశాల మధ్య సన్నిహిత మైత్రీ సంబంధాలు ఏర్పడ్డాయి.

భారత, సోవియట్ యూనియన్ల మధ్య స్నేహ సంబంధాల ఆవశ్యకతను భారత ప్రధాని జవహర్లాల్ నెహ్రూ గుర్తించారు. తద్వారా ఒక నూతన స్వతంత్ర భారతదేశం నిర్మించుకోడానికి సహాయపడుతుందని ఆయన విశ్వసించేవారు. సోవియట్ రాయబార కార్యాలయం పట్ల జవహర్‌లాల్ నెహ్రూ అత్యంత శ్రద్ధ కనపర్చేవారు. మాతో, సోవియట్ దౌత్య ప్రతినిధులతో సంభాషించినప్పుడల్లా, సోషలిస్టు నిర్మాణంపట్ల ఎంతో అనుకూల అభిప్రాయాన్ని వ్యక్తం చేసేవారు.


పటిష్ఠమైన వాణిజ్య సంబంధాలు

అధికార హోదాలో సంబంధాలు ఏర్పడిన అనంతరం, భారత, సోవియట్ యూనియన్ దేశాల మధ్య వాణిజ్యం క్రమక్రమంగా అభివృద్ధి చెందడం ప్రారంభించింది. సోవియట్ రాయబార కార్యాలయం భారత దేశానికి రాకపూర్వమే, కలకత్తాలో వున్న సోవియట్ విదేశీ వాణిజ్య మంత్రిత్వశాఖకు చెందిన వాణిజ్య ప్రతినిధికి, రాయబార కార్యాలయం అరుదెంచగానే, సోవియట్ యూనియన్ యొక్క అధికార వాణిజ్య ప్రతినిధి హోదా లభించింది. ఈ విధంగా సోవియట్, భారత దేశాల మధ్య వాణిజ్యానికి ఒక పటిష్ఠమైన పునాది ఏర్పడింది.

ఉభయదేశాల మధ్య సాంస్కృతిక సహకారం ప్రారంభమైంది. తొలుత, ఇది నవలా సాహిత్యం, సాంస్కృతిక ప్రతినిధి బృందం మార్పిడివరకే పరిమితమైంది. సోవియట్ సినిమారంగంలో పనిచేసే కార్మికుల బృందం మొదట భారతదేశంలో పర్యటించింది. ఆ బృందంలో ప్రముఖ నటుడు నికోలాయ్ చెర్కాసోవ్, చిత్ర నిర్మాత సెవాలాద్ పుదోవ్కిన్ వున్నారు. వీరందరికీ భారతదేశ ప్రజలు ఘనంగా స్వాగతం ఇచ్చారు.

ఉభయదేశాల మధ్య రాజకీయ సహకారం అభివృద్ధి చెంది మరింత పటిష్ఠమైంది.

క్లిష్టసమయాల కాలంలో భారతదేశానికి సోవియట్ యూనియన్ ఎనలేని సహాయం చేసింది. భారత ఉపఖండంలో సంఘర్షణ సమయంలో, సోవియట్ యూనియన్ భారతదేశానికి మద్దతు ఇచ్చింది. సోవియట్ యూనియన్ ఈ సమస్యపై ఐక్యరాజ్య సమితిలో సభ్యుల మెజారిటీ నిర్ణయానికి వ్యతిరేకంగా వున్నప్పు



రష్యా ప్రధాని అలెక్సీ కొసిగిన్‌తో కరచాలనం చేస్తున్న భారత ప్రధాని శ్రీమతి గాంధీ.

మొదట అనిపించింది. కాని ఆ తరువాత, భారతదేశం, సోవియట్ యూనియన్, ఇతర సోషలిస్టు దేశాలు అనుసరించిన వైఖరే సరైనదిగా రుజువైంది. తరుణ స్వతంత్ర దేశమైన బంగ్లాదేశ్‌కు పూర్తి గుర్తింపే ఇందుకు ఒక సాక్ష్యం.

గత సంవత్సరం సోవియట్ యూనియన్, భారత దేశాల మధ్య శాంతి, స్నేహ, సహకార ఒప్పందం కుదరడంతో, 25 సంవత్సరాల క్రితం ఏర్పడిన స్నేహ సంబంధాలు ఉచ్ఛస్థితికి చేరుకున్నాయి. ఉభయ దేశాల మధ్య మరింత పరస్పర సహకారానికి ఈ ఒప్పందం దోహదం చేస్తుంది.

— కిరిల్ నొవికోవ్

(భారతదేశంలో ప్రథమ సోవియట్ రాయబారి)



"రక్తం-రక్తపాతం" లేక "డబ్బొచ్చే సూత్రం"

ఓ భయంకర సన్నివేశాన్ని చూస్తున్న ప్రేక్షకుడు ఆ సన్నివేశం చూసినపుడు ఊపిరిబిగబట్టడానికి బదులు కిసుక్కున నవ్వాడంటే.... అంతే యిక ఆ చిత్రం వ్యర్థమే!!

నిర్మాతల ఆశలన్నీ ప్రేక్షకుని మీదే.

* *

న్యూయార్క్‌లోని ఇంటర్నేషనల్ ఫిలిం పంపిణీదారుల ఆఫీసులో ధగధగలాడే ఓ టేబుల్ మీద బోలెడు ఘోరమైన పోస్టర్లు, శరీరం గగుర్పొడిచే బొమ్మలూ, భయంతో కరుడుకట్టుకు పోయేలాటి ఫ్రాన్కిన్‌స్టీన్, డ్రాక్యులా చిత్రాలు వున్నాయి. బల్ల చుట్టూ వున్నవారి కళ్ళు వాటిమీదే వున్నాయి. 'ఓ. యస్. చిత్రం విజయానికి ఒక్క బొమ్మ చాలు' అన్నాడొక డిస్ట్రిబ్యూటరు. 'అవును! అది చూసిన వారికి తృప్తి కలిగించేంత భయంకరంగా వుండి' అన్నారు మరొకరు.

సినిమాలకు పేరులు, పోస్టర్లలోని బొమ్మలూ ఏర్పడినప్పుడు—చూసిన వారికి భయం కలిగించి, నరాలను గుంజేలా వుండడానికి సినిమా పంపిణీదారులు తగిన జాగ్రత్తపడతారు. అనక ఆ బొమ్మలూ, ఏరి కూర్చిన పేర్లూ అన్నీ సమీకరించి, లండన్‌లో వున్న 'భయంకరాలకు పుట్టిల్లైన' హేమర్ ఫిలింసంస్థకు పంపుతారు. అక్కడ ఆ బొమ్మలకూ, పేర్లకూ తగిన కథ తయారై, మిగతా పనులు పూర్తిచేసుకుని, ఆర్నెల్లలో షూటింగారంభమై, ఏడాది తిరిగొచ్చేలోగా సినిమా పంపిణీదారులు గీసిన గీతలకి రంగులు పూసుకుని, వేసుకుని ఆ 'సినిమా' లోకం మీదికి వచ్చేస్తుంది.

ఇదే విధంగా యీ రకం సినిమాలు సమాప్తం నుంచి ప్రారంభానికి... వెనుకనుంచి ముందుకు పద్ధతిలో తయారవుతాయి. ఏటికి పంపిణీదారుదే భరోసా. స్టూడియోలో ఎంత ముక్కయినా నకిలీ నెత్తురు కారేలోగానే నిర్మాతలకూ, ఆ దేశానికి కూడా రావాల్సిన డబ్బువచ్చేసినట్టే లెక్క. ఈసంస్థ భయంకరాలను నిరంతరమైన ఆదాయంగా చేసుకుని ఒక్క మూడేళ్ళలోనే బ్రిటనుకు 5 మిలియను పౌనులు ఆదాయం యిచ్చి, ప్రభుత్వ ప్రశంసలందుకొన్నది. గత 15 సంవత్సరాలుగా హేమర్ సంస్థ డబ్బొచ్చే మాటలన్నిటినీ కొక్కింది.

సకల సౌకర్యాలూ వున్న సినిమా హాళ్ళలోని సీట్లల్లో హాయిగా కూర్చుని భయంతో, భయానందాలతో కొట్టుమిట్టాడుకు పోయే ప్రేక్షకుల తీరని ఆనందంతో డ్రాక్యులా తృప్తిగా తన కోరలు ముంచుకున్నాడు. ధనం చక్కగా సంపాదించాడు. అనేకమంది నిర్మాతలు ఏవేవో కొత్త పంథాలు తొక్కుతున్నాసరే, హేమర్ సంస్థ మాత్రం యీ రకం తక్కువ డబ్బు ఖర్చు సినిమాల పరంపర విడుదల చేస్తూనే వుంది.


క్రిస్టఫర్లీ, పీటర్ కుషింగ్ వంటి చక్కని నటుల పేర్లు విశ్వవ్యాప్తం చేసిన ఘనత, ఉర్సులా ఆండ్రూస్, ఆలివర్‌రీడ్ వంటి నటీనటులను వెండితెరకు పరిచయం చేసిన గొప్పదనం హేమర్ సంస్థకే దక్కింది.

'మాకు ఒడ్డూ పొడుగులు ముఖ్యంకాదు. మంచి కథమీద, భయంకరమైన నెత్తురు మీదే మేము వ్యాపారం చేస్తాము. మా సినిమాలు ప్రేక్షకులకు ఏ విధమైన హాని చేయవు. మా సినిమా చూసి హాలు బయటకు వచ్చిన ఏ ప్రేక్షకుడూ తన కెదురైన వాళ్ళ నెత్తురు నో బుడ్డెడు త్రాగాలని అనుకోడుకదా' అని హేమర్‌సంస్థకు చెందిన ఓ వ్యక్తి వ్యాఖ్యానం చేశారు.

కానీ, యీ సినిమాలు తీయడం చాలా కష్టం. నమ్మిక, అపనమ్మికలకున్న చాలా తక్కువతేడా... ఆ రెంటినీ అపహాస్యం [illegible] నిర్మాణం. 'భయంకర దృశ్యాన్ని చూసిన ఏ ఒక్క ప్రేక్షకుడైనా ఆ సీనులో తాను భయపడ్డానికి బదులు నవ్వుకున్నాడంటే... అంతే యిక మొత్తం అంతా విఫలమైనట్టే' అని నటుడు క్రిస్టఫర్లీ అన్న మాటలు అక్షరాలా నిజం.

ఒక దృశ్యాన్ని సహజంగా చిత్రీకరించడం ఎలాగో క్రమేపి ఒకటి డ్రాక్యులా గుండెలో శంకు పోట్ల దృశ్యాన్ని చిత్రీకరిస్తున్నారనుకొండి. నటుడు క్రిస్టఫర్లీ పడుకుని వుంటాడు. అతని చాతికి ఎర్రని రక్తం వంటి ద్రవమున్న ఓ రబ్బరు సంచి కట్టి వుంటుంది. క్రమేపి అతని గుండెల్లో దిగబడే సరికి ఆ సంచి చిల్లుపడి, రక్తం చిమ్ముతుంది. కాని యీ చిమ్మడం సరిగా జరిగితేనే గాని, అతని గుండెల్లో దిగినట్లు సహజంగా కనుపిస్తుంది. ఈ రకం సినిమాలో గబ్బిలాలు, పాములు [illegible] రబ్బరుతో తయారుచేసి, స్ప్రింగుల ద్వారా ఎగిరేలా చేస్తారు. లండన్ ఎల్‌స్ట్రీ స్టూడియో దగ్గర శవపేటికలు తయారుచేసే సంస్థవుంది. స్టూడియో ఆర్డరులు చిటికెల మీద కావాల్సిన పద్ధతిలో శవపేటికలు తయారు చేసేస్తారు.

కానీ, సినిమా తీయగానే సరికాదు.



భయంకర దృశ్యాలకు జీవం పోసేది ఆ సినిమాని కాలి ఆ సమయంలో వినబడే శబ్దమే. ప్రతిచిన్న శబ్దానికీ ఎంతో విలువ యివ్వాల్సి వుంటుంది. 'మానవ కపాలాలను విరిచి ముక్కలు చేసినట్లు చూపడం ఏమంత కూసువిద్యకాదు. బంగాళా దుంపను కోయటం, క్యాబేజీని తరగటం నిత్యం చేయడంలేదూ! ఓ చెట్టు నరికినపుడు వచ్చే శబ్దాన్ని బట్టి ఆ చెట్టు నరకబడి, కూలినట్టు మనకనిపిస్తుంది' అని నేపథ్యంలో భయంకరమైన అరుపులు అరిచే ఓ బృందానికి చెందిన ఒకామె అన్నది.


మనుష్యుల్లా వుండి, చక్కగా నడిచే యంత్రాలు స్పాంజిరబ్బర్లా యీ నాటి భయంకర సినిమాలకు ఆయువుపట్లు అవటాని ప్రత్యేకమైన దృశ్యాల చిత్రీకరణకు సంబంధించిన రోజర్ డికెన్స్ అన్నారు. ఫ్రాన్‌కిన్‌స్టిన్ భూతంగా మేకప్ చేయడానికి బోరిస్ కర్లాఫ్‌కు ఏడు గంటలు పట్టింది. కానీ యీనాడు అలాటి భూతాలను చేయాలంటే ఆ నటునిముఖం ఆకారంలోనూ, శరీరంలో ఆకారం మూసలు తీసి, రబ్బరుతో బొమ్మ చేయిస్తే అయిపోయినట్టే. ఈ పనికి మహా అయితే ఓ రెండుగంటలు పట్టచ్చు.

కర్లాఫ్, బేలాలూగోసేల సినిమాల మొదటి రోజుల్లో కోరలు చేయాలంటే ఒకరకమైన చెట్టు తెల్లని కర్రను తరివిణిపట్టి కావాల్సిన ఆకారంలో నానా తంటాలు పడి తయారు చేసి, ఆ నటునికి అమర్చేవారు. కానీ యిప్పుడు ప్లాస్టిక్ ధర్మమాని అలాటి, ఏలాటి పళ్ళయినా నిముషాలమీద తయారవుతున్నాయి. డికెన్స్ తన శక్తినంతా వుపయోగించి హేమర్‌సంస్థకు చక్కని విచిత్ర కన్నులు సృష్టించాడు. మొదట 'బ్లడ్‌బీస్ట్ టెర్రర్' అనే సినిమాలో రక్తం తాగే ఓ స్త్రీ పాత్రను సృష్టించడానికి ఆయన నానా తంటాలూ పడి, చివరికి ఆ నటికన్నుల పైన చౌకరకం వజ్రాలో రెండు అతికించాడట. ఆనకా నటి ఎటువైపుకు తిరిగినా కాంతి ఆమె కళ్ళ మీది వజ్రాలమీద పడేటట్లు లైట్లు అమర్చాడట. ఆయన వూహించిన కన్నా ఎక్కువ అద్భుతంగా, భయంకరంగా వచ్చాయటాకళ్ళు.' 'తరువాత యీ పదతి చాలా సినిమాలలో వాడాము' అన్నారాయన.

అక్కడి భయంకర దృశ్యాలకు ఒక్కోసారి హేమర్‌సంస్థలో పనిచేసే వారే బెదిరి, భయపడి పోతూంటారు. 'మేం తయ్యారు చేసిన ఒక సినిమాలో మృత్యుదేవత కనబడాలి. ఈ పాత్ర సృష్టికి, చిత్రీకరణకు మేము అష్టకష్టాలు పడ్డాము. చివరికి అనుకున్నట్లు వచ్చిందో లేదో చూడాలని నేనొక్కణ్ణి 'ప్ర్యాయింగ్ స్టూడియోలో' వేసుకుని చూశాను. ఆ మృత్యుదేవత తెరమీదికి వచ్చేసరికి నా శరీరం భయంతో బిగుసుకుపోయింది. నా చేతులు కుర్చీ చేతులకు బిగుసుకున్నాయి' అన్నారు హేమర్‌సంస్థ చైర్మన్ కలోనెల్ జేమ్స్ కెరిరాస్.

—అయాన్ బ్రౌన్ (ఫో. వ. ఫీ.)

పాత తరహా వైద్యాలెందుకు మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' బాధను ఎంతో త్వరగా తగ్గించేటప్పుడు.



ఆయింట్‌మెంటులు, పూతలు, మామూలు బిళ్లలూ—ఇవన్నీ పాత తరహావి. అవి పని చెయ్యటానికి ఎంతో కాలం తీసుకుంటాయి. అంతకాలమూ మీరు బాధను అనుభవించాల్సివస్తుంది. ఏమాత్రం తలనొప్పి గాని, ఇతర నొప్పులు గాని కనిపించగానే మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' తీసుకుంటాను. అంతే! నొప్పి చిటికెలో తగ్గిపోతుంది.

నొప్పిని తగ్గించేటందుకు మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' శాస్త్రీయమైన ఆధునిక నివారణ. 'మైక్రోఫైన్డ్' అంటే ప్రతి 'ఆస్ప్రో' బిళ్ల 150 మిలియన్ల అతి సూక్ష్మమైన అణువులను కలిగి ఉండటం. ఈ అణువులు అతి త్వరగా కరుగుతాయి, ఇముడుతాయి. అంత త్వరగానూ నొప్పిని తగ్గిస్తాయి. మీకు సత్వర నివారణ కలిగించేటందుకు మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' మామూలు బిళ్లలకంటె రెట్టింపు త్వరగా పనిచేస్తుంది.

అనవసరంగా బాధను అనుభవించకండి—మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో'ను తీసుకోండి.

మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో'ను—నొప్పి · తలనొప్పి · ఫ్లూ · ఒళ్లునొప్పులు · జలుబు · కీళ్లనొప్పులు · గొంతునొప్పి · పంటినొప్పులకి వాడండి.

మోతాదు: పెద్దవారికి: రెండు బిళ్లలు. అవసరమైతే మళ్లీ వేసుకోండి. పిల్లలకు: ఒక బిళ్ల లేక మీ డాక్టరు సలహానుసరించి వేసికొనవలెను.



నెమ్మదిగా నివారించును

బిళ్లలోని పెద్ద అణువులు నెమ్మదిగా ఇముడుతాయి. నొప్పి తగ్గటానికి చాలాసేపు పడుతుంది. కనుక అంతసేపూ మీరు బాధ పడాల్సి వస్తుంది.



శీఘ్రముగా నివారించును

బిళ్లలోని చిన్న అణువులు త్వరగా ఇముడుతాయి. బాధామూలమును త్వరగా చేరుకుంటాయి. కనుక త్వరగా నొప్పిని తగ్గిస్తాయి.



నొప్పిని అతిశీఘ్రంగా తొలగించడానికి 'ఆస్ప్రో' మాత్రమే మైక్రోఫైన్డ్ చేయబడినది.

A.G.49 (5) TL

నికోలస్ (N) తయారీ

ఒక వారం విపరీతం ఫాలాక్షుడు

అసాధారణ మరణం

(గాలిగులియాస్ ఢిల్లీ)కి చెందిన 22 ఏళ్ళ దర్శన్‌కుమారి అనే ఆమె వొళ్ళుకాలి, చనిపోయిందట. ఆమెకు వివాహమై 18 నెలలే అయ్యిందట. కాన్పూరులో నివసిస్తున్న ఆమె అన్నగారికీ విషయం(చెల్లెలి మరణ విషయం) తెలిసి, ఆమె చావు సాధారణమైనది కాదని, అందులో ఏదో కుట్ర వుండివుండవచ్చని పోలీసులకు తెలియజేశాడట. వారు రవ్వంత రంగంలో దిగి, అనుమానం మీదామే మామగారినే అరెస్టు చేశారట. దర్శన్‌కుమారి నడనడిక మీద అపనమ్మకంతో ఆయనే యీ ఘాతుకం చేశారని పోలీసంటోంది.

అర్థం కాని కొత్త జబ్బు 'ఆఫ్రికాగుండె'

ఆఫ్రికా ఖండంలో వున్నట్టుండి వో తమాషా



జబ్బు వస్తోందట. ఈ జబ్బు వచ్చినవార హృదయం కుంచించుకుపోయి, ఆఫ్రికాఖండం ఆకారంలో తయా తయారవుతోందట. ఈ జబ్బు పురుషులకన్నా స్త్రీలకే ఎక్కువగా వస్తోందట. ఈ వింత జబ్బుకు ఏం పేరు పెట్టాలో అర్థంగాక, 'ఆఫ్రికాగుండె' అని పేరుపెట్టారట.

పాణి ఆరక ముందే భర్తను కోల్పోయిన భార్య

ఒరిస్సాకు చెందిన హీరాకుడ్ అనేచోట ఓ అల్యూమినియం ఫ్యాక్టరీలో పనిచేస్తున్న భాస్కరన్ నాయర్ అనే అతను తన సొంతవూరు కొటార్కర్ వెళ్ళి, వడుగనాడు అనే వూరుకు చెందిన తంగమణి అనే ఆమెను వివాహం చేసుకున్నాడట. వివాహం మార్చి 26వ తేది అయ్యాక, హీరాకుడ్‌లో ఏకంగా కాపురమే పెట్టేయాలన్న కోర్కెతో భార్యను తీసుకుని బయల్దేరాడట. వారిద్దరూ తమ వూరినుంచి 'తిరువనంతపురం మెయిలు'లో ఎక్కారట. భాస్కరన్ నాయర్ పెట్టెలో వున్న వారితో రాత్రి—12—30 వరకూ మాట్లాడి, ఆనక నిద్రపోయాడట. రైలు చంగల్పట్టులో ఆగేసరికి తెల్లవారిందట. కె. పి. పిళ్ళె అనే ఆయన 'తెల్లారింది లెండి సార్' అని భాస్కరన్‌నాయర్ని పిలిచాడట. ఆ పిలుపుకు అతని భార్య తంగమణిలేచి, భర్తను కుదిపి లేపబోయేసరికి అతను బల్లమీంచి జారిపోయాడట. తీరా చూస్తే అతను చనిపోయి వున్నాడట. తాంబరంలో అతని శవాన్ని దింపి, శవపరీక్షకు పంపారట. భర్త మరణవార్త విన్న తంగమణి కెవ్వనకేక వేసి, స్పృహకోల్పోయిందట. ఆమెను మద్రాసు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారుట. ఇంతకూ భాస్కరన్ నాయర్ మరణం ఎలా సంభవించిందో తెలియలేదు.

పరీక్షాధికారిని హత్యచేసిన విద్యార్థి

మార్చి 24వ తేదీన ఆలెప్పీలో పరీక్షలు రాయ కూర్చున్న విద్యార్థి ఒకడు తాను తెచ్చుకున్న నోట్సు పుస్తకంలోంచి ధారాళంగా కాపీ కొడుతూండగా, అది చూసిన అధికారి పట్టుకున్నాడట. దాంతో ఆ విద్యార్థికి కోపంవచ్చి ఆయన్ను కత్తితో పొడిచేశాడట



పరీక్షల్లో కాపీ కొట్టడానికి పావురాన్ని ఉపయోగించిన విద్యార్థి!

బిజ్నూరులో ఓ హైస్కూలులో పరీక్షలు వ్రాయ కూర్చున్న విద్యార్థి ఒకడు తనకిచ్చిన ప్రశ్నలపత్రాన్ని తాను రహస్యంగా తెచ్చుకున్న పావురం కాళ్ళకుకట్టి దాన్ని రివ్వున వదలిపెట్టాడట. సంకేత స్థలానికివెళ్ళి ఆ పావురం సమాధానాలు తెచ్చేలోగా పరీక్షాధికారులాతన్ని పట్టేశారట— ఏది ఏమైనా విద్యార్థుల బుద్ధి కుశలతలు అధికమవుతున్నట్లుమాత్రం ఒప్పక తప్పదు.



* * *

ఢిల్లీ ముకింపురాకు చెందిన జీత్‌కౌర్ అనే ఆమె వొళ్ళుకాలి చనిపోయిందన్న విషయం మీద ఆమె తండ్రి అది అసంభవమని, తన కూతుర్ని కావాలని హత్యచేసే వుంటారెవరో అని పోలీసులకు ఫిర్యాదు చేశాడట. వీర్‌సింగ్ అనే అతనితో తన కూతురుకు పోయిన సంవత్సరమే వివాహం అయ్యిందని, ఆమె తన భర్తతోనూ, ఆడబిడ్డలతోనూ వుంటోందని, 28వ తేదీ తన కూతురు మరణవార్త విని, తాను వెళ్ళేసరికి అక్కడవారు అప్పటికే ఆమెను స్మశానంలో పాతిపెట్టేశారనీ, కనీసం తామొచ్చేవరకూ శవాన్నిఅయినా అట్టేబెట్టలేదని ఆయనన్నారట. ఈ సంఘటన కొన్నిరోజులు ముందు తన భార్య వెళ్ళి కూతుర్ని చూసి వచ్చిందని, ఆమె ఏ చీకూ, చింతా లేనట్లే కనబడిందనీ కూడా ఆయనన్నారట. ●

ప్రశ్నోత్తరం

— కె. రామలక్ష్మి —

బుచ్చిబాబు, బలంగిర్

సిస్టర్, మీకు అపకారం చేసేవాళ్లను అన్నవారిని మనస్సులో మీరేమనుకుంటారు?

చెప్పలేను బుజ్జీ! వాళ్ళ అన్నదాన్ని నట్టి తిట్టుకుంటాను.

సి హెచ్. ఎస్. ఆర్, ఒంగోలు

నిజానికి నాకు చదవాలని లేదు. బలవంతంగా చదివిసున్నారు ?..

చదువుకోక ఏం చేయాలి?! కనీసం ఏ ఎన్నికలోనో నిలబడి గెలవడమో, చదువక్కరలేని ఏ రచయితగానో రూపాంతరం చెందడమో, ఏ భజన సమాజమో నెలకొల్పడమో, ఏదో ఒకటి చెయ్యాలి కదా! ఏం చేయాలని ఉంది? ఆలోచించుకుని— మీ అమ్మకీ నాన్నకీ చెప్పేయి బ్రదర్, నీకూ సుఖం. వారికీ సుఖం.

జె. ఎమ్, బరంపురం

'పక్కింటివారి కష్ట సుఖాలు మనకెందుకు?' అంటూ కసురుతుంది అమ్మ. కాని యిరుగు పొరుగన్నాక....

నిజమే. దయార్ద్రహృదయం ఎప్పుడూ ఎదుటివారి కష్టాల మేఘాలకి వెండి అంచులు పరుస్తూ వుంటుంది. అది తప్పు కాదు. యు ఆర్ రైట్.

కె. కె. ఎస్, విజయవాడ

ఆడదాని పనేమిటి?

భర్తలని యింటిపట్టున ఉండేలా చేస్తారు! బ్రహ్మచారులని బయట తిరిగేలా చేస్తారు!! చాలదా ఈ పని?

బి. ఎస్, పొంగూరు కండ్రిగ

భర్త మీలో చూడలేనిది, తన చెల్లెలిలో, తల్లిలో చూడకల్గేది ఏమిటి?

తెలివితేటలు!

ఎస్. వి. ఆర్, మద్రాసు

త్యాగం అనేది స్త్రీ ఒక్కర్తెకేనా? పురుషులకు సంబంధించదా? నారి వారి పరిస్థితులను పట్టి స్త్రీ యే కాదు పురుషులు కూడా బానిస అవుతారు......

పురుషుడు— స్వార్థంలేనిదే బానిస కాడు. స్త్రీకి ప్రేమ చాలు— సర్వం త్యాగం చెయ్యడానికి.

బి. ఎల్. కె, కాకినాడ

సంతోషానికి, సంతృప్తికి దారి ఏమిటి ?

గుండెలో మనకి నేరంలేకుండా ఉండటమే ఆనందానికి దారి.

పి ఎస్. ఎస్. ఆర్, ప్రొద్దుటూరు

సెక్సు ప్రదర్శిస్తూ సినిమా తీస్తే శతదినోత్సవాలు రజతోత్సవాలు చేసుకుంటుంది. కాని సంఘంలో లోపాలు ప్రదర్శిస్తూ తీస్తే దశ దినోత్సవం కూడా చేసుకోదు—కారణం?

కాలక్షేపం కోసమేగాని సినిమా మరెందుకూ కాదని తెలియచెప్తున్నారంతే.

ఎమ్. బి. హెచ్, నూజివీడుపురం

ఎవరైనా తమ స్వవిషయాలు అడిగితే మీకెందుకు? మీకేం కావాలో అడగండి అంటారే. మీరంత సులభంగా జవాబులెలా చెప్ప కల్గుతున్నారు?

ఇంకా ఆ స్వవిషయాల్లో సిగ్గు పడవలసినవి, ఎవరికీ తెలియ కూడనివీ ఏం లేకపోడంవల్లనేమో సోదరి!

జి. జి. బి, హైద్రాబాదు

ప్రేమ ముఖ్యమా? పెన్నిధి ముఖ్యమా? అనురాగాన్ని దూరం చేసుకుని డబ్బుకు గడ్డితినేవాళ్ళని ఏమనాలి?

డబ్బు లేకుంటే ఎలా వుంటుందో తెలిస్తే ఈ మాట అంత సులభంగా అడిగేదానివి కాదు చిట్టితల్లి!

బి. ఎస్. ఆర్, శ్రీకాకుళం

మన భారత నారీమణి నేటి వైఖరి చాలా అధ్వానంగా అంటే అరగజం బట్టతో కొంత మంది జాకెట్లు కుట్టించుకుని బహిరంగంగా తిరుగుతూ ఉన్నారు. ఇది మన భారతనారీమణులు చేయవలసిన పనేనా?

ఏం చేయమంటారు— అది కూడా ధరించడం తప్పంటారా?! మన ప్రాచీన సంప్రదాయం తిరిగి అమల్లో పెట్టేస్తే— ఏమో చెప్పలేం గాని అప్పటిదాకా ఆడవాళ్లు దుస్తులు ధరిస్తూనే ఉంటారు!!


పి. ఆర్. ఆర్, ఆర్మూరు

ఆడవారు వయసు అడిగితే చెప్పరు గాని, ఎంతవరకు చదువుకున్నారు అంటే నిర్భయంగా చెప్తారు. మీరు చెప్పడం లేదు— ఎందుకు?

చదువుకోలేదు కనుక! చదువుకు పరిమితి లేదు కనుక. చదువుకుంటూనే ఉన్నాను కనుక. డెఫినిటివ్ పాస్ట్‌లో 'యింత చదువుకున్నాను' అని చెప్పలేక పోతున్నాను.

జె. వి, కడప

... మేం అమ్మాయిలం మీ యింటికి వచ్చాం. మీరు లేరు. బరంపురం వెళ్ళారని చెప్పారు మీ అమ్మగారు. నిజంగా మీ అప్పుడు యింట్లో లేరా?





దీర్ఘ రోగులకు

ఉత్తమ వైద్యము

నపుంసకత్వము, ఉబ్బ సము, హస్త ప్రయోగము, అసంతృప్తి, ఉబ్బసము (దమ్ము), బోధకాళ్ళు, చెవుడు, కడుపునొప్పి, కుష్టు, బొల్లి, చర్మవ్యాధులకు పోస్టు ద్వారా కూడా వైద్యము చేయబడును.

శ్రీ బాలాజీ వైద్యశాల. డా॥ పి. కుమారస్వామి దేవర. 3 టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ : 551.

బ్రాంచి 9—డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు—17

గృహిణుల సుఖసంతోషాలకు టెస్లా

లోతు బావులకు ప్రత్యేకముగా రూపొందించబడిన 1½ H. P. సింగల్ ఫేజు జెట్ పంపు సెట్లు, సక్షన్ 70 అడుగుల్ను, డెలివరి 65 అడుగుల్ను. ఎట్టి సమస్యలు లేకుండా సునాయాసముగా నీటిని సరఫరా చేయును.

High Pressure Water System



DEEP WELL PUMP SETS

Manufacturers

Phone: Office 617, Res. 632

మెసర్సు శ్రీ శంకర్ ఫౌండ్రి & ఇంజనీరింగ్ వర్క్సు.

B-7, ఇండస్ట్రియల్ ఎస్టేట్, చిత్తూరు (ఏ.పి.)

ఇండియా అంతట ప్రతినిధులు లేనిచోట్లలో ఏజంట్లు కావలెను.

ప్రశ్నావళి

లేక ఉండే అలా చెప్పించారా?

ఎందుకలా చెప్పించడం?!

కె. డి. హెచ్, జెకేపూర్ (ఒరిస్సా)

మీ ప్రశ్నావళిలో ఒక ప్రశ్నకు ప్రతి వారం ఏదో బహుమతి ఇవ్వకూడదండీ?

ఎందుకు? నా పాఠకులలో నాకలాంటి ఎప్పెక్ట్ లేదు.

పి. వి. ఎమ్. ఆర్, మునగపాక

చదివినది మరచిపోకుండా ఉండాలంటే?

చదువుతున్నది అర్థం చేసుకుంటూ చదవాలి. ఒకసారి అర్థమైన విషయం మనస్సులో ఉండిపోతుంది.

పరీక్షలు

విద్యార్థులు బుద్ధిమంతులే!
ఉపాధ్యాయులు నేర్పరులే!

కాని—

వచ్చిన గడ్డు సమస్య ఎక్కడంటే
పాఠాలు చెప్పడంలోను!
పరీక్షలు నడపడంలోను!
విద్య నేర్పేవారికి వుండాలి
విద్యార్థి శ్రేయస్సు ధ్యేయంగా!
విద్య నేర్చుకునే వారికి వుండాలి
విద్యమీద కొంత శ్రద్ధ, భక్తి!
బోధించేవారికీ— పఠించే వారికీ
పొత్తు కుదరకుంటే—
మిగిలేది కాగితాలమీద అక్షరాలే!
నెల జీతాలకు పాఠాల బోధనా
కావలసిన మార్కులకు పాఠాల పఠనం—
అయితే
బోధించేది బుర్రకెక్కుతుందా?
బుర్రకెక్కనదాంతో వలసిన మార్కు
లొస్తాయా?

అప్పుడు—

బోధించడమొక నరము బోరింగ్
కాలయాపన!
పరీక్షలొక పరమదండుగ వ్యాసం!

—**ఎల్. మాలకొండయ్య**

టి. ఎస్, ఉయ్యూరు

వ్యక్తిగతమైన ప్రశ్నలకి, ఇతరులకు సంబంధించినవి, ప్రశ్నలకి సమాధానాలిస్తారే, మీ జీతం ఎంత అనేసరికి గోడమీద పిల్లిలా తప్పుకుంటారేం?

అది సంస్కారులు వేసే ప్రశ్న కాదు కనుక!

ఎమ్. ఎస్. ఆర్, పొద్దుటూరు

హృదయమునకు, అర్థానికి గల తేడా ఏమిటి?

హృదయం చూడాలనుకున్నది చూస్తుంది. అర్థం ఉన్నది చూపుతుంది.

ఎస్. బి. ఆర్. బి, బొబ్బిలి

ఆధునికాలంకరణతో అస్తవ్యస్తంగా తయారైన భారతీయ స్త్రీలపై మీ అభిప్రాయం ఏమిటి?

ఈ కాలంలో ఉంటూ ఏ కాలం అలంకరణలు పాలో అవమని మీ ఉద్దేశ్యం?

ఆర్. యు. డి, అంపలాం

నేను అనుకున్నది జరగటం లేదు. ఏమి చెయ్యమంటారు?

జరిగేదాకా చేస్తుండాలి కదా. సాధించదలచుకొన్నది సాధించేదాకా మానకూడదు.

ఎన్. ఎమ్. ఎల్, అంగలూరు

ప్రశ్నావళి కె. రామలక్ష్మి అని ప్రింటు అయ్యేంతవరకు కోర్సు చదువుకున్నావు. 'మేనరిజమ్' అన్న చిన్న మాటకు అర్థం తెలియలేదా? దీనినిపట్టి నీవు ప్రశ్నావళికి అనర్హురాలవని పిస్తోంది.

నిజమే. కాని ఈ ప్రపంచంలో నాలాంటి అనర్హులెంతమందో, అర్హులైన, అందులోనూ మీలాంటి అర్హులైన వారికి తగిన స్థానాలలో కూర్చుంటున్నారు. అవునా?! అంతేలే— అముద్రిత కథకులందరికీ ముద్రిత కథకులు అనర్హులుగా తోచడం, సహజమే! . . . ఇంతకీ మేనరిజమ్ అంటే ఏమిటో నువ్వేనా చెప్పలేదేం? నాకలాంటి పిచ్చి అలవాట్లు లేవు. అలాంటి ఛాందసపు అలవాట్లు వచ్చేపు కూడా. — నాగభూషణం కిలాగా, అల్లు రామలింగయ్యలాగా— సినిమాలను పట్టి ఆ పాత్రకి ప్రత్యేకత సూచించడంకోసం రచయిత ఏదో ఓ మాట పద్ధతో, పూత పదమో పెడతాడు. అంతేగాని అవి వారు జీవితాంతం వాడతారని కాదు. అలాగే పూత పదాలు, సామెతలు మరుపూరు కోదండ రామిరెడ్డి వంటి పెద్దల నోట ఎంతో అందంగా రాణిస్తాయి కాని మన లాంటి వారి దగ్గిర కాదు.

పెద్దకథ:

(గత సంచిక తరువాయి)

నాలుగేళ్ళు గడిచినయి. ఈనాలుగేళ్ళ కాలం చాలా మార్పుల్ని తెచ్చింది. జానకి విశాఖపట్నం ట్రాన్స్‌ఫర్లై వెళ్ళింది. నళిని పెళ్ళైంది. భర్తతో విజయవాడలో కాపురం చేస్తోంది. ఇద్దరిమధ్యా ఉత్తరాలు ఆత్మీయతను వెళ్ళబోస్తూ జరుగుతున్నాన్నాయి.

ఆరోజు సాయంత్రం పేపరు చూస్తూ కూర్చుని వున్న భర్తనుద్దేశించి అన్నది నళిని.

'జానకి వస్తుందట!'

'జానకా?'

'అవునండీ! నాప్రాణం అని చెప్పలేదూ? ఆవిడ! రేపు ఉదయం రైల్లో వస్తున్నానంటూ వుత్తరం రాసింది.'

'ఉహూ!'

'ఉహూ కాదు— కాస్త రేపు శలవు పెట్టండి!'

'శలవా? ఇంకా నయం! రేపు తెల్లవారు జామునే గుడివాడ క్యాంప్‌కెళ్ళాలి. రాత్రికే అన్నీ సర్ది వుంచు!'

'నిజంగానా?'

'నిజమే! అయినా మీ ప్రాణస్నేహితులిద్దరూ చాలా కాలం తర్వాత కలుసుకుంటున్నారు. మధ్యన నేనెందుకు? హాయిగా కాలాన్ని గడిపేయండి!'

'అది కాదండీ...మరి మిమ్మల్ని పరిచయం చెయ్యొద్దా?'

'నళిని మొగుడిగానా?' నవ్వాడతను.

'మీకు వేళాకోళంగా వుందన్నమాట!'

'కాదు నళినీ! కాస్త ఆలోచించు. నీ మొగుడిగా పరిచయం చేయబడటానికి నేనాగిపోతే—అక్కడ నా మొగుడూరుకోడు. అసలే ఆయన ఖచ్చితమైనవాడు!'

'హుఁ!' అంటూ నిట్టూర్చింది నళిని. ఆమెను చూసి నవ్వుతూ అన్నాడు.

'అలా కాదు! ఇప్పుడు నువ్వు అనాల్సిన మాట—అయ్యోరామ! రాతకొద్దీ మొగుడూను గీతకొద్దీ బిడ్డలూనూ! అంటూ సాగతియ్యాలి.'

గలగలా నవ్వింది నళిని.

* * *

'ఎలావుంది మా ఇల్లు?' ఇడ్లీ ప్లేటు ముందు పెడ్తూ—తనూ పీట వాల్చుకుని



కూర్చుంటూ అడిగింది నళిని.

'ఇట్లా—ఇట్లా అలా బేషుగ్గా వున్నారు. ఇక పోతే ఇంటాయనే.....'

'అనుకోకుండా ఆయనకు క్యాంప్ తగిలింది. లేకుంటే చూసేవుండే దానివి!'

'ఈ ఇల్లు నువ్వేనా చేసింది?'

'అవును! ఏం. ? బాగుండలేదా?'

'చక్కగా వున్నాయి! ఏదీ ఇంకో పాయి రానీయ్! ఊ. పక్కా గృహిణిగా తయారయ్యావ్! వంటకాలు అద్భుతంగా చేయటం నేర్చుకున్నావ్! ఇంకా ఏమిటి కబుర్లు?'

'వచ్చినప్పటినుంచీ..నేనే తెగవాగేస్తున్నాను ఇంక నువ్వు చెప్పు విశేషాలు. అమ్మా వాళ్ళు బాగున్నారా?'

'వుండేవుంటారు. వుండకపోతే కబురందేదేగా!'

'నీకెందుకింత పట్టుదల జానకీ! నువ్వు కోరుకున్నట్లు వాళ్లకు దూరంగానే వెళ్లి పోయావు గదా! ఎప్పుడైనా వెళ్లిచూడాలనైనా అనిపించదా?'

'అనిపించదు! నన్ను ద్వేషించేవాళ్లను చూడా లనిపించదు!'

'అంత అన్యాయంగా మాట్లాడకు! నీది గట్టిమనసు. కానీ మీ అమ్మసంగతి ఆలోచించు. నిన్నెంత తీవ్రంగా మందలించి విసరికొట్టినా—ఆవిడది మాతృహృదయం! నీకోసం తపిస్తూనే వుంటుంది.'

'ఇలాంటి సెంటిమెంట్ అంటే నాకు తలనొప్పి. కూతురిమీదే నమ్మకం లేక—సొసొదుర్భాషలాడి శాసించే తల్లి ఒక తల్లేనా? మాతృహృదయం అని అనగానే సరిపోతుందా? క్షమాగుణం అర్థం చేసుకునే మనస్సు—ఆశీర్వదించి చేయూతనిచ్చే గొప్ప హృదయం లేక పోయినతర్వాత! మాతృ లేదు—హృదయం లేదు!'

'అప్పటికీ—ఇప్పటికీ నువ్వేం మారలేదు జానకీ!

'ఎందుకు మారటం? ఈ జీవితం ఇలా సాగిపోవలసిందే.'

'నన్నడిగితే మార్పు వుండాలి. ఎప్పుడూ ఒకేరకమైన జీవితం విసుగెత్తుతుంది. ఏదో ఒకమార్పు! ..... అది మరపురానిదైతే మరీ తియ్యగా వుంటుంది.'

'నవ్వింది జానకి.తీపి ఎక్కువైనా కష్టమే. అయినా మాట వచ్చింది గనుక చెప్పుతున్నాను. ఆ తియ్యదనం నా బతుకులోనూ తొంగి చూసింది!'

'ఏమిటీ?' ఆశ్చర్యంగా చూసి 'నిజంగానా? చెప్పు జానకీ చెప్పు! ఎవరా అదృష్టవంతుడు? సంతోషంతో భుజాలు పట్టి వూపివేసింది.'

'అబ్బ నీకొకటే తొందర! ఏదీ ముందు కాఫీ ఇవ్వు!' ఖాళీప్లేట్లో చేతులు కడుక్కుంటూ అన్నది.

'సారీ..ఇదిగో ఒక్కక్షణం!' గిన్నెలోని కాఫీ కప్పుల్లోపోసి—జానక్కి అందించి—తనూ త్రాగుతూ చెప్పమన్నట్లు చూసింది. నళిని మనసులో —సంభ్రమం— అవర్ణనీయమైన ఆనందం— అనేకరకమైన భావాలు సందడి చేస్తున్నాయి. జానకీ.... జానకినే ఆకర్షించగలవాడు ఎంతగొప్పవాడై వుండాలి! ఎంత ఉన్నతమైన సంస్కారం గలవాడై వుండాలి!'

జానకి ఏదో ఆలోచిస్తోంది.

'చెప్పు జానకీ! ఎవరా అదృష్టజాతకుడు?' అడిగింది కుతూహలంతో.

'అతడు అదృష్టవంతుడే కావచ్చు! కానీ ఆ అదృష్టం నాజీవితంలో ఎలా ఫలిస్తుందో చూడాలి. నేను పని చేసే ఆఫీసులోనే అతనూ పని చేస్తున్నాడు. మనిషిమంచి రూపసికాడు! అతను మాట్లాడుతుంటే మాత్రం మంత్రముగ్ధులమై పోతాము. అలా వింటూ ఎంతకాలమైనా గడిపేయాలనిపిస్తుంది. నన్ను చూడగానే ఎంతో మర్యాదగా విష్ చేస్తాడు. సభ్యత సంస్కారం ఉట్టిపడేలా ప్రవర్తిస్తాడు. ప్రతివిషయాన్నీ ఎంతో పరిశీలనా దృష్టితో చూసి అర్థంచేసుకుంటాడు. 'నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను!' అన్నాడు. నేను నిన్ను ప్రేమించటం లేదు! అని అనాలనిపించలేదునాకు. అంటే నామనసుతో అతనంటే ఇష్టం ఏర్పడిందన్నమాట! అతన్నెందుకు కాదనటం? అనిపించింది పైగా. ఇది ప్రేమ అనను. భయంకరమైన ఎడారిలో వంటరిగా ప్రయాణించే పాంథునికి — తన తోడుగా మరొకరు కనిపిస్తే—ఎలాంటి సంతోషకరమైన అనుభూతికి లోనౌతాడో అలాంటి అనుభూతి కలిగింది నాలో.'

కాఫీ అలాగే చేతిలోవుంచుకుని ఎటో చూస్తూ— చెప్పుకుపోతున్న జానకిని వింతగా చూస్తూ— ఆసక్తిగా వింటోంది నళిని.

'నువ్విలా ఇంకొక వ్యక్తిని ఆకాశాని కెత్తేశావంటే—తప్పకుండా అతను చెప్పుకోదగిన వాడై వుండాలి. హమ్మయ్య! ఇప్పటికి జానకి పెళ్లికూతురవుతోందన్నమాట!' సంతోషం పైకి తన్నుకొస్తోంది నళినికి.

'బహుశః రిజిస్టర్ మేరేజిచేసుకుంటాం! ఇద్దరికీ అభిప్రాయ భేదాలు వుండవనే నమ్మకం కుదిరేనే... అంతదూరం వెళ్లేది.' అన్నది స్థిరంగా.

ఇద్దరూ డ్రాయింగ్ రూంలో కొచ్చారు.

టేబిల్ సొరుగులోంచి ఆల్బమ్ తీసి జానకిముందు పడేసింది నళిని. కుర్చీలో కూర్చుని ఆసక్తిగా ఒక్కొక్క ఫోటో చూస్తోంది జానకి. నళిని పెళ్లి ఫోటోలు చూస్తున్న జానకి పెదవులమీద చిరునవ్వు మెరిసింది.

'బాగున్నాయ్ నళినీ! ముఖ్యంగా నువ్వు చాలా నీట్‌గా పడ్డావు. ఇంతకీ మీ ఆయనపేరేమిటన్నావ్?'

'వాసుదేవమూర్తి!'

'గుడ్..: అలా చెప్పాలి అడగ్గానే. అడగకూడనిదేదో అడిగినట్లు—సిగ్గుతో మెలికలు తిరిగి పోకుండా. అసలు నాకప్పుడప్పుడూ అనిపిస్తుంది. మనకుతెలిసిన వాళ్ళని—తెలియనివాళ్ళని— అనేకమైన పేర్లు

తెనుగుబిడ్డ—
తెలుసుకో!


కులము పేరుమీద కోట్లాట సంఘాలు
గ్రామగ్రామ మందు కలవు నేడు
జనత కేమికల్గె జాతీయ భావంబు?
తెలుసుకొనర నిజము తెనుగు బిడ్డ!

తీయనైన తేట తెనుగులో వ్రాసిన
పాటకేల యితర భాష బాణి
అనుకరింపకున్న ఆంధ్రత్వమబ్బదా?
తెలుసుకొనర నిజము తెనుగుబిడ్డ!

శివుని యాజ్ఞ లేక చీమకుట్టదటండ్రు
హత్యలేల జరుగు సహజముగ
శివుడె చేయుచున్న శిక్షించు ఘనులేరి?
తెలిసికొనర నిజము తెనుగుబిడ్డ!

—కె. కె. శాస్త్రి.





ప్రతివారికీ రక్షణ కావాలి



ఈ రక్షణ బాక్టీరియానుండి, చెమట
వాసననుండి—మీరు, ఇతరులు
సంకోచపడే అవస్థనుండి—
జి–11 కూడిన
సింథాల్ టాయిలెట్ పౌడరు
మీకే రక్షణలన్నీ ఇస్తుంది.
ఇవేకాదు–సువాసన..
సుమసుగంధము.

సింథాల్—
దుర్గంధములనుండి
సంపూర్ణ రక్షణనిచ్చు
టాయిలెట్ పౌడరు

Interpub/GSP-4/72 R Tel

ఉచ్చరిస్తాముకదా! ఏంతో సన్నిహితమైన ప్రియమైన— ఆత్మీయుని పేరు పలకటానికెందుకంత సంకోచం?'

'అదొక మధురమైన అనుభూతి! ఎక్కువ సార్లు అంటే దానిలోని మాధుర్యం పోతుందనేమో!'

'నాకలా అనిపించదు! అప్పుడలాసిగ్గుని అభినయించటం—తప్పని సరి అన్నట్లుగా. చాలామంది ఆడవాళ్లు సిగ్గుపడుతూంటారు'

'నాకలాంటి సిగ్గులేం లేవులే!' అంటూ నవ్వింది నళిని.

'మూర్తి గుర్తున్నాడా నీకు?'

'ఎందుకులేడు— నీ ప్రేమికుడుకదూ!'

'అతను పెళ్లి చేసుకుని ఇద్దరుపిల్లల్ని కూడా కన్నాడు! అప్పట్లో అతనికి నీవు పిచ్చి ఎత్తుతుందనే దానివి!'

గాఢంగా ప్రేమించినవాళ్లకు తిరస్కారం పెద్ద దెబ్బ తీస్తుంది. అందుకే అలా అన్నాను. నిష్ఠంతగా ఆరాధించి పెళ్లి ఎలా చేసుకున్నాడో......'

'అతను చేసిన పని నాకు చాలా నచ్చింది. తనసుఖం తాను పొందాడు. అలా కాక జీవితాంతం ఏడుస్తూ—ఇవతలవాళ్ల జీవానబడి—పెద్ద గుదిబండలా వుండటంలో గొప్ప తనం వుందా?'

'అయితే ఇంక ప్రేమకు అర్థమేమిటి?'

'నిజాయితీ అయిన ప్రేమకు అర్థం తను హృదయపూర్వకంగా ప్రేమించిన మనిషి సుఖం శ్రేయస్సుని నిస్వార్థంగా కోరుకోవటమే.'

'అయితే మూర్తి నిజాయితీపరుడేనేమో నీసుఖం కోరుకుంటున్నాడని ఎందుకనుకోకూడదు?'

'అవును! ఎందుకనుకోకూడదు?' అంటూ నవ్వింది జానకి.

* * *

'మై డియర్ నళినీ!


జానకి ఏమైపోయింది? వుందా? పోయిందా? అసలు నా ఉత్తరాల్ని అందుకుంటోందా? లేక నన్ను మరిచిపోయిందా? వగైరా అనుమానాలతో— ఆవేదనతో— నువ్వు వాపోతూవుంటావని నాకు తెలుసు. అయినా కొంతకాలం నీ సహనానికి పరీక్ష పెట్టక తప్పలేదు. అంత తప్పని పరిస్థితు లేమిటా అని ఆశ్చర్య పోతున్నావుకదూ? ప్రతి మనిషి జీవితంలోనూ— ఏదో

అరిటాకు—ముల్లు

ఒక విషాద వీచిక వుంటుందని నువ్వొక సారి అన్నావు గుర్తుందా? అది అక్షరాలా సత్యం. మంచి—చెడుల కలయికే ఈ జీవితం! ఈ పాఠాలన్నీ కాలం మనిషికి నేర్పుతుంది. నా జీవితాన్ని నందనవనంగా తీర్చి దిద్దుకోవాలనీ — మరొకరి అధికారపునీడలో— మగ్గిపోవలసిన పరిస్థితి రాకూడదని— నాకు వూహ తెలిసినప్పటి నుంచీ— ఈ లోకంపోకడ అర్థమవుతున్నప్పటి నుంచీ గట్టిగా స్థిరీకరించుకున్నాను. 'ఆడదానికోన్యాయం— మగవాడికోన్యాయం ఎందుకుండాలి?' అనిపించేది. 'ఆడది కాలుజారితే ఆడిపోసుకునే ఈ సంఘం మగవాడి నెందుకు నిలవేయదు?' అనుకునేదాన్ని. నా సందేహాలన్నీ పెద్దదాన్ని అవుతున్నకొద్దీ అర్థమవుతూ వచ్చాయి. అసలైన ముఖ్య లోపం స్త్రీలోని బలహీనత— పిరికితనం! ఇంట్లో తనకు — తనతోడ బుట్టిన వాడికి— ఎంతో వ్యత్యాసం వున్నదనీ— ఆడదానికంటే మగాడికి ఎక్కువ ప్రాముఖ్యత నిస్తారని తెలిసినా— ఏమి చేయలేక నిస్సహాయతగా తలవంచే ఆడది— ఇంక సంఘాన్నెలా ఎదిరించ గలదు? నా అభిప్రాయాల్ని ఇంట్లో వ్యక్తం చేయసాగేను. నేను మగపిల్లలతో ఎక్కువగా కలిసి తిరుగుతానని— అది తప్పంటూ చెప్పబోయా డన్నయ్య. 'ఏది తప్పో— ఏది ఒప్పో నేను ఆలోచించుకోగలను!' అన్నాను. దానితో మా ఇద్దరి మధ్య సంఘర్షణ రేగింది. అమ్మ నన్నే మందలించబోయింది. అది సరైన పద్ధతి కాదని— తిడితే ఇద్దర్నీ తిట్టాలి— లేదా నోరుమూసుకుని వూరుకోవాలన్నాను. అమ్మ మరింత నోరు చేసుకుని— నాకేదో దెయ్యం పట్టిందనీ— రకరకాలుగా మాట్లాడింది. ఆడదానికి బయటే కాదు— ఇంట్లో కూడా శత్రువు లుంటారనిపించింది. నాలో పట్టుదల మరింత పెరిగింది. నా కాళ్లమీద నేను నిలబడాలనే ధ్యేయం కలిగింది. దీక్షగా చదివేదాన్ని. కృషికి తగిన ఫలితం కనిపించింది. వెంటనే ఉద్యోగం కూడా దొరికింది. ఉద్యోగ జీవితంలో మరికొన్ని సత్యాలు తెలుసుకున్నాను. ఆడది అంటే— పరువంలో వున్నవాళ్లకే కాదు — మూడు కాళ్ల ముసలివాళ్లకూ— పెళ్లికాని వాళ్లకే కాదు— పాతికమంది బిడ్డల తండ్రికి కూడా ఆసక్తి అనీ— అవకాశం వస్తే వృథాపోనీయరనీను. 'ఓయి భగవంతుడా! ఆడదానికీ సృష్టిలో గొప్ప విలువనిచ్చావు. ఉన్నతమైన బాధ్యతల్ని ఇచ్చావు. కానీ అవి ఎందుకూ కొరకాకుండా అణచి పారేస్తోందీసంఘం!' అనుకునేదాన్నిమూగంగా. నాతో స్నేహం చేయాలనీ— తద్వారా లబ్ధి పొందాలనీ కొందరు ప్రయత్నించారు. 'ఖబడ్దార్!' అంటూ వార్నింగ్ ఇచ్చాను. దాంతో శత్రువర్గం ఏర్పడిపోయింది. వున్నవి— లేనివి రకరకాలుగా అల్లికలతో దుష్ప్రచారం సాగించారు. ఒక్క మూర్తితో మాత్రం కొంతకాలం— చనువుగా— స్నేహంగా వున్నాను. అది కూడా అతను ప్రమాదమైన వ్యక్తి కాడని తెలిసే. దానికే రంగులుపూసి రకరకాలుగా చిత్రించిందీ ప్రపంచం. నేను లక్ష్య పెట్టలేదు. కాని మా ఇంట్లో వాళ్లు లక్ష్యపెట్టి— నన్ను తమ కట్టడిలో వుంచి— తలవంచి పెళ్లిచేయాలని ప్రయత్నించారు. ఇంక నాదోవ నేను చూసుకోక తప్పలేదు. నీకు చెప్పలేదుగానీ— నాకు విశాఖ ట్రాన్స్‌ఫర్ వచ్చినప్పుడు అమ్మ చాలా గొడవ చేసింది. 'తండ్రిలేని పిల్లల్ని కట్టడిలేక పెంచానని ఇప్పటికే లోకం ఆడిపోసుకుంటోంది' అన్నది. 'అవన్నీ వినకు! కొన్ని వినీ విననట్లుంటేనే మంచిది!' అన్నాను. అమ్మ మరింత మండిపడి— 'తక్షణం వెళ్లిపో! నా కూతురీ క్షణానే చచ్చిందనుకుంటాను!'' అన్నది. ''నువ్వింత తేలిగ్గా ఈ బంధం తెంచుకోగలిగినప్పుడు — నాకు లెక్కలోదా?'' అన్నాను. అమ్మ ఏడ్చింది. ' నా కడుపున చెడ బుట్టావే' అంది. నేను విశాఖ వచ్చేశాను. మాటైతే అన్నాను కాని మమకారాలు అంత తేలిగ్గా తెంచుకునేవి కావు. కొన్నాళ్లు నేను చేసిన దాంట్లో తప్పేమైనా వుందా? అని మథన పడ్డాను. నాలో నాకే లోపం కనిపించ లేదు. అమ్మ నమ్మకాలు— ఆవిడ రక్తంలో జీర్ణిం

ముకు పోయిన భయాలు— ఆవిడ వ్యక్తిత్వాన్నలా తీర్చిదిద్దాయి. నా నమ్మకాలు— నా ఆశయాలు నన్నిలా నిలబెట్టాయి.

రఘుతో పరిచయాన్ని మీ ఇంటికొచ్చినప్పుడు చెప్పాను కదూ? ఒకరి నొకరు బాగా అర్థం చేసుకున్నామని అనిపించినాక— ఒకరి అవసరం మరొకరికి వుంది అని— నిర్ణయించుకున్నాక— వివాహము అయింది. ఇది రిజిస్టర్ మేరేజి. అందుకే మిమ్మల్ని ఆహ్వానించలేకపోయినాను. కొన్నాళ్ళుపోయాక మిమ్మల్ని ప్రత్యేక ఆహ్వానంతో తీసుకొద్దామనుకున్నాను. రఘుకు చెల్లెలు కమల— తల్లి వున్నారు. అందరం ఒకే కుటుంబంగా వుండాల్సిన పరిస్థితి ఇది. ఇద్దరం ప్రత్యేకంగా వుండాలని— నా మనసులో వున్నా— తల్లిని— చెల్లిని వారి దారిన వదిలేసి రమ్మనటం— అన్యాయం అనిపించి— అలాగే ఎడ్జస్టు చేసుకున్నాను. మా అత్తగారికి నాపైవున్న అభిప్రాయ మేమిటో— కొంత కాలానికి తెలిసింది. కట్నాలు— బేరాలు— కానుకలతో సాగిన పెళ్లికాదు మాది. లాంఛనాలు రాలేదు. కొడుకు మీద పెద్ద ఆశ పెట్టుకుందావిడ. కొడుక్కి ఇచ్చే కట్నంతో కూతురి పెళ్ళి చేయాలనుకుంది. అలా కాకపోవటంతో అసంతృప్తి రగులుకొంది. దానికి కారణంగా నేను కనిపించాను. నా మూలంగా తన కొడుకు ఇలాంటి అన్యాయానికి పాల్పడ్డాడనీ— నమ్మకం పెట్టుకుంది. దాంతో సూటీ— పోటీలు— ఎత్తి పొడుపులు! ఈ వెధవ న్యూసెన్సంతా మొదలెట్టే సరికి— నాకు చిర్రెత్తుకొచ్చేది. అనవసరంగా నోరు పారేసుకుంటే— నేను నోరు మూసుకుని వూరుకునేది లేదని హెచ్చరించాను. కమలకూడా నాతో మాట్లాడటం మానేసింది. చిన్న చిన్న విషయాలకు- రాద్ధాంతం చేయనారంభించిం దావిడ. నేను ఎదుర్కోక తప్పలేదు. వంట చేయమనీ— చిల్లర పనులేవీ ముట్టుకోవనీ— మగరాయుడిలా తిరుగుతానని— రకరకాలుగా అంటుంటే— నేను సహించలేక పోయాను. ''మీరూ ఏ పనిచెయొద్దు! వంట మనిషిని పెట్టు కుందాం! పనిమనిషి వుండనే వుంది! ఇంక అంత పాటుబడి చేయాల్సిన పన్లేమున్నాయి?'' అని నచ్చచెప్పబోయాను. రగడ చేయదల్చుకున్న వాళ్లకివన్నీ ఎలా నచ్చుతాయి? రఘుతో పరిస్థితి చెప్పాను. అతనూ చూస్తూనే వున్నాడుగా!— తన తల్లి ఆవేదనను అర్థం చేసుకోమనీ— మా ఇద్దరి జీతాల్లో పొదుపు చేసి— నెలకింత అని వెనకేసి— ఆ డబ్బు కట్నం రూపంలో ఇచ్చి— చెల్లెలి పెళ్లి చేయటం ముఖ్య కర్తవ్యమనీ— నాకు నచ్చ చెప్పబోయాడు. నా కది రుచించ లేదు. 'కట్నం ఇవ్వడమంత బుద్ధితక్కువ పని మరోటి లేదు' అన్నాను. 'నేనైతే కట్నం వద్దనుకున్నాను. అందరూ అలా అనుకోవద్దూ?'' అన్నాడు. అక్కడికేదో తను కారణ జన్ముడయినట్లు. 'అలా అనుకున్నవాడు దొరికినప్పుడే చేయొచ్చు!' అన్నాను. 'అయితే దానికీ జన్మలో పెళ్లి కానేకాదు!' అన్నాడు. 'ఎందుకు కాదు? మీలాంటివాళ్లు నూటి కొకర్తైనా వుండరా!' అన్నాను. ''ఇవన్ని ఎందుకు? నీ సంపాదనలో కానీ రాల్చటం ఇష్టంలేదని చెప్పరాదూ?'' అన్నాడు విసుగ్గా. నాకీమాట గుండెల్లో గుచ్చుకుంది. 'నన్నిదా అతను అర్థం చేసుకున్నది?' అనిపించింది. అవును నా కష్టార్జితాన్ని గంగపాలు చేయటం నాకిష్టం లేదన్నాను. 'ఏం చేసుకుంటావా డబ్బు? నెత్తిమీద పెట్టుకుని వూరేగు!' అన్నాడు రెచ్చిపోయి. ''ఆ అవసరంలేదు.... బ్యాంకులున్నాయి. అసలైనా అవన్నీ ఇప్పుడవసరం. డబ్బుతో నా ప్రాణాలంటే అంత వుంటే— ఈ సంసారం ఇలా వుండేదికాదు!'' అన్నాను మండిపోతూ. ''ఏం చూసుకుని నీకీ మిడిసిపాటు?'' అన్నాడు తిరస్కారంగా. ''ఏం చూసుకుని నువ్వీ మాటలన్నీ అడుగుతున్నావో—అది చూసుకునే. ఆత్మాభిమానం ఒకరిసొత్తేంకాదు.!'' అన్నా. నా హృదయంలో పెద్ద అగాధం. ఎక్కడో నా జీవిత మార్గాన్ని— ముళ్లదారిన మళ్లించాను. ఆలోచించి చేసుకున్న నిర్ణయంలో ఎక్కడో అపశ్రుతి! నా కొచ్చే మూడొందల రూపాయిల్లో— వందమాత్రం నేనుంచుకుని— మిగతా రఘుకిస్తూ వచ్చాను. మా వివాహమై ఏడాది కావస్తుంది. ఈ ఏడాది నుంచి నేను వుంచుకున్న డబ్బు— పెళ్లి కాని క్రితం సేవ్ చేసిన డబ్బు కొంత మొత్తం వున్నమాట వాస్తవమే. అయితే అది నేను కమలపెళ్లికి ఎందుకివ్వాలి? అభిమానాలకుపోతే — నా తమ్ముడు గోపీ లేడా? వాడి చదువుకు నేనెందుకు సాయం చేయకూడదు? ఇవన్నీ ఆలోచిస్తుంటే— కట్నం లేదన్న పేరే గానీ—నా సంపాదన మీద పెద్ద ఆశపెట్టుకున్నట్టు అర్థమైంది. నాలో విచిత్రమైన సంచలనం రేగింది. పగలంతా ఆఫీసులో శ్రమించేది నేను. దానికి ఫలితంగా వచ్చే డబ్బుకు హక్కుదార్లు వాళ్లూనా? ఏడాదిక్రితం వరకూ — వాళ్లెవరో— నేనెవర్నో. ఈ ఏడాది కాలం



మీకు సంతానం లేదా?




[illegible] చికిత్సలచే,
నిరాశచెందిన సోదరీమణులు, మా సలహా సంప్రదింపులచే, దేశములో పలుప్రాంతముల స్త్రీలు, సంతానవతులై పంపిన ప్రశంసా పత్రము లనేకము గలవు. **ఉచిత సలహా.** వివరములకు:

శ్రీనాగార్జున మూలికా కుటీరం

రైల్వే స్టేషన్‌వద్ద — రామాలయం వీధి,
తెనాలి - 2.

వాయిదాల పద్ధతిపై ట్రాన్‌సిస్టరు



ప్రపంచప్రఖ్యాతిగల, శక్తివంతమయిన 3 బ్యాండ్ ఆల్‌వర్ల్డ్ 'డెలి-నేషనల్' ఇంగ్లీష్ మాడల్ ట్రాన్‌సిస్టరి గ్యారంటీతో సహా నెలకు రు. 5 ల వంతున చెల్లించి పొందండి ధర: రు. 165. ప్రతి పట్టణమునకు, గ్రామమునకు పంపబడగలదు.

LITZ AGENCIES (WAP)
P. B. 1267, DELHI—6.



మానవ సేవయే మా లక్ష్యం!
ఉచిత సత్‌సాహిత్యం కోసం:
"ధర్మవిజయము" కేంద్రం
పోస్టు బాక్సు నెం. 1654,
సికింద్రాబాదు - 3.

అరిటాకు—ముల్లు

వాళ్లకింత అధికారం ఎలా ఇచ్చింది? నన్ను పాతికేళ్లు పెంచిపెద్దచేసిన— విద్యాబుద్ధుల చెప్పించిన అమ్మకంటే వీళ్లకు ఎక్కువ అధికారం ఎలా వచ్చింది? నేనతన్ని నా జీవితంలో పాలుపంచుకోనిచ్చి—నాతోటి సహప్రయాణీకుడిగా గౌరవించాను. ఒడిదుడుకులు లేకుండా సాఫీగా సాగిపోవాలనుకున్న సంసారం ఇలా ఛిద్రమైంది. ఇంతమాత్రానికేనా? అని నీ కనిపిస్తుందేమో. నాకు అలాకాదు. నా మనసులో చెప్పలేని గాయం ఇది. నా ఎన్నికలో ఏదో పొరపాటు జరిగింది. నే నమితంగా విశ్వసించిన రఘులో ఏదో కొత్త స్వరూపం. క్రమక్రమంగా ఇంట్లో కలతలు అధికమైనాయి. అతను నాతో మాట్లాడకపోగా— చీదరించుకున్నట్లుండే ఆ చూపులు భరించలేక పోయేదాన్ని. ఒకరోజు నిలదీసి అడిగేశాను. 'ఏమిటీ పరిస్థితి? ఇలా ఎంతకాలం?' అని. 'నువ్వు నీ పద్ధతిని మార్చుకోలేనంత కాలం!' అన్నాడు. 'ఏం మార్చుకోవాలి?' అడిగాను. "నీజీతం మొత్తం నాకే ఇవ్వాలి. ఇంట్లో అమ్మతో పనిపాట్లు చెయ్యాలి" అన్నాడతను. "అయితే నేను నీ బానిసనా?" బాధగా అన్నాను. "అంతపెద్దమాటలు ఎందుకులే! అర్ధాంగివి కదా!" అన్నాడు నవ్వుతూ. ఆ నవ్వులో ఏదో రాక్షస ప్రవృత్తి కనిపించింది. 'అలా ఛస్తే చెయ్యను. నువ్విలాగే నీ అభిప్రాయాల్ని గౌరవించుకుంటూ కూర్చుంటే— ఇంక మనం కలిసివుండడం జరగదు" స్థిరంగా అన్నా. "నన్ను నువ్వు బెదిరిస్తున్నావా? నీకే ఎక్కువ నష్టం! ఆలోచించుకో." నాలో ఆవేదన అగ్నిలా ప్రజ్వరిల్లింది. "రఘూ— నువ్విలా ఎందుకు మారిపోయావు? నా జీతంలో కేవలం మూడోవంతు వుంచుకోటమే —నీకు కంటగింపు అయిందా? మన పరిచయమైన మొదట్లో ఎంత సంస్కారంగా మాట్లాడావు. ఎంత ఉదారత ప్రదర్శించేవు? అదంతా ఏమైపోయింది?"

"ఏమీ కాలేదు. ఇప్పుడు నేనన్నదాన్లో ఏం పొరపాటు వుంది? మెడమీద తలకాయ వున్నవాడెవడూ 'ఇది పొరపాటనడు!" అన్నాడు. ఇంక అతనితో మాటలనవసరం అనిపించింది. "ఈరోజే వేరుగా వెళ్లిపోతాను!" అన్నా. "వెళ్లు! ఆడది వంటరిగా—అందులోనూ మొగుడ్ని విడిచిన ఆడదానికి—సంఘంలో ఎంత గౌరవం వుంటుందో— ఆ గుణపాఠమేదో నేర్చుకో. తిరిగి ఇక్కడమాత్రం నీకు స్థానం వుండదు!" "నువ్విచ్చినా— నాకక్కర్లేదు ఆ స్థానం. ఇక గుణపాఠమంటారా— నాకు చక్కని గుణపాఠం నేర్పావుగదా! ఇంక వేరే నేర్చుకునేదేమిటి? నేనీలోకాన్ని ఎప్పుడూ లక్ష్యం చేయులేదు. ఇకముందు చేయను కూడా." అన్నా ఆవేశంగా.

"జాగ్రత్త! ఆలోచించుకో. అరిటాకు లాంటి జీవితం నీది" అన్న అతనిమాటలు వినగానే కోపంతో వళ్లు తెలియలేదు నాకు.

"ఆ సామెత సంగతి నాకు చెప్పకు! అరిటాకుకాదు—ముల్లు. తల్చుకోవాలేగానీ —నీలాంటి ముళ్లలాంటి వ్యక్తుల్ని— ముళ్లతోనే ఎదుర్కోగలను. కేవలం ఆడదాని జీవితమే అరిటాకా? మీ జీవితాలు పాషాణ సదృశాలా? ఎంత స్వార్థపూరితమైన అభియోగం! సరే ఆ సంగతిఏమిటో నేనే తేల్చుకుంటాను. నీ ముఖం చూడాలన్నా అసహ్యం వేస్తోంది! ఈక్షణానే వెళ్లిపోతున్నాను" అంటూ బట్టలన్నీ సర్దుకుని ఆ ఇంటినుంచి బయట పడ్డాను. ఇప్పుడు వేరుగానే వుంటున్నాను నళినీ! త్వరలో రాజమండ్రి ట్రాన్స్‌ఫర్ రావచ్చు. అక్కడకెళ్లి స్థిరపడితేగానీ నా మనసు కుదుట పడదు. ఆఫీసులో మా విషయం పెద్ద ఆకర్షణ అయింది. నన్నుచూసి నవ్వుకోటం— వ్యంగ్యంగా మాట్లాడుకోవటం! ఇవన్నీ నేను పట్టించుకోవటం లేదనుకో. అంతకంటే వాళ్లేం చేస్తారు?

నా కిప్పుడు మూడోనెల. మొదట్లో ఎబార్షన్ చేయించుకుందామనుకున్నాను. ఆలోచిస్తే అది మంచిపని కాదనిపించింది. నాకు పసిపిల్లలంటే అసహ్యమేం లేదు. ఈ సంఘంలో ఎలా పెంచి—పెద్దచేయాలి? అనే అధైర్యంలేదు. పైగా— నా భావాలతో తీర్చిదిద్దాలని కలలు కంటున్నాను. నా వైవాహిక జీవితం ఇలా విచ్ఛిన్న

మైందేం? అని నేనిప్పుడు బాధపడటం లేదు. అదొకరకమైన అనుభవం! ఎన్నిరకాల అనుభవాలతో ఈ మానవజీవితం పరిపూర్ణమవుతుంది? చివరిమాటగా ఒక్కటి రాసి—ఈ ఉత్తరం ముగిస్తాను నళినీ!

రఘుతో విడిపోయిన మొదట్లో—నాలో చెప్పలేని భావాలు మెదిలేవి. నేను—నిండుగా నమ్మిన వ్యక్తి— ఇలా ప్రవర్తించాడేమిటీ? చిన్నస్పర్థ! పెద్దమాటలతో మనసులు గాయపరచుకుని విడిపోవల్సిన పరిస్థితికొచ్చాం. అనే వేదన— దిగులు— విరక్తి! ఏదో ప్రతీకారచర్య చేయాలనే తపన.... అవమాన భారం—నిరవత. 'నువ్వీ లోకంలో నిస్సహాయురాలివి! ఏదో ఒకటి చేసేయి' అని వత్తిడిచేసేవి. ఆ ఏదో ఒకటి 'ఆత్మహత్య' అనినాకు తెలుసు. మృత్యువంటే నా కెప్పుడూ భయంలేదు. జీవితంలో ఎదురయే పెద్ద—పెద్ద అఘాతాల కంటే — మృత్యువు భయంకరం కాదు. అయినా నేనెందుకు చావాలి? చచ్చి ఏమిటి సాధించాలి? లోకం సానుభూతా? బ్రతికివున్నప్పుడు లేనిది—చచ్చాక ఎందుకు? అందుకే బ్రతికి సాధించాలనుకుంటున్నాను. అభిమానం గల స్త్రీ ఒంటరిగా — నిక్షేపంలా బ్రతకగలదని— నిరూపించాలనుకుంటున్నాను. స్త్రీ ఎప్పటికీ అరిటాకు కాదు. ఎవరో మూర్ఖంగా—స్త్రీని భయకంపితను చేయటానికి — అల్లిన సామెత అది. మనసు విరిగిన స్త్రీ ముళ్లై అవుతుంది. నేనెలా నెగ్గుకొస్తానో అని దిగులు పడుతున్నావా నళినీ? చూస్తావుగా!—

వుంటాను

ఇప్పటికే నా సొదతో విసిగించిన—

నీ జానకి.

నిట్టూర్చింది నళిని.

'జానకీ!— నీ భావాలు ఉన్నతమైనవే. కానీ — చిన్న చిన్న బలహీనతలు లేకుండా ఏ మనిషీ వుండడు. క్షమా గుణంలేనిది సుఖం వుండదు! జీవితమంతా దాన్ని అన్వేషించటంలోనే పూర్తయిపోతుంది!'' అనుకున్నది భారంగా.

(అయిపోయింది)

బంధువెవరు?—



బులుసు వేంకటరమణయ్య. ధర్మపథం

మనకు దగ్గిరవారిలో బంధువులూ, మిత్రులూ ఉంటారు. ఏదో ఒక్క రకం కలిసినవారు బంధువులైతే, మనస్సు కలిసినవారు మిత్రులవుతారు. బంధుమిత్రులలో మిత్రులస్థానమే గొప్పది. సామాన్యంగా — తమవారు ఉన్నతస్థితిలో ఉంటే వారు తమదగ్గిరి బంధువులని చెప్పుకోవడం, హీనస్థితిలో ఉంటే అస్సీ వారు తమ చుట్టాలు కానే కారనటం పరిపాటి.

'చేలివైన చుట్టమువై' అని చెప్పినట్లుగా మిత్రుడే తగిన బంధువు. ఆస్తిపాస్తులతోటి సంబంధం మాత్రం ఉంటే నిజమైన బంధువులు కారు; వారు దాయాదులవుతారు. దాయాదులు సాధారణంగా విరోధపరాయణులై చెరిచి ఉంటారు.

మిత్రులైనవారు కష్టాలలో దగ్గర వుండి అన్నివిధాలా సహాయపడతారు. సుఖంగా ఉన్న సమయంలో తప్పించుకుని దూరంగా ఉంటారు, అప్పుడు తమ అవసరం ఉండదు కాబట్టి. కానీ, మిత్రులుగానూ, బంధువులుగానూ ఉండేవారు అన్ని సమయాల్లోనూ విడిచి పెట్టకుండానే ఉంటారు. కష్టాలలో ఆదుకొన్నట్లు సుఖసమయాల్లో కూడా పలకరించుకోవాలి. అలా ఉన్నప్పుడే ఎంతో ఆనందం కలుగుతుంది.


నిజమైన మిత్రుడికి, నిజమైన బంధువుకీ భేదం లేదు. అట్టి బంధువే మిత్రుడు; మిత్రుడే బంధువు.

ఎప్పుడూ తన్ను విడిచిపెట్టకుండా ఉన్నవాడే బంధువని ఈ శ్లోకం చెప్తున్నది.

'ఉత్సవే వ్యసనే ప్రాప్తే
దుర్భిక్షే శత్రుసంకటే,
రాజద్వారే శ్మశానే చ
యస్తిష్ఠతి స బాంధవః.'

ఇంట్లో ఏదైనా ఉత్సవం జరిగినప్పుడూ, కష్టం వచ్చినప్పుడూ, కరవు సంభవించినప్పుడూ, విరోధులవల్ల బాధ కలిగినప్పుడూ, తాను రాజసభలో ఉన్నప్పుడూ చివరకు శ్మశానానికి తీసికొని పోబడినప్పుడూ సర్వావస్థలలోనూ ఎవ్వడు తన్ను వెంబడించి ఉంటాడో అతడే బంధువు— అని దీని అభిప్రాయం.

అందువల్ల బంధువైనవాడు ఉత్సవ సమయాల్లో తన ప్రక్క నుండాలి. కష్టం వచ్చినప్పుడూ, కరవువల్ల బాధపడుతున్నప్పుడూ అండగా ఉండాలి. శత్రువుల భయాన్ని తొలగించాలి. తాను ఉన్నతస్థితిలో ఉన్నప్పుడూ దగ్గరుండాలి. చివరకు మరణించిన తన్ను శ్మశానానికి తీసుకుని వెళుతున్నప్పుడూ — అంత్యక్రియల వరకూ దగ్గర ఉండాలి.



జరిగిన కథ

ఒక వ్యక్తిమీద అనేక అభిప్రాయాలు వున్నట్లే—ఆ ఆస్పత్రిమీద కూడా అనేకానేక మంచీ—చెడూ అభిప్రాయాలున్నాయి. సూర్యానికి ఆ ఆసుపత్రి అంటే ఒకరకమైన భయం. తీరా అతనుకూడా అందులోనే చేరాల్సి వచ్చింది. ఆ వార్డులో ఇంకా శెట్టిగారు, శ్రీనివాసు వున్నారు. ఆసుపత్రిలో చేరాక సూర్యానికి గతమంతా కళ్లముందు కదలింది. అతను యవ్వనంలో ప్రవేశించగానే మొట్టమొదటిసారిగా విశాలాక్షి మీదకి మనసు పోయింది. సూర్యం చెల్లెలు గౌరి. ఆమె జ్ఞాపకం రాగానే అతని కళ్ళలో నీళ్ళు నిండాయి. గౌరి భర్త గోవిందరావు ముక్కుసూటిగా ప్రవర్తించేవాడు. అతనితో ఎప్పుడూ గొడవే. గోవిందరావు అకస్మాత్తుగా హాస్పిటల్లో మరణించారు. అందుకే ఈ హాస్పిటలంటే అతనికి భయం.

6

తల్లి దగ్గర వుండటం వలన కొద్దిగా ధైర్యం వచ్చిందిగానీ యిల్లంతా మూగబోయినట్లుంది. గౌరి యిన్నాళ్ళూ యింట్లో వుండి ఒక క్రొత్త వెలుగు తెచ్చింది. మేనకోడలు వూసులాడుతూ మామయ్యను ఆడించేది. గోవిందరావు తనకు యెన్నో సమస్యలు తెచ్చి పెట్టి తనను తానే విమర్శించుకునే అవకాశం యిచ్చేవాడు. ఒక్కసారి యీ ముగ్గురూ కరవుకాగానే సూర్యం తట్టుకోలేక పోయాడు. నీరసం మూలానే యీ అనర్థం అంతా జరిగిందని తల్లి వేళకు తిండి, నిద్ర వుండేటట్లు చూసింది. కాళ్లకు అమృతాంజనం రాసి కాపడం పెట్టేది. వేడెక్కిన పాదాలు కొంతసేపయ్యాక మళ్లీ చల్లగా వుండేవి. ఎవరో పెద్ద ఆసుపత్రికి తీసుకవెళ్లండి అన్నారు. సూర్యం వద్దు వద్దని కేక వేసాడు. ఇంకొకాయన కుండ పెంకులు భస్మం చేసి గుడ్డలో వేసి వేడిచేసి పాదాలు కాపండి అన్నాడు. ఈ వుపశాంతులు కొంత పని చేసేవి. స్థలం మారిస్తే మంచిదని యిద్దరు సలహా యిచ్చారు. దానికి సూర్యం ఒప్పుకోలేదు. అవసరానికి యింతగా ఆదుకున్న వారి మంచిస్థావరంనించి తనకు యెక్కడకూ వెళ్లాలనిలేదు. వాళ్లగురించి అంత చెడ్డగా తలచుకున్నందుకు విచారించాడు. అతనికి చెడ్డవాళ్లలో సున్న మంచి మీద నమ్మకం బాగా కలిగింది. మనిషి యెంత చెడ్డవాడైనా జాలి అనేది వుంటుంది. అది లేకపోతే తనకు తాను, తన బిడ్డలను ప్రేమించలేడు. ఆ జాలి యెదుటివారు తమ బిడ్డల్లా అసహాయులైనప్పుడు పొంగుతుంది.

తన కంపౌండరు స్నేహితుడు వచ్చి చూసాడు. 'ఇదేం జబ్బుకాదు. కాస్త గుండె ధైర్యం తెచ్చుకోండి. దీనికి యింజక్షన్లు యేవీ అక్కర్లేదు. బాగా తినండి. అరగడానికి యిదిగో యీ మందు వేసుకోండి. ఒకప్పుడు యెప్పుడైనా గుండె పీకుతున్నట్లుగానీ నొప్పిగానీ వుంటే యీ మాత్ర ఒకటి వేసుకుని నాకు కబురు పెట్టండి' ఇలా ధైర్యం చెప్పాడు. ఈ మాటల ధైర్యం తల్లిసేవ, తనను సగం బాగుచేసాయ్. 'ఆలోచించకుండా వుండేటట్లు చూడండమ్మా' అన్నాడు ఆ కంపౌండరు. ఏదో పుస్తకం మీద దృష్టి పెట్టే కొంత సేపయ్యాక నీరసంగా వుండేది. తల్లికూడా 'అట్టే చదవకు నాయనా' అంది. ఎల్లప్పుడూ దగ్గరే కూర్చుని ధైర్యమైన మాటలు అనేది.

'ఇంకెంతకాలం యిలావుంటావు నాయనా పెళ్లి చేసుకుంటే ఆ కోడలు నీకింత పెడుతుంది.'

ఆ మాట యెత్తగానే సూర్యం ముఖం త్రిప్పేసాడు. ఈ మధ్య రెండుసార్లు విశాల పెరటినించి తన వేపు తొంగి చూసింది. మూడోసారి ఆమె దగ్గర వుండిపోయిన పుస్తకం పెరటిలో ఒంటిగా వుండగా అందిచ్చింది.

ఆ పుస్తకం తిరగవేస్తే అందులో ఒక కాగితం అగపడింది. 'మీరింత అధైర్యవంతులని అనుకోలేదు.' క్రింద సంతకం లేదు యేమీ లేదు. ఆదస్తూరి విశాలదే. ఆకాగితం మళ్లీ మళ్లీ చూసేవాడు. ధైర్యం తెచ్చుకోడానికి ప్రయత్నించేవాడు. తిండితో కాస్త శక్తి వచ్చింది. కొద్దిగా యిటూ అటూ కదిలేవాడు. పిరికి కొద్ది కొద్దిగా దూరం కాసాగింది. ఒకరోజు రోడ్డుమీదకు వెళ్ళి పాతిక అడుగులు వేసి తిరిగి వచ్చాడు. ఇలా పదిరోజులలో

బజారుకు వెళ్ళే శక్తి వచ్చింది. తల్లి రాత్రి పగలూ కాచుకుని కూర్చునేది. ధైర్యమైన మాటలూ, వేదాంతం చెప్పేది. 'నివ్వు పుట్టి టప్పుడు పెద్దలూ పేరంటాలు కలలో కనపడి పెద్దవాడవై ప్రభలనెత్తుతావని చెప్పారు. నీ మంచిరోజులు ముందున్నాయి నాయనా. దాని నొసటి రాత అలాగుంది. నివ్వు ఆపగలవా? పడవలసిన కష్టాలు నివ్వూ పడ్డావు. నివ్విలా బెంగపడి వుంటే యింకా నీ తరవాత వాళ్ళనెందరినో యెవరు పైకి యెత్తుతారు?' అలా తనకు ధైర్యంచెప్తూ దేవుళ్లకు మొక్కుతూ గడిపేది.

ఒకరోజు క్రొత్తగా జ్యోతిష్యం నేర్చుకున్న పాతమిత్రుడొకడు వచ్చాడు. అతనికి జ్యోతిష్యం వచ్చని తల్లి తెలుసుకోగానే సూర్యం జాతకం చూపించింది. అతను కాస్సేపు లెక్కలన్నీ కట్టి 'ఇప్పుడు రవి దశాఛ్ఛిద్రం కాబట్టి యీ కష్టాలు వచ్చాయి. ఇంకో నెలరోజుల్లో యివి పోతాయి. ముందుకు మంచిరోజులున్నాయ్. చంద్ర మహాదశ. చంద్రాంతర్వులోనే తప్పితే గురు అంతర్వులో ఆఫీసరు అయ్యే సూచనలున్నాయ్.

'పోవోయ్! నేనెలా ఆఫీసరునై పోతాను?'

'జాతకబలం. పదిమందిని కంట్రోలు చేసే యోగం వుంటే.'

'అలా కొట్టి పడేకు నాయనా. నీకు చదువు లేదా? చాతకాదా? ఆ అదృష్టం ఆనాటికి కలిసి వచ్చి పైకి యెత్తుతుంది' అని అమ్మ అందుకుంది.

స్నేహితుడు వెళ్లిపోయాడు. సూర్యంలో ఆశ ఒక ప్రక్క అనుమానం యింకో ప్రక్క కదలింది. ఆశే మనసుకు చోటివ్వటం వల్లన కొద్దిగా వేగంగా కోలుకొంటున్నాడు.

* *

ఏదో పని పెట్టుకుని రోజుకొకసారైనా విశాల ముఖం సూర్యంకు కనిపించేటట్లు చేస్తోంది. ఆ మూగ బాసలను ప్రసరించే కళ్లల్లో ఆవేదన అతనికి స్పష్టంగా అగుపిస్తోంది. ఆమెను చూడగానే మనసులో వుల్లాసం ముంచుకొని పరుగులు తీస్తోంది. రోజంతా విశాల తన దగ్గర వుండి తనవేపు చూస్తూ వుంటే మనస్సెంత హాయిగా వుండేది? ఒకసారి తనను తాకి తన తల నిమురుతూ ఆమె నిట్టూర్పులు తను వినగలిగితే హృదయం వుప్పొంగి పోయేది.

ఆమె అతని కష్టాలకు సానుభూతి చూపిస్తే ఆ కష్టాలన్నీ మరిచిపోయేవాడు. ఆమె యెడారిలో ఒయాసిస్సులా,పూవులో పుప్పొడిలా తన జీవితాన్ని చరితార్థం



చేసేది. 'విశాల నల్ల చుక్కలున్న యిత్రి చీర కట్టుకుని మెల్ల మెల్లగా వచ్చి పెరట వరండాలో గోడకు ఆనుకుని తలవంచి నిల్చుంది. ఆమె ఉదయపు కిరణంలా, గోడమీద చెక్కిన అజంతా కుడ్యచిత్రంలా మెరిసి పోతోంది. అతని కళ్లను పండువ చేసే ఆ ఆనందోత్సవాలను తిలకించడానికే గాకుండా అందులో పాల్గొనటానికి రమ్మన్నట్లు ఆమె అందంతో నిండిన యవ్వనం ఆహ్వానిస్తోంది. కళ్లల్లో మెరుపు కోటి కాంతులను వెదజల్లి పెదాలు పూల రేకులు వదలినట్లు కదలసాగినయ్.

'పరీక్ష ప్యాసయ్యావంట'

'సంతోషం'

'నాన్నమ్మ ఒకసారి రమ్మంటుంది'

సూర్యం లేచి వెళ్లాడు. ఇద్దరు ఎదురెదురుగా నిల్చున్నారు. విశాల ఒకసారి తలెత్తి అతనివేపు 'పరీక్ష'గా దీక్షగా పారించి చూసింది. అలా చూస్తూనే ఆమె కళ్లలో కన్నీరు తిరిగి పోయాయ్. చప్పున ఆమె వంగి ఒకసారి అతని పాదాలనంటి కదలి పోయింది.

సూర్యం శరీరం స్వాధీనం తప్పింది. వంగిన ఆమె తల ఒకసారి నిమిరాడు. అంతే ఆమె వెళ్లాక అలా అక్కడే నిల్చొని ఆకాశం వేపు చూసాడు. ఆనందంతో కళ్లల్లో నీరు చేరుకున్నాయ్. మనసు వుల్లాసంతో పురకలు వేసింది. ఎన్నడూ మరువలేని అపూర్వ అనుభవంగా, సంవత్సరం పొడవునా పూచే పూల చెట్టులా విశాల మనసులో నాటుకుంది. ఆమె యింత పని మెల్లగా చేసి ఒక శాశ్వత దృశ్యాన్ని, అనుభూతిని తన మనసులో ప్రతిష్ఠించింది. అది ఒక దేవతా విగ్రహమై తన మనసు అల్లకల్లోలమైనప్పుడు ఆ దృశ్యాన్ని తలచుకుని, ఆ అనుభూతిని పొంది ధైర్యాన్ని ఆశనూ మనసులో చొప్పింప చెయ్యటానికి అనుకూలిస్తోంది.

ఏదో రాగం తీసుకుందామన్నంత అనురాగం మనస్సంతా అల్లుకుంది. మామ్మ దగ్గరకు చేరేటప్పటికి ఆమె జ్వరంతో పడివుంది. సూర్యంను చూడగానే మూలుగుతూ లేచి కూర్చుంది.

'పడుకోండి మామ్మగారూ. మందు తెచ్చేదా?'

'నాకా? మందెందుకు బాబూ! వేనే వద్దును. లేస్తే తల తిరుగుతోంది. నివు కష్టపడి చదువు చెప్పావు. మాన్పిస్తానంటే నీ మాట వినే అలా చదివించేసాను. విశాల మెట్రిక్ పాసయ్యింది. ఇక యీ చదువు చాలు నాయనా. ఏదో దాన్నో యింటి దాన్ని చేసేస్తే నా బాధ్యత తీరుతుంది.'

అంతవరకూ అక్కడ నిల్చున్న విశాల వంట యింటికి వెళ్లిపోయింది. సూర్యం యీ మాటలకేమీ జబాబు చెప్పలేదు. అతనిమనస్సింకా ఆ మనోహరదృశ్యంతోనే వుబ్బివుంది. అలా వుబ్బిన మనసు తేనెను శరీరమంతా ప్రవహింప జేస్తోంది. మామ్మ దగ్గర కాస్సేపు వుండి తిరిగి వచ్చేసాడు. ఆవారం రోజుల్లోనే ఆఫీసుకు వెళ్లి పోయాడు. నీరసం రాను రాను తగ్గి పోతోంది. అతను గడచిన గడ్డు సంఘటనలను ఒకవిధంగా మరచిపోయేటట్లు చూడటానికి విశాల దోహదమిస్తోంది. ఏదో ఒక సాకుతో ఆమె తనకంట రోజుకు నాల్గు సార్లైనా పడి ఆమెవదనంలో దరహాసం, కళ్లల్లో తను అరవేసుకునే భాసలు నింపి అతనిని వుల్లాస పరుస్తోంది. సంతోషంతో సగంబలాన్ని కోలుకున్నాడు. అమ్మతో విశాలగురించి ఒకటి రెండు సార్లు చెప్దామనుకున్నాడు. అతను చెప్పకుండానే అమ్మ విశాల గురించి గొప్పగా చెప్పింది. అంతపొడవూ అటాంటి రూపు, అంత మంచిపిల్ల దొరికే దాకా నాబాబుకు పెళ్లి చెయ్యనంది.

'అయితే విశాలనే చేసేరాదూ?' అన్న పదాలు నాలిక చివర వరకూ వచ్చి ఆగిపోయాయ్. ఆమాటలే అంటే గాలి వాన రేగుతుందని తనకు తెలుసు. తన యెదరగానే తల్లి తలకొట్టుకుంటుది. ఒక అనర్థాన్ని యెలాగో ధైర్యంతో వోర్వగలిగిన తల్లి దీనికి తట్టుకోలేకపోతుంది. కుటుంబం అంతా యేకొడుకుపై అన్ని ఆశలూ పెట్టుకున్నారో వాడే కుటుంబానికి దూరమై, మచ్చ తెచ్చిపెడ్తే వాళ్ల హృదయాలు పగిలి పోతాయ్. తనకు యీ కులం, కాళ్లకు వేసిన బంధాలు తెలుసు. కుటుంబం పెట్టుకున్న ఆశలూ అనుబంధాలు కూడా తెలుసుకుని సాహసించ లేక పోతున్నాడు.

తను యెంత కాలమైనా విశాలకోసం పెళ్లిచేసుకోకుండా వుండ గలడు. కాని యెదిగిన పిల్లని మామ్మ యెంతకాలం తనకోసం దాచుకుని వుంటుంది? విశాల యిష్టాయిష్టాలు లేకుండా ఆమెకు పెళ్లి చేస్తారు. మామ్మ యీమధ్యనే బాగా ముసలిదై పోయింది. తను చనిపోయే లోగా మనుమరాలు ఒక యింటిది కావాలన్నకోర్కె వుంటుంది. ఈ యేడాదిలో తేల్చుకోకపోతే విశాల తనకు దూరమై పోతుంది. అతను అనురాగంతో సృష్టించు కున్న మేడలన్నీ గాలిమేడలై పోతాయ్.

ఒకరోజు ఆఫీసుకు వెళ్తుంటె కంపౌండరు మిత్రుడు యెదురయ్యాడు. సూర్యంకు అతను మంచి డాక్టరుతో సమానుడన్న గౌరవం అతనిపైనుంది. అతను చెప్పినట్లే తను యే యింజక్షన్లు అవసరం లేకుండా కోలుకున్నాడు.

'కులాసాగా వుంది కదా.'

'రోజుకు రోజూ చాలా బాగుంటోంది.'

'మీకేం జబ్బులేదు. నీరసమే. సరియైన ఆహారం మాత్రం పడుతుండాలి.'

'మాఅమ్మ చాలా జాగ్రత్త తీసుకుంటోంది.'

'మీరు రెండు విషయాలు జాగ్రత్త పడాలి. ఒకటి ఆహారం. హోటళ్లలో తేనిపోనివి తినకండి. అప్పుడప్పుడు కడుపులో చిన్న నొప్పివస్తోందిగా...'..

'అవును. జాగ్రత్తగానే వుంటున్నాను.'

'రెండోది.... చాల దూరం నడవకండి. కొండలెక్కడం చెయ్యకండి.'

'ఎంచేత.?'

'నీరసం,...'

'ఈనీరసం యింకెంతకాలమో వుండదులెండి.'

'నీరసం పోయినా....నేను చెప్పింది చెయ్యకండి.'


'ఫరవాలేదు—ఎంచేతో చెప్పండి.'

'కొద్దిగా గుండె పెరిగిందన్న అనుమానంగా వుంది.'

'హా' అన్నాడు సూర్యం.

'అది గుండెజబ్బు కాదులెండి. నేను చెప్పినట్లు చేస్తారు కదూ? వస్తాను.'


కంపౌండరు వెళ్లాక సూర్యంకు కాలు ముందుకు పడలేదు. పెద్ద బాధను చిన్న బాధగా చెప్పడం వీళ్లకు అలవాటే.



ముగ్గురు మహిళలు. మూడు పూర్తిగా వేరైన అవసరములు. కనుక మూడు వేరైన ఉతికే పౌడర్లు కావాలా?
"అవ్వే అవసరము లేదు." అంటారు మా పరిశోధనా సాంకేతిక నిపుణుడు. "ఆ మూడు అవసరములను ఒక్కే ఉతుకు పౌడరు ద్వారా తీరుద్దాము."
దాని ఫలితము:

క్రొత్త త్రివిధోపయుక్తమైన డెట్

- క్రొత్త డెట్ హెచ్చు తెల్లని పౌడరు—దుస్తులను అతి తెల్లగా ఉతుకుటకు మేలు రకపు పదార్థము.
- క్రొత్త డెట్ బట్టలను అదనముగా శుభ్రపరచే శక్తి గలది. అంటివున్న మట్టిని కూడ వదలించి, రంగు బట్టలను ప్రకాశవంతముగా చేస్తుంది.
- క్రొత్త డెట్ యిచ్చే సమృద్ధియైన నురుగులో ఒక ప్రత్యేకమైన మృదువుగా చేయు పదార్థముంది. అది బట్టలకు ఎంతో నిరపాయమైనది మరియు చేతులకు ఎంతో మృదువుగా ఉంటుంది!
- క్రొత్త సైజులు: డెట్ 200, 400, 600, 800, 1000



Shilpi-HPMA 61F/71 Tel

తనకు గుండె జబ్బు వచ్చినందుకు విసుక్కున్నాడు. ఇదెందుకు దేముడా తెచ్చిపెట్టావని దేవుని నిందించాడు. జీవితంలో యే కోరికలూ తీరకుండానే యీ రోగం యెందుకొచ్చింది? అన్ని ఆశలు ఒక కట్ట కట్టి మంటలో పడవేసినట్లుగా ఆరాట పడ సాగాడు. మనసులోనించి విశాల సృష్టించిన మధురానుభూతులు అంత వేగిరంగా తుడుచుకు పోతాయని తను యెన్నడూ వూహించలేదు. ఏ కోరికలు ఏ ఆశలు ఆపూలమొక్కను నీటితో వెలుగుతో పెంచావో అవి పోగానే ఆ మొక్క యెండి పోయింది. తను అన్ని అడ్డంకులూ ధైర్యంతో దాటగలిగినా విశాలను తన దాన్ని చేసుకుని ఆమె పచ్చని జీవితం యెడారి చెయ్యటం తనకు ఇష్టం లేదు. తను మన సారా ప్రేమించిన విశాలకు తను తెలిసి మరీ అన్యాయం చెయ్యలేడు. అందుకే మనసు అదుపులో పెట్టుకుని ఆమె చూస్తున్నా అటువేపు చూడకుండా వుండాలని ప్రయత్నిస్తున్నాడు. ఈ బాధనెత్తి మీద యెల్లప్పుడూ బండ రాయిలా బరువుగా వుండేది. మనసు ఉసూరోమని, ముసురు పెట్టిన నాటి రేయిలా మారింది. జీవితం మీద విరక్తి కలగ సాగింది. విశాల తనది కాదన్న నిర్ధారణకు రావటం కష్టంగా వుంది. అవునన్న సాహసం తనకు లేక పోయింది. ఆశలను రేకెత్తిన జ్యోతిష్యం మీద నమ్మకం తగ్గిపోయింది. అది శాస్త్రంకాదు. గుండెజబ్బు వుందని పరీక్ష చేసి మరీ తెలుసుకున్నది. ఆకాశంలో తిరిగే గ్రహాలు మనుష్యులపై యేం ప్రభావాలను చూపిస్తాయ్? అది అంతా బూటకం—గుండె జబ్బే నిజం. ఇలా గుమస్తాగా పనిచేసి వన్నాళ్లో చేసి యేదో ఒక రోజున అనుకోకుండా, అతిగతి లేకుండా కళ్లుమూస్తా ననుకున్నాడు. విశాలకు కనబడకుండా వుండటానికి ప్రయత్నిస్తుంటే ఆమె మరింత కంగారుపడుతూ అతని యెదట పడటానికి కుతూహలంగా వస్తోంది. సూర్యం యీ వింత మార్పుకు ఆమె తట్టుకోలేక పోతోంది. ఎలా అతనితో మాటాడుదామన్నా వీలు చిక్కడం లేదు.

'ఏం అలావున్నారు మళ్లీ?' అన్నట్లు అనుకోకుండా ప్రత్యక్షమైన కళ్లు కన్నీటితో

నాలుగు మంచాలు

ప్రశ్నించాయ్. సూర్యం జబాబు అందివ్వకుండా తల త్రిప్పేసాడు. దానితో ఆమె హృదయం దిగజారింది. రెండురోజులవరకు యింటినించి బయటకు రాలేదు. ఈ మధ్య మామ్మకు మాటి మాటికి జ్వరం వస్తోంది. చివరకు ఒక రోజున అమ్మ చెప్పింది.

'మామ్మగారు వాళ్ల వూరు వెళ్లిపోతారట!

ఈ వార్త సూర్యం వినలేకపోయాడు. తనకు దెబ్బ మీద దెబ్బ తగుల్తోంది. విశాలను మనసునించి తుడిచిపెట్టాలని యెంత అనుకుంటున్నాడో. అంతగా ఆమెను ప్రతిష్ఠించుకుంటున్నాడు. ఆమె తన శరీరంలో పుట్టుమచ్చలా నిల్చిపోయింది. ఆ మచ్చను చెరపలేడు.

నిస్పృహతో రెండు రోజులు శలవు

ఎద బాధ

ఎవరికొరకీ బ్రతుకు
ఎందులకో ఈ తపసు
ఎన్నాళ్లు ఎన్నాళ్లు
ఎదద నిండుగ బాధ

ఎదురు తెన్నులు చూచి
ఎడద శుష్కించినను
ఎంతకీ రాదేల
ఎందులకో నారాజు

ఈ వ్యథిత హృదయాన
ఈ జ్వలిత సమరాన
ఈ బ్రతుకు నాకేల
ఈదులే నేనింక

తరగనీ వ్యథలతో
తనువు శుష్కించినను
తరలిరాడే రాజు
తరళమవదే మనసు

నమ్మినా నారాజు
నను మరచి రానపుడు
నగుబాటు నాకేల
నగుబాటు నాకేన

ఎవరికొరకీ బ్రతుకు
ఎవరి కొరకీ తపసు
ఎన్నాళ్లు ఎన్నాళ్లు
ఎడద నిండుగ బాధ

—కొసనం మహేశ్వరరావు

పెట్టేశాడు. ఎల్లుండే విశాల తనకు కరవవుతుంది. ఈ రెండురోజులే ఆమెను కళ్లారా చూడాలి. మళ్లీ జీవితంలో కనిపిస్తుందో లేదో! ఒకప్పుడు కనిపించినా ఆమె పిల్లల హడావిడిలో వుండి తనను పోల్చుకోలేదు. పోల్చుకున్నా తన భర్త యేమనుకుంటాడోనని పలుకరించదు. పలుకరించినా యీ అభిమానం వుండదు. అప్పటికి ఆమె గడచిన చరిత్ర మరచిపోతుంది. ఆమె వర్తమానంతో పెనుగులాడి భవిష్యత్తును గురించి ఆరాట పడుతుంది. తను బహుశః అలాంటి కలయికకు బ్రతికివుంటే ఒంటరిగా జీవచ్ఛవంలా వుంటాడు. విధితో జగడమాడి విధిలేక బ్రతికిన మనిషిగా వుంటాడు.

మామ్మ ఒకసారి కనిపించినప్పుడు దగ్గర కూర్చోబెట్టుకుని చెప్పింది. 'ఇంకెంతకాలం బ్రతకను బాబూ. ఇక్కడ మరివుండటం మంచిదికాదు. విశాలమేనమామ వున్నాడు. వాడు పేచీకోరేకానీ వాడు తప్పించి ఇంకెవ్వరూ దిక్కులేరు. ఆ వున్న కాస్త పొలం అమ్మి విశాలను ఒక యింటిదాన్ని చేసి హాయిగా కళ్లు మూస్తాను. మళ్లీ నిన్ను చూస్తానో లేదో సరిగ్గా ఒకసారి చూడనీ నాయనా' అంటూ దగ్గరగా వచ్చి తలంతా ఒకసారి తాకి నుదుటిమీద ముద్దు పెట్టుకుంది.

'నీమంచిచేత మీవంశానికే పేరు తెచ్చావు. గడించదాని బిడ్డవు. వచ్చి నీ కడుపునే పుట్టాను.'

సూర్యం కళ్లల్లో నీరు పేరుకున్నాయ్. ఈమె యిన్నాళ్లూ యీ కోరికను యెంత దాచిపెట్టింది. ఈమె పిచ్చివాడైనా ఒక కొడుకును కన్న యిల్లాలు. హంసలాంటి మనుమరాలను పొందింది. తను పెళ్లాం పిల్లలూ లేకుండా జీవితాంతం, యేకాంతంగా నడవబోయే పాంథుడినని తెలీదీమెకు! పోతే అంతకోర్కె యెందుకు?'

మీ మనుమరాలుండగా నా కడుపున యెందుకు పుట్టారు?

మామ్మ కాస్సేపు సాలోచనగా చూస్తూ 'మీదీ మాదీ ఒకేజాతి అయ్యుంటే నాకు సంశయం వుండేదికాదు. నీలాంటి మొగుడు విశాలకు ఒక పువ్వు హెచ్చు పూజిస్తేగానీ దొరకడు. దాని రాత యెలా వుందో? మీ యిద్దరూ ఒకటి కాలేదుకదా. మీ యిద్దరి

మధ్య నీ కడుపునే పుట్టడానికే నిర్ణయం చేసుకున్నాను.'

సూర్యం ఒకసారి, అప్రయత్నంగా విశాల వేపు చూసాడు. ఆమె వంటయింట్లో యేడుస్తున్నట్లుంది. అక్కడ వుండలేక 'వస్తాను మామ్మగారూ' అన్నాడు. ఆమె 'అమ్మా విశాలా యిలా రామ్మా' అంది. కాస్సేపటికి గానీ విశాల రాలేదు. తల దించుకుని నిల్చుంది.

'బాబునించి చదువు అబ్బింది నీకు. బాబు వయసులో చిన్న కానీ బుద్ధిలో బృహస్పతిలాంటివాడు. బాబు పాదాలకు మొక్కమ్మా. వేగం పెళ్లికావాలనిదీవిస్తాడు.'

విశాల సంశయించకుండా వంగి అతని పాదాలకు మొక్కడమే కాదు పట్టుకుని గట్టిగా నొక్కివేసింది. అలా వంగి పట్టుకునేటప్పుడే చల్లగా అతని పాదాలపై రెండు కన్నీటిబొట్లు రాలాయ్. ఆమె తరవాత ముఖం చూపించకుండా వంట యింట్లోకి వెళ్లిపోయింది.

సూర్యం అక్కడ వుండలేకపోయాడు. గబగబ బయటకు వెళ్లి రోడ్డుమీద పడ్డాడు. పిచ్చిగా జుత్తు పీక్కుంటూ యిటూ అటూ తిరిగాడు. ఎక్కడికో వెళ్లిపోవాలనీ యెందులోనైనా పడిపోవాలనీ మనసు మథనపడింది. ఏడ్చుకున్నాడు. ఒంటిగా కూర్చొని దేవుణ్ణి దూషించాడు. విశాలా నా విశాలా అంటూ చేతులతో ముఖం దాచుకుని వెక్కి వెక్కి యేడ్చాడు.

ఆరాత్రంతా సరిగ్గా నిద్రలేదు. రోజంతా యింట్లోనే కూర్చున్నాడు. ఆవేళ మధ్యాహ్నం తల్లికి ఆమె మొక్కుకున్న మొక్కు జ్ఞప్తికి తెచ్చాడు. సాయంత్రం పొరుగు మామ్మను తోడ్చుకుని వెంకటేశ్వర స్వామి ఆలయంకు వెళ్లింది. అంగటి తలుపులు చారవేసి రెండోగదిలో కూర్చుని విశాల వస్తుందని యెదురు చూసాడు. కాస్సేపయ్యాక పెరటకు వెళ్లాడు. అప్పుడే విశాల పెరటకు వచ్చింది. అతనివేపు ఒకసారి మెల్లగాచూసి తనవేపే వచ్చింది.సూర్యం గోడకు చారబడి నిల్చుని యెదురుగానున్న విశాల వేపు చూసాడు. ఆమె రాజపుత్ర రాజ్ఞీఠీవితో మెరసిపోతోంది. మోదుగ పూవురంగు జాకెట్టులో అశోకాలు విరబూసి దాగున్నా వాటి సౌరభం అతనికి మత్తెక్కించింది. అతని కళ్లు పూలకోసం జుమ్మని రొదచేసి మూగుతున్న తుమ్మెదలయ్యాయి. నీలిరంగు చీరకట్టుకున్న ఆమె ముఖం నీలి ఆకసంలోని చంద్రబింబంలా మెరుస్తోంది. వంకీలుగా కదలి ముఖంపై యెగురుతున్న జుత్తు చందమామలోని మచ్చల్లా వున్నాయ్. ఉండీ వుడిగీ తెల్ల మేఘాలు ఆ ముఖాన్ని కప్పుతున్నట్లు విచార రేఖలు ఆమె ముఖాన్ని కప్పుతున్నాయ్. ఆమె అందం అంతా పుణికి పుచ్చుకున్న పుత్తడి బొమ్మలా మౌనంగా నిల్చుంది. మోహంతో అతనిని మంత్రించి ముగ్ధుని చేసే శరీర సౌష్ఠవం. ఆమె సమ్మోహనంగా నున్న వసంతం. ఉన్న అందమంతా యీ నిముషంలోనే వుప్పొంగించిన దేవకాంతలా వుంది. ఆమె అవయవాలూ అవీ చూసి సూర్యం మనసు పట్టుతప్పింది. హృదయంలో సంతోషం ప్రవాహంగా ముంచుకు వచ్చింది.

"విశాలా......." అన్నాడు.

ఆమెచూపు మెరసిన మెరుపై చీకటిగా నున్న అతని మనః ఫలకాన్ని వెలిగించింది. అతనికళ్ల వేడుక గుండెలోని శోకం భరించకుండా బయటకు ప్రవహించగానే మాయమైపోయింది. తను తొందరపడి విశాలనేమి చేసినా కలకాలం బాధపడ్తానన్న భావన చిన్నమర్రి విత్తనంలా మనసులో రాలి అది మొక్కయ్యి, కొమ్మలూ, వూడలూ పెరిగి మహా వృక్షమైంది. అతని దైన్యం చూసిన విశాల మరికాస్త దగ్గరగా జరిగి "నన్ను మీ వాగ్దానం తీసుకోకుండా వెళిపోమంటారా?"

సూర్యం జవాబు చెప్పలేదు. మనస్సంతా హోరెత్తిపోయింది. పుష్పించిన పూలవాసనలతో మన్మథుడు విసరిన పూలబాణంలా తనవేపు వచ్చి ఆమె తన మెడలో పూలహారంలా పడిపోయింది. సూర్యం గుండెమీద మీద తలవాల్చి అతనిని గట్టిగా కౌగలించుకుంటూ "నేనే మాటాడాలి— నేనే బయట పడాలి. మీ కెందుకింత పిరికి?" కన్నీటితో నిష్ఠూరాలాడింది.


"నేను వుత్త పిరికివాణ్ణి—విశాలా! ఉత్తి పిరికివాణ్ణి... నన్ను క్షమించు .... విశాలా క్షమించు" రాలే కన్నీటిని తుడుచుకునే లేదు. ఆమె ఒకసారి తలెత్తి,

"అన్నివిధాలా నేను అదృష్టం లేని దానను. మిమ్మల్ని పొంద గలిగితే దురదృష్టం నంతా మరచిపోతాననుకున్నాను. మీకు న్యాయం అనుకున్నది చెయ్యండి."

"నన్ను మరచిపో విశాలా" సూర్యం ముఖం త్రిప్పేసాడు. ఈ మాటలు అంటూనే అతని గుండెజబ్బు హెచ్చిపోయినట్లు బాధ పడ్డాడు. ఇంకా తనెలా బ్రతికి వున్నానని ఆశ్చర్యపోయాడు. ఆమె అతన్ని అంటకుండా నిల్చుంది. ఒకసారి అతని కన్నీరు ఆమెచీర కొంగుతో తుడిచి

"నేను బ్రతికినంతకాలం మీ కన్నీరు తుడవగలననుకున్నాను. పోనీ ఈ ఒక్కసారి మీ కన్నీరు తుడిచిన దృశ్యాన్ని కలకాలం తల్చుకునే హక్కునూ నా కివ్వండి."

నా మంగళ సూత్రం అవుపించడం లేదంటోంది ?!



"హాఁ!" అన్నట్లు అతను తల వూపాడు. విశాల వెళ్ళిపోయినా గోడకు బల్లిలా సూర్యం అంటుకుపోయాడు. కాస్సేపయ్యాక గోడ

నాలుగుమంచాలు

మీదనించి బల్లిజారినట్లు క్రింద పడ్డాడు.

*　　*　　*

విశాల వెళ్ళిపోతూ వెరగని ముద్రను మనసులో నాటి వెళిపోయింది. ఆ కడపటి కలయిక రోజంతా మనసులో తిరిగి మనిషి ఆవేదనతో అట్టుడికి పోయేవాడు. ఆమె వలపును తృణీకరించే ధైర్యం తనకెలా వచ్చిందని విస్తుపోయాడు. గోడకి జరిగిన అన్యాయం మళ్ళీ మళ్ళీ తలచుకోకుండా చేసింది విశాల. విశాల నేత్రాలలోని జాలి, వలపూ కుమ్మరించే చూపులు మళ్ళీ చూడాలంటే వీలుపడదు. తను సంతోషానికి నోచుకోలేనట్లు, జీవితమంతా ఆరాటమే య్యైనట్లు బాధపడ్డాడు. అప్పుడప్పుడు తన కష్టాల మయమైన జీవితాన్ని తలచుకుని వికారంగా తనలో తానే నవ్వుకునేవాడు. తన్ను తను యేవగించుకోవటం వల్లన ఆ నవ్వు ప్రజ్వరిల్లి హృదయాన్ని వక్కలు చెయ్యగలిగే బాణాల్లా గ్రుచ్చుకునేది. ధర్మంగా నడిచినంత మాత్రాన దరిద్రుడు వదలడు, కష్టాలు దూరం కావు. ధర్మం తృప్తికోసం ఆచరించాలి కాని సుఖం కోసంకాదు. తృప్తితో సుఖం పొందుకునే వాళ్ళు కోటికి ఒక్కరుంటారు. సూర్యం దిగజారిన ఆలోచనలతో దిగజారిపోయాడు. అతడి ధైన్యం చూసి స్నేహపూర్వగా పలుకరించే పలుకుల్లో గాఢమైన అర్థాలను చొప్పింపగలిగే జవ్వని, ఆ అర్థాలతోపాటు అమృతం ఒలుకుతూ పరిచే వలపు, ప్రణయం కులుకుతూ చూపులను ప్రసరించే ప్రేయసి— ఆ విశాల తనకు యోజనాల దూరంలో తనలానే సతమతమవుతూ వుంటుందన్నతలపు సూర్యాన్ని కంపపరచేది.

ఎండలు మండిపోతే, రోజూల తరబడి ముసురు పెడితే యెంత చిరాకుగా వుంటుందో జీవితం నిత్యం వడలని నిరాశతో, దీనత్వంతో అంత చిరాకును సూర్యంకు కలిగించింది. పొరుగున యింకో కుటుంబం దిగింది. వాళ్ళు పన్ను ముట్టకు నా పాప కాకి అన్న రకం. ఆరు నెలలైనా రెండు కుటుంబాలకు పొత్తు కుదర్లేదు. మామ్మ, విశాల వాళ్ళ యింటో ఒకరైనట్లు మెసిలే వారు. మిత్రులు, యిరుగు పొరుగు వాళ్ళ, చుట్టాలు సన్నిహితంగా లేకపోతే యేదో వెలితిగా వుంటుంది. ఇదువరకు పొరుగు వాళ్ళతో నున్న సౌహార్దమైన సంబంధాలు సరిపోల్చుకోవటంతోనే సరిపోయేది.

(ఇంకా ఉంది)

పిల్లలు—ఆరోగ్యము

ఆహారంలో ఎక్కువ తక్కువలవల్ల నష్టాలు

తక్కువ ఆహారం ఇవ్వడం వల్ల పిల్లలు చిరాకుగా ఎప్పుడూ ఏడుస్తూ ఉంటారు. బరువు ఉండవలసిన దానికంటే తక్కువ ఉంటారు. మలబద్ధము, నిద్రలేమి కలుగుతాయి. చర్మం ఎండి ముడతలు పడుతుంది. ఈ లక్షణాలు కలిగినప్పుడు సరైన ఆహారం యివ్వడం, కాల్షియం, విటమినులు గల మందులని యివ్వడం, తల్లికి చిన్నపిల్లల ఆహార విధానాలని గురించి చెప్పడం అవసరం.

ఎక్కువ ఆహారం యివ్వడం వల్ల పిల్లలకి వాంతులు, విరోచనాలు, కడుపు ఉబ్బరము మొదలైన లక్షణాలు కనిపిస్తాయి. వీటిని సరియైన పద్ధతిలో ఆహారం యివ్వడం ద్వారా సరిదిద్దవచ్చు.

వాంతులు :— కొంతమంది పిల్లలు పాలు తాగిన వెంటనే వాంతి చేసుకుంటూ ఉంటారు. మొదటి ఆరు నెలలలో యిది స్వాభావికంగా ఉంటుంది. పాలు పట్టగానే తల్లి తన భుజం మీద బిడ్డని పడుకోబెట్టుకొని వీపు మీద నిమురడం ద్వారా సాధారణంగా పిల్లలు పాలు కొద్దికొద్దిగా కక్కడాన్ని నివారించవచ్చు. పాలు తాగి త్రేణుపు వచ్చిన తర్వాత పిల్లలని ఒక పక్కకి పడుకోబెట్టాలి. తలకింద కొద్దిగా ఎత్తు పెట్టాలి. వాంతులు ఎక్కువగా అవుతుంటే వెంటనే డాక్టర్ దగ్గరికి తీసుకువెళ్ళాలి.

విరోచనములు :— తల్లి పాలు తాగే బిడ్డ విరోచనం పసుపు పచ్చగా, వాసన లేకుండా, పలచగా ఉంటుంది. ఆవు పాలు లేక డబ్బా పాలు తాగే పిల్లల మలము తెల్లగా, గట్టిగా ఉంటుంది. ఎక్కువగా తల్లి పాలు తాగే బిడ్డకి విరోచనాలు తక్కువగా అవుతాయి. కృత్రిమాహారం యిచ్చే పిల్లలకి విరోచనాలు ఎక్కువగా అవుతాయి. ఆహారం ఎక్కువ అయినా కూడా అవుతూ ఉంటాయి. మామూలుగా విరోచనాలవుతుంటే కాచి చల్లార్చిన నీళ్ళని గానీ, గ్లూకోజు నీటిని గానీ ఎలక్ట్రొలైట్ నీళ్ళని గానీ పడితే తగ్గిపోతాయి. అప్పటికీ తగ్గకపోతే, ఎక్కువగా విరోచనాలవుతుంటే వెంటనే డాక్టర్ సలహా పొందాలి.

మలబద్ధము :— తల్లి పాలు తాగే పిల్లలకి ఇది రానేరాదు. డబ్బా పాలు పట్టే పిల్లలకి మాత్రం తరచు యిది కలుగుతూ ఉంటుంది. ద్రవపదార్థాలని కొద్దిగా యివ్వడం, కొవ్వు పదార్థాలని అధికంగా యివ్వడంవల్ల ఈ మలబద్ధం ఏర్పడుతుంటుంది. ఈ కారణాలు కాకుండా ఆసన ద్వారము లేక పురుష నాళము సన్నగా ఉండటంవల్ల కూడా మలబద్ధము రావడానికి అవకాశం ఉంది.

మామూలు మలబద్ధాన్ని ద్రవపదార్థాలు ఎక్కువగా యివ్వడం వల్ల పసిపిల్లలకి, పళ్ళు, ఆకుకూరలు పెట్టడం ద్వారా కొంచెం పెద్దవారైన పిల్లలకి నివారించవచ్చు. మిల్క్ ఆఫ్ మెగ్నీషియా లాంటి వాటిని తప్పనిసరైతే తప్ప వాడకూడదు.

కడుపునెప్పి :— కొందరు పిల్లలకి ఉండి ఉండి కడుపునొప్పి వస్తూ ఉంటుంది. ఇలా వచ్చినప్పుడు వారు హఠాత్తుగా విడువకుండా ఏడుస్తారు. కడుపు ఉబ్బరం చేస్తుంది. ఒక్కొక్కసారి ఈ నెప్పి కొన్నిగంటలు కూడా ఉంటుంది. బాగా ఎక్కువగా ఉంటే పిల్లలు కాళ్ళు పొట్ట మీద పెట్టుకుని ఏడుస్తారు. బాధతో ముఖం ఎర్రబడుతుంది. చేతులు, కాళ్ళు చల్లపడటం జరుగుతుంది. ఈ పరిస్థితి విరోచనం అవడంవల్ల తగ్గుతుంది. ఆహారం అరగకపోవడంవల్ల కడుపులో పురుగులు ఉండటంవల్ల గానీ కడుపునెప్పి రావచ్చు. లేక ఎక్కువ ఆహారం వల్ల, ఆహారంలో పిండిపదార్థం ఎక్కువగా వుండటం వల్ల కూడా వస్తుంది. ఇలా వచ్చినప్పుడు బిడ్డని భుజం మీద బోర్లా పడుకోబెట్టటం, పొట్టకి ఆముదం రాచి వెచ్చ చేయడం వల్ల తగ్గుతుంది. మరీ ఎక్కువగా ఉంటే వైద్య సహాయం పొందాలి.

—డాక్టర్ కె. వెంకటేశ్వరరావు.



చుట్టాలం పట్టింపులెన్నాళ్లు?

—కె. రామలక్ష్మి—

స్నేహితులని మనం ఎన్నుకుంటాం.

చుట్టాలు వచ్చి మనమీద పడతారు. అదీ స్నేహితులకీ చుట్టాలకీ తేడా. ప్రపంచంలో సగం గొడవలు చుట్టాల పట్టింపులవల్ల తలెత్తేనంటే అతిశయోక్తి కాదేమో. సంబంధ బాంధవ్యాలు సవ్యంగా లేని చుట్టరికం అంత మెడలో నెప్పి యింకోటి ఉండదు. కాని ఇలా ఎందుకు జరుగుతుంది? సర్వసాధారణంగా ఆలోచించకుండా అనేసే ఓ చిన్నమాట. ఓ చిన్నచేత—చాలు ముఖాలు చాటేసుకుందుకు. ఇదే చిలికి చిలికి గాలివానగా మారి ఆ యింటికాకి యీయింటిమీద వాలనంత పట్టింపులకు తయారవుతుంది. ఆదరాభిమానాలు, ప్రేమానురాగాలు సుఖశాంతులు యిచ్చిపుచ్చుకోవలసిన వారి మధ్య దాటలేని వంతెన ఏర్పడిపోతుంది. మాటలేని నిశ్శబ్దం ఆవరించుకుంటుంది. చుట్టాలు మన ఎన్నికమీద రారు. వారుంటారు. ఒక్కొక్కప్పుడు ఒకే కుటుంబంలోని సభ్యుల మధ్యనే—అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ళు, అత్తకోడళ్ళు — వారి మధ్యనే - సాఫీ అయిన పద్ధతి లోపిస్తుంది,

అయితే—మన చుట్టాలమధ్య, వారి ప్రవర్తనలో, పద్ధతులలో — ఎంతేనా భేదాలు ఉన్నా, వారందరినీ బంధించే బంధుత్వమనే ఒకదారం వుంటూ వుంటుందికదా—దాన్ని తెగతెంపులు చేస్తే ఏమవుతుంది? ప్రతి ఒక్కరికీ అంతంత మేరకు మనఃక్లేశం, అశాంతే కాని వేరేం లేదు.

తండ్రితో పడక తెగతెంపులు చేసుకు పోయేపిల్లలు, తల్లితో పడక భార్యలని వదిలేసే భర్తలు, అక్కచెల్లెళ్ల పొడ గిట్టని ఒదినెలూ — చాలారకాలుంటారు... వీరందరి మధ్యా బాంధవ్య బంధాలు సజావుగా లేకపోయినా—సరిచేసుకుందామనే కనీసపు ఉద్దేశ్యమేనా ఉంటే — మంచి మాట ఫలించవచ్చు.

సర్వసాధారణంగా కోడలిరాక అల్లుడిరాక, కుటుంబంలో కొంచెం సంచలనం తెస్తూయుంటాయి. తనకి నచ్చినపిల్లని చేసుకున్నాడని, ఓ తండ్రి కొడుకుని వెళ్లిపొమ్మన్నాడు. ముఖం చూడనన్నాడు. కాని కాలం అంతా ఒక్కలాగే ఉండదుకదా. మనవడు పుట్టాడు. కొడుకే తండ్రిని పిలిచి చెప్పాడు. మరి అంత కాఠిన్యం వహించని ముసలాయన హృదయం మనవడిని చూడ్డం కోసం తహతహ లాడింది. అలా తిరిగి ఓ మూడేళ్లలో తండ్రీ కొడుకులు కలిసిపోడమేకాదు, అత్తా కోడళ్ళు కూడా స్నేహితులయ్యారు. చేయి కలపడానికి ముందుకే వద్దామన్న సదుద్దేశ్యంవుంటే—స్నేహానికి వంతెన కట్టడమేమంత క్లిష్టతరం కాదు.

ఒకే కుటుంబంలో—మనుషులను మార్చగల మనుకోడం భ్రమ. మన ప్రభావం కిందికి తేకలం అనుకోవడం పిచ్చి. కొంతంత ఓర్పూ, సహనం కావలసి వుంటుంది. కుటుంబం హాయిగా సరదాగా వుండాలంటే— సాధ్యమైనంతవరకు వాటిని ప్రదర్శించడమే మంచిది.

ఈ కాలంలో అయితే సోదర సోదరీమణుల మధ్యనే ఎక్కడలేని ఘర్షణా వస్తుంది. ఒకరిమీద ఒకరికి చిన్నచిన్న అసూయలు, అపోహలు వస్తూనే వుంటాయి. ముగ్గురు పిల్లలుంటే—మూడు తత్వాలున్నట్టేకదా. వాటిమధ్య ఘర్షణ తప్పదు. కాని కొట్లాడి కొట్లాడుకునే టప్పుడు—వారు ఆలోచించుకోవాలి—ఎవరింట్లోనైనా ఒంటరి బిడ్డగా పుట్టివుంటే—కష్టంలో, సుఖంలో, పంచుకుందుకు, ఆదరణకోసం స్నేహంకోసం ఆధారపడ్డానికి తోడుగా ఎవరూ లేకపోతే ఎలా వుంటుందని ఆలోచించాలి. 'మా అన్నకీ నాకూ మాటల్లేవు' అని చెప్పుకుంటే ఎలావుంది? సిల్లీగాలేదా? మన తరానికి బాగుంటే బాగుండచ్చు. కాని మన తరువాతి తరం సంగతి ఆలోచించండి—తోడపుట్టినవారి పిల్లలని పాపలని పోల్చుకోలేని దుస్థితిలో పెరుగుతారు!

ఈ కుటుంబ కలహాలు అంత తీవ్రంగా రావడానికి కారణం—అతి అభిమానమే కావచ్చు. ఒకరిపై ఒకరికి అంతరాంతరాలలో ప్రేమాభిమానాలు గట్టిగా వుండబట్టే దెబ్బలాట కూడా గట్టిగా వుంటుంది. అదే లేకపోతే—అసలిలా దెబ్బలాడే అవసరం ఏమిటి? పట్టించుకోకుండా వూరుకుంటాం, అంతేకదా! అభిమానాలు గట్టిగా వుండబట్టే—పట్టింపులూ బలంగానే ఉంటాయి.

కాని ఎంతెంతటి పరిస్థితులైనా కాలక్రమాన అనామకం అయిపోతాయి. అందుకే కావలసినదల్లా తొలి అడుగు ఎవరో ఒకరు ముందుకి వెయ్యడమే. తెగిన బంధాలకి తొలిలింకు ఏర్పరిస్తే అవి మరీ బలప్రదంగా అభివృద్ధి చెందుతాయి. అటువంటి తొలిలింకు వేయడానికి, పండుగలూ పబ్బాలూ, శుభకార్యాలకు మించిన మంచితరుణం వుండదు.



కమలకి పెళ్లివారు వచ్చారు. పెళ్లికొడుకు ఇంజనీరు. ఆరొందలు జీతం. కుటుంబం, మంచి చెడ్డా అన్నీ బాగానే వున్నాయి. పెళ్లికొడుక్కి కమల నచ్చింది. అంతవరకు అన్నీ బాగానే వున్నాయి.

కాని...పెళ్లివారు కట్నం ఎనిమిదివేలు, లాంఛనాలు మరో రెండువేలు కావాలని రాయగానే సూర్యనారాయణగారి గుండె గుభేలుమంది.

కట్నం పదివేలు, ఎంత హీనపక్షంచూసుకున్నా పెళ్లిఖర్చు మరో అయిదారువేలు మొత్తం పదిహేను వేలు!! ఎక్కడనించి తేవడం?

నీళ్లుకారి పోయారు ఉత్తరం చదివి ఆయన.

"మరి యీసంబంధం మనకి లాభంలేదే. పదిహేనువేలు ఎక్కడనించి తేను, నాతాహతుకి మించినదైనా ఏ ఐదారు వేలో కట్నం యిచ్చి చేద్దామనుకున్నాను, పిల్ల సుఖపడుతుందనుకున్నాను.... కాని వీళ్లు మరీ యింతలా తాడిచెట్టెక్కి కూర్చుంటారనుకోలేదు.." నిస్పృహగా భార్యతో అన్నారాయన.

"ఏమిటండీ అంతలా అధైర్యపడతారు యివాళ యీచేత్తో యిస్తే రేపాచేత్తో కొడుక్కి పుచ్చుకోరా ఏమిటి... ప్రస్తుతం ఏ అప్పో సప్పో చేస్తే....మళ్లీ ఏడాదికి రామానికి పెళ్లిచేసి ఆవచ్చిన కట్నం అప్పు క్రింద చెల్లగట్టచ్చు" జానకమ్మ మహా నమ్మకంగా, మహాధైర్యంగా అంది.

ఆడదానికున్నపాటి తెగువ, ధైర్యం సూర్యనారాయణగారికి లేక ఆఉద్దేశాన్ని అంతలా ఆమోదించలేక పోయారు. "బాగుందే' ఎప్పుడో వాడికి కట్నం వస్తుందని ముందు యింత డబ్బు అప్పుచేసి పెళ్లిచెయ్యనా... యింతకీ వాడికి కట్నం వస్తుందని నమ్మకం ఏమిటి?" సందిగ్ధంగా అన్నారు.

"బాగుంది మీ అనుమానం, మగాడన్న వాడికి నాలుగైదువేలు కట్నంయిస్తున్నారు. మనవాడికేమండి, రేపో మాపో డాక్టరవుతాడు కళ్లకద్దుకుని యిరవై వేలన్నా యిస్తారు.." గర్వంగా అంది ఆవిడ.

"ఏమోసుమా పోనీ ఇదొక్కర్తే పిల్లగనకా అప్పోసప్పో చేసి చేయడానికి, మరొకర్తివుంది, చదువుకి మరోడువున్నాడు ఒక్కర్తికే యింత ఖర్చుపెట్టడం......"

"అబ్బ, అన్నింటికి అంత బెంగపడ్డారేమిటి...మరొకర్తివుంటే మరోడుమాత్రం

లేదా ఏమిటి.. వాడికి వచ్చిన కట్నం దానికి సరిపోతుంది. మీరిలా ఆలోచిస్తూ కూర్చుని సంబంధం కాస్తా చేయిజారి పోనీకండి.... అన్నీ కుదిరాయి, మంచి సంబంధం......"

"ఇంత డబ్బు అప్పు ఎక్కడనించి తేవడం, ప్రావిడెంటుఫండ్‌లోంచి, మారేజి లోను నించి కొంత తీసుకుంటాననుకో. అయినా యింకా పదిహేను వేలవదు అదంతా కలిపినా..." సందిగ్ధంగా అన్నా డాయన.

"ఎక్కడో అక్కడ డబ్బు అప్పుపుట్టదా ఏమిటి, అన్నింటికీ నాన్చుడే మీకు..' విసురుకుంటూ అంది జానకమ్మ.

వెనకాముందాడుతున్న సూర్యనారాయణ గార్ని పోరి పోరి అప్పు చేయడానికి అఖరికి వప్పించింది ఆవిడ.

తల్లితండ్రుల సంభాషణ అంతా వింటున్న రామం ఏదో చెప్పాలనుకుని ఆరాటపడ్డాడు కాని, చెప్పలేక పోయాడు. అతనికళ్ళ ముందు రాధ కన్పించింది. తర్వాత స్కూలు మేష్టరు గిరీ చేస్తున్నరాధ తండ్రి కనిపించాడు.. ఆతర్వాత తల్లితండ్రులుతననించి ఆశించే పదిహేనువేలరూపాయలు అతని కళ్ళముందు కదలాడాయి.....ఎంత ప్రయత్నించినా ఆరోజు తను చెప్పాలనుకున్నది చెప్పలేక పోయాడు రామం.

* *

సూర్యనారాయణగారు తన తాహతుకి మించినదైనా, ..అనుకున్న దానికంటె మరో వెయ్యి పదిహేను వందలు ఖర్చయినా కూతురి పెళ్ళి నిర్విఘ్నంగా జరిపించేశారు. కొడుకు పెళ్ళికి వచ్చే డబ్బుమీద ఆయనకు చాలా నమ్మకం వుండడంవల్ల జరిగిన ఖర్చుకి అంత బాధపడలేదు. ఆడబ్బు యీ అప్పు చెల్లగట్టడానికి సరిపోతుంది. మరో పిల్ల పెళ్ళికి మరో పదేళ్ళలోపల తొందర లేదు. ఈలోగా కాలుచెయ్యి కూడదీసుకోవచ్చు. భార్య చెప్పినట్టు మరో కొడుకు వుండనే వున్నాడు.. ఆయన నిబ్బరం అది!

సూర్యనారాయణగారు రెండొందల జీతంతో చేరి ప్రస్తుతం ఏదో కంపెనీలో ఆరొందల జీతం తెచ్చుకుంటున్నారు. పిల్లలు నలుగురే కావడం వల్ల ఏదో పెద్దగా కాకపోయినా దేనికి లోటు లేకుండా క్లుప్తంగా సంసారం సాగిస్తూ వున్నాళ్ళు. జీతం రాళ్ళే ఆధారం అయినా వున్న వూళ్ళో చదవడం, స్వతహాగా రామం తెలివితేటలు గలవాడడంవల్ల స్కాలర్‌షిప్పులతోనే అతని చదువు అంతా అయింది. అంచేతే కొడుక్కి మెడిసన్ చెప్పించ గలిగాడాయన. కూతురికి యీరోజుల ప్రకారం బి.ఏ. చెప్పించారు. యీకరువు రోజుల్లో వచ్చే జీతం నిత్యావసరాలకి మాత్రం సరిపోయే కాలంలో కట్నాలు కానుకలు యిచ్చే పాటి డబ్బు ఆయనకి లేకపోయినా కొడుకు మెడిసన్ డిగ్రీ చూసుకుని కూతురిమీద నిబ్బరంగా పదిహేనువేలు ఖర్చు చేయగలిగాడాయన.

రామం చదువయింది. సంబంధాలు బాగానే వస్తున్నాయి! ప్రస్తుతం సూర్యనారాయణ దంపతుల దృష్టి అంతా కొడుకు తేబోయే కట్నం మీదే కేంద్రీకృతమయింది.

* *

ఆనాడు చెప్పలేకపోయిన సంగతి మరో ఏడాదికి ఉద్యోగస్థుడు కాంగానే చెప్పక తప్పలేదు రామానికి.

చెప్పింతర్వాత కొన్ని క్షణాలు ఆయింట్లో భయంకర నిశబ్దం తాండవించింది. రాబోయే ప్రళయాన్ని ఎదుర్కొనడానికి సిద్ధంగానే గదిలో కూర్చుని ఎదురు చూస్తున్నాడు రామం.

కొడుకు చెప్పిన మాట విన్నాక నోట మాటలేకుండా కొన్ని క్షణాలు భార్యభర్తలిద్దరూ అలా వుండి పోయారు. ఆ ఆశ్చర్యంనించి తేరుకున్నాక సూర్యనారాయణ గారు నిప్పులు చెరిగే కళ్ళతో కొడుకు గదివంక చూశారు. ఆయన కోపం కాసేపటికి ఎదురుగావున్న భార్య మీదకి తిరిగింది. తీక్షణంగా జానకమ్మ వంక చూశారు.

"ఏం అలా బెల్లంకొట్టిన రాయిలా కూర్చున్నావు. మాట్లాడవేం....'విన్నావుగా నీకొడుకు నిర్వాకం, చూశావా నీకొడుకు ప్రయోజకత్వం... ఆరోజు నాకొడుకున్నాడు, మాటలు తెస్తాడని మురిసావు.. కొడుకున్నాడు మనకేమిటని మహా గర్వంగా కబుర్లు చెప్పావు. పదహేనువేలు అప్పు చెయించావు ఆకొడుకుని చూసుకుని... యిప్పుడు ఆకొడుకు దమ్మిడి తేననిచెప్తూంటే నోరు మూసుకుని కూర్చున్నావేం!" కోపంగా అరిచాడాయన.

"బాగుంది, నేనేం చేస్తాను. వాడిలా చేస్తాడని నేననుకున్నానా ' హీనస్వరంతో అంది జానకమ్మ.

"అవును ఎందుకనుకుంటావు! కొడుకున్నాడు ఉద్ధరిస్తాడు. వూరేగిస్తాడని మురిసావు... నీవు నమ్మావు...నన్ను ముంచావు. నేనే గాడిదని. కాకపోతే యీ రోజుల్లో కొడుకులు తండ్రులని ఆదుకుంటారని ఆశించడం ఏమిటి? ఆదుకోవాల్సిన అవసరం వాళ్ళకి ఏమిటి? తల్లితండ్రుల కష్టనిష్ఠూరాలు వాళ్ళకెందుకు?... ఎన్ని నమ్మి...నిన్ను నమ్మి..." కోపంతో మరి ఆయన నోటమాట పైకి రాలేదు. .

"బాగుంది, నామీద ఎగురుతారేమిటి? కూతురికి మంచి సంబంధం చేయాలని మీకుమాత్రం లేదా ఏమిటి? కట్నాలు పొయ్యందే కాస్తో కూస్తో మంచి సంబంధాలు ఎలా వస్తాయి? సరే, కొడుకున్నాడు, వాడి పెళ్ళికి కట్నం రాదా అని అనుకున్నాం.. యిప్పుడు తప్పు నాదన్నట్టు మాట్లాడతారేం....' జానకమ్మ తీక్షణంగా అంది.

"తప్పు నీదీకాదు, వాడిదీ కాదు...నాది తప్పు! వాడూ బాగానే వుంటాడు..నీవూ బాగానే వుంటావు.. ఎటొచ్చి అప్పుచేసిన వాడిని నేను కదూ తీర్చాలి.... ఏంపెట్టి తీరుస్తాను.. నా శ్రాద్ధం పెట్టి..."

"బాగున్నాయి మాటలు,.. వాణ్ని పిలిచి గట్టిగా నాలుగూ దులిపి అడగలేరా నామీద ఎందుకు యీ చాటకాని చిందులు"

"ఏమిటే అడిగేది.. చిన్నవాడా ఏతకవాడా? పాతికేళ్ళవాడు.... ఇంట్లో జరుగుతున్నవి అమాత్రం తెలియకుండా వున్నాడా ఏమిటి? అన్నం తినడంలేదా? అమాత్రం బుద్ధి జ్ఞానం లేకుండా వున్నాడా .... మనిషయిన వాడికి యింకా ఏం విడమర్చి చెప్పాలి..."

గదిలోంచి వింటున్న రామానికి ఆవేశం వచ్చేసింది. చర చర గదిలోంచి వచ్చాడు.

"మీరు ఏమన్నా అడగదల్చుకుంటే సూటిగా అడగండి, జవాబు చెపుతాను..ఈ డొంక తిరుగుడు నాకు నచ్చదు... నేనేదో కాని పని చేసినట్టు, ఏ ఖూనీనో చేసినట్టు యిందాకటనించి మాట్లాడుతున్నారు. నేనన్న దానిలో తప్పేంవుంది?" తీక్షణంగా అడిగాడు.

"ఏమిటోయ్ చెప్పేది? నీ చెల్లెలిపెళ్ళి

విలా చేసినా నీకు మళ్లీ యిప్పుడు మరోసారి విడమర్చి చెప్పాలా ఏమిటి'' సూర్యనారాయణగారూ కోపంగానే అన్నారు కొడుకువంక చూస్తూ.

''మీరు అప్పుచేసేముందు నన్నడిగి, నేను తీరుస్తానని మాటిచ్చాక చేసారా? మీకూతురిపెళ్లికి కావాలని అప్పుచేసు కున్నారు... దానికి యిప్పుడు నన్ననడం ఏమిటి? యిందులో నానేరం ఏమిటి?'' తీవ్రంగానే అన్నాడు రామం.

''విన్నావుటే..విన్నావుటే..నా కూతురుట నా కూతురే కాని నీ చెల్లెలు కాదన్నమాట! నీకూతురిపెళ్లి చేసుకున్నావు, నేనెందుకు అడబ్బు తీర్చాలంటున్నావు...మా భాగా బుద్ధి చెప్పావు నాయనా, చెంపదెబ్బ కొట్టినట్టు చెప్పావు. నిజం చెప్పావు, కొడుక్కీ తండ్రి బరువు బాధ్యతలలో పాలుపంచు కోవాల్సిన అవసరం ఏం లేదని బాగా చెప్పావు... నిజమే నా కూతురికి పెళ్లిచేశాను అడబ్బు తీర్చుకోడం నాపని...ఇంక నీనించి ఏం ఆశించినా నేనో వెధవతో సమానం యిదే చెప్తున్నాను...'' సూర్యనారాయణ గారు కోపంగా, పౌరుషంగా అన్నారు.

''మీరనవసరంగా అపోహ పడుతున్నారు. నేనన్నదల్లా కట్నం తీసుకోనన్నాను.. రాధని పెళ్లాడుతానన్నాను..అంతేగాని నేను ఆర్థి కంగా మిమ్మల్ని ఆదుకోనని అనలేదు, కొడుకుగా నాబాధ్యతల్ని విస్మరిస్తానని అనలేదు....కట్నం ఇచ్చి ఆడపిల్ల పెళ్లి చేసి మీరు యింత అవస్థ పడుతూ కూడా మళ్లీ మరో ఆడపిల్లనించి కట్నం ఎలా ఆశిస్తున్నారో నాకు అర్థంకావడం లేదు... నా పాయింటు అర్థం చేసికోకుండా అనవసరంగా........''

''ఏమిటోయి అర్థం చేసికోడం...మనం యిచ్చాంగనకనే.. తీసుకోడం. . కూతుళ్లకి కట్నాలు యిస్తేగాని పెళ్లికానప్పుడు, కొడుకులనించి తీసుకోడం తప్పా? ఆదర్శాలు పుచ్చుకునేటప్పుడే గాని, ఇచ్చేటప్పుడు మాాలకి పోతున్నాయి.....''

''యీయడం మీతప్పు...ఇలా వేలుపెట్టి, అల్లుడిని కొనుక్కోడం,...ఆడబ్బు కొడుకుల నించి రాబట్టాలనుకోడం,..హు..ఈదేశం బాగుపడమంటే ఎందుకు పడుతుంది?..'' వ్యంగ్యంగా అన్నాడు రామం.

''కట్నాలు యీయక ఏంచేస్తాం?.. అందరూ తమలాంటి ఆదర్శ మూర్తులే వుండరు కనక డబ్బు పోయ్యాల్సివస్తోంది, పొయ్యందే మొగుడు దొరకడు కనక..' కోపంగా అన్నారు సూర్యనారాయణగారు.

''యిలా ఈయడం మీలాంటి తల్లి దండ్రులు నేర్పిందే,.. ఏం కమలకి కాలొం కరా, కన్నొంకరా, డబ్బిచ్చి మొగుడ్ని కొను క్కోడానికి?.. మీలాంటి తల్లితండ్రు లందరూ ఒకమాటమీద నిలబడి కట్నాలు యీయం అని గట్టిగా నిశ్చయించుకుంటే పుచ్చుకునేవాళ్లెలా పుచ్చుకుంటారు? దేశంలో మగవాళ్లందరూ ఎన్నేళ్లు పెళ్లిమానేసి కూర్చుంటారు.? ఎవరూ యీయకపోతే తమ మొగపిల్లలకి పెళ్లి చేయకుండా వదిలేయరుగా తల్లిదండ్రులు, అలా ఒక నిర్ణయం పిల్లల తల్లితండ్రులు ఎందుకు చేసుకోకూడదు....?

''ఆ..ఆ..ఈకబుర్లు చెప్పేందుకు మహా బాగుంటాయి... ఆచరణలో ఎవరూ పెట్టరు. పెద్ద ఆదర్శాలు, ఆశయాలు నూటికి కోటికి నీలాంటి వాడొకడు వస్తే సరి పోదు.....''

''ఒరేయ్ ..పెద్ద కబుర్లు చాలుకాని.. పెద్దవాళ్లమాట విను, నీ వొకడివి పుచ్చుకో నంతమాత్రాన యీ గొడవలు తీరేవికాదు కాని... నామాటవిని అనవసరంగా గొడవలు పెట్టకు.. నిక్షేపంలా అందరూ ఇరవయ్యేసి వేలు తీసుకుంటుంటే నీకేం ఖర్మరా యిది. ఎవరిదాకనో ఎందుకు, మీ బావ చదువు కున్నవాడు, అతను తీసుకోలేదూ...'' జానకమ్మ కొడుక్కి నచ్చచెప్తూ అంది.

''బావలా నేనమ్ముడు పోలేను..అతని బుద్ధి గడ్డి తింటే నాది తినాలనిలేదు.'' తిరస్కారంగా అన్నాడు రామం.

పురిటికి వున్న కమల అంతా వింటూ అక్కడే వుంది. మొగుడ్ని అనేసరికి కమ లకి చర్రుమని కోపం వచ్చేసింది''మహా బుద్ధి వున్నవాడివి నీవొక్కడివి బయలు దేరావులే.. ఇష్టం వచ్చినట్టు మాట్లాడకు'' అంది.

''తప్పకుండా అంటాను. చదువుకుని కూడా ఆమాత్రం బుద్ధిలేకపోతే అంటాను ఆరడు వందలు ఆర్జించుకుంటున్నవాడు.. యీ అత్తవారిచ్చే కట్నం లేకపోతే గడవదా అతనికి, ఆడబ్బుకి కక్కుర్తి పడాల్సిన అవసరం ఏమిటి?.. ఇలాంటివాళ్లున్నంత వరకు మనగతి యింతే. ..''

''పెద్ద ఆదర్శ పురుషుడివి నీవొక్కడివే వున్నట్టు మాట్లాడకు.. ఆయన నీలా తల్లితండ్రులని వాళ్లకర్మానికి వదిలేసే రకంకాదు. ఆకట్నం ఆయన కోసంతీసుకున్నా రేమిటి? ఆయన చెల్లెళ్లని నీలా అలా పట్టనట్టు వదిలేసే రకంకాదు..'' కోపంగా సమర్థిస్తూ అంది కమల.

''ఆ...పెద్ద బయలుదేరాడు తల్లి తండ్రులని ఉద్ధరించే మనిషి..కాకులనికొట్టి గద్దలకు వేసినట్టు యిట్టు పుచ్చుకుని అటు ఈయడం అందరూ చేయగలరు... అంత చెల్లెళ్లమీద ప్రేమవుంటే సంపా దిస్తున్నాడు సగం జీతం దాచి చెల్లెలిపెళ్లి చేయాల్సింది. అసలు తను పుచ్చుకోడం ఎందుకు, చెల్లెలుకియడం ఎందుకు! ప్రతి ఇంట్లోనూ ఈయం, పుచ్చుకోం అని నిర్ణయం చేసుకుంటే యీ గొడవే వుండ దుగా........'


'ఏదోలే నాయనా, నీపాటి బుద్ధిలేక.. ఏదో నువిలా పెద్ద కబుర్లు చెప్పినంత మాత్రాన లోకం మారిపోతుందని భ్రమ పడకు.....' హేళనగా అంది కమల.

''నిజమే..నేను ఒక్కడిని చేస్తే సరిపో దనే నేననేది! నాలాంటి వాళ్లందరూ చెప్పా లనే అంటున్నాను..'' కమల మళ్లీ ఏదో అనబోయింది.

''ఒసే వూరుకో, వాడితో నీకెందుకు వాదన....' జానకమ్మ అంది.

''ఎందుకొచ్చిన శుష్క ప్రసంగాలు.మనం వాడినించి ఏం ఆశించకూడదని ముందే చెప్పేశాడుగా, ఇంకా ఎందుకొచ్చిన మాటలు? కొడుకు వున్నా లేడనుకుని నా తిప్పలు నేను పడతాను...' తీవ్రంగా అంటూ కొడుకువంక తిరస్కారంనిండిన చూపు ఒకటి విసిరి లోపలి గదిలోకి వెళ్లిపోయారు ఆయన.

భర్త వెళ్లాక కొడుక్కి నెమ్మదిగా నచ్చ చెప్ప బూనుకుంది జానకమ్మ. 'ఒరేయ్ నాయనా, అనవసరంగా మీ నాన్నగారిని బాధపెట్టకు, దమ్మిడి ఏగాని కాదు ఆయనెక్కడనించి తెస్తారు చెప్పు....నీ యిష్టంవచ్చిన పిల్లనే పెళ్లాడు కాదనం..



ఆరునెలలు రాగానే మీపాపకి గుజ్జుగాచేసిన అన్నం, పప్పు ఆకుకూరలు పెడితే తప్పు అతడు బుద్ధిబలము దేహబలము కలవాడుగాపెరగలిచ్చు

మీ కుమారునికి ఆరు నెలలు వచ్చిన తరువాత తల్లి పాలు చాలవని ఆధునిక విజ్ఞానం నిరూపించింది. తల్లి పాలతోపాటు అన్నం వంటి ముద్ద ఆహారం కూడా అవసరం. అతని మెదడుకీ, దేహానికి బలమిచ్చి, వ్యాధులను నిరోధించగల శక్తి నిచ్చే బలవర్ధక పదార్థాలుగల ఆహారం అవసరం

ఈ బలవర్ధక పదార్థాలు అతనికి ఎేటిలో లభిస్తాయి? బియ్యంనుంచా! అవును. భారత దేశంలో మామూలుగా తినే అన్నం నుంచి ఈ పుష్టికరమైన పదార్థాలు లభిస్తాయి. అన్నం మీ యింట లభించేదే గనుక ఎంతో తేలిక. చాలా చవుక. పసిపాపకి కావల్సిన కొద్ది మెతుకులు, మీరు తినే మీ కంచం నుంచే పెట్టవచ్చు. పాపకి కావల్సిన శక్తి సామర్థ్యాలనిచ్చి ఆరోగ్యవంతునిగా, సౌఖ్యంగా ఉంచగల మంచి శక్తి అన్నానికి వుంది.

అందుచేత మీ పాపకి ఆరు నెలలు రాగానే, తేలికగా అరగడానికి వీలుగా బాగా వుడికిన అన్నం మెత్తగా కలిపి తినిపించడం ప్రారంభించండి. వీలయితే కొంచెం పప్పు ఆకు కూరలు కూడా పెట్టండి. అధిక పుష్టి లభిస్తుంది.

ఇవి కొద్ది మొత్తాలలో తల్లిపాలకి తోడుగా పెడితే మీ పాప ఆరోగ్యానికి అద్భుతంగా తోడ్పడ తాయి.

అన్నం, ఆకు కూరలు, పప్పు తింటే పిల్లలు ఆరోగ్యంగా ఆనందంగా పెరుగుతారు.

CARE 458/71-ACIL-TEL(I)

కానీ కట్నం వద్దనకు....'

రామం అదోలా నవ్వాడు.. 'అమ్మా రాధ నాన్నగారు పదిహేను వేలు కాదు కదా, పదిహేనువందలు కూడా యీయలేని స్థితిలో వున్నారు...స్కూలు మేష్టరు..రాధ కాక మరో నలుగురున్నారు..రాధ ఏదో తెలివైంది కనక స్కాలర్‌షిప్పులు వాటితో మెడిసన్ చదవగలుగుతూంది. ...'

'పోనీ యీ రాధ కాకపోతే మరొకర్తి దొరకదా ఏమిటి నీకు, అంత లేని ఇంటి పిల్లని చేసుకోడానికి నీకేం ఖర్మొచ్చింది.. మంచి మంచి సంబంధాలు ఎన్నో వస్తున్నాయి....ఈ పిల్లని మించిన వాళ్ళు ఎందరో వుంటారు...'

"వుండచ్చు..కాని నేను రాధని చేసుకోడానికి నిర్ణయించుకున్నాను. ఆ అమ్మాయికి మాటిచ్చేశాను కూడా....' మొండిగా అన్నాడు రామం.

"అంతేనన్నమాట.....కన్నవాళ్ళు చెప్పే మాట వినవన్నమాట, నీ గొడవ నీదే తప్ప పెంచి పెద్ద చేసిన వాళ్ల బాధ నీ కక్కరలేదన్నమాట...."

"అమ్మా....నన్నెందుకు అర్థం చేసికోరు మీరు....యీ కట్నాలవల్ల ఎన్ని కుటుంబాలు నలిగిపోతున్నాయో, ఎంద రాడపిల్లలు కన్యలుగా మిగిలిపోతున్నారో చూస్తూనే మళ్లీ మళ్లీ మనమూ అదే

కుక్క తోక

త్రోవలో నడవడం....ఎన్నాళ్ళకి యీ సమస్య తెగుతుందమ్మా....ఓ మంచి పని చేద్దామనుకునే నా ఉద్దేశాన్ని మీరందరూ ప్రోత్సహించడం అటుంచి....యీ గొడవేమిటమ్మా....' విసుగ్గా అన్నాడు రామం.

"అవును నీకు గొడవగానే ఉంటుంది. మీ నాన్నగారి అవస్థ నీ కెలా తెలుస్తుంది' నిష్ఠూరంగా అంది జానకమ్మ.

"అమ్మా, కావలిస్తే ఆ అప్పు నెమ్మదిగా కొంత కొంత తీర్చచ్చు, నేనూ ఉద్యోగంలో ప్రవేశించానుగదా, దానికోసం కట్నం తీసుకోమని మాత్రం మళ్లీ చెప్పద్దు....ఇదే ఆఖరిసారి చెప్పడం' నిష్కర్షగా చెప్పేశాడు.

నిస్సహాయంగా చూసింది జానకమ్మ... 'అంతేనంటావు.... కట్నం లేకపోతే పీడ పోయింది....కనీసం లాంఛనాలేనా జరిపిస్తారా....అదీ లేదా?" చివరి ఆశ, కోరికైనా తీరుతుందో లేదో అన్నట్టు ఆరాటంగా అడిగిందావిడ.

రామం అదోలా నవ్వాడు "ఇందాకే చెప్పాగా, రాధ నాన్నగారు పదిహేను వందలన్నా ఖర్చుపెట్టలేరని....."

"ఇదెక్కడి విడ్డూరంరా....అత్తగారి ఆడపడుచుల లాంఛనాలేనా లేని పెళ్లేమిటిరా, ఇంతకంటె లేని వాళ్ళయినా లాంఛనాలు జరిపిస్తారు....వీళ్ళు నిన్ను బాగా వలలో వేసుకున్నారు....నీ అలుసు కనిపెట్టి దమ్మిడీ ఖర్చు లేకుండా కూతుర్ని అంటగట్టేయడానికి బాగానే ఎత్తేసారు.... వాళ్ల బుట్టలో పడ్డావు నీవు....ఇంక వాళ్లెందుకు ఖర్చు పెడతారు'...కోపంగా మొహం ఎర్ర పరుచుకుంది జానకమ్మ.

"అమ్మా....ఈ లాంఛనాలు.... యీ ఛాదస్తాలు ఏమిటమ్మా యింకా....ఇవన్నీ తీసుకోడం కట్నం తీసుకోడంకంటె ఏం తీసిపోతుంది?....వాళ్లిచ్చే వో చీర, ఓ నూరు రూపాయలతో నీకు రోజు గడిచి...'

"మనకు లేదనా తీసుకోడం, అదో వేడుక, సరదా....అంతే గానీ...."


"నిజంగా చూస్తే మన యీ వేడుకలన్నీ ఎంత అర్థంలేనివో అనిపిస్తుంది...మన తెలుగువాళ్ల ఆచారాలు, వేడుకలు అన్నీ.. ఎవరికీ ఉపయోగపడేలా వుండవు. ఉత్తరాదివాళ్లయితే కట్నాలు ఈయరు, పిల్ల పెళ్ళి అయితే వాళ్ళింటికి కావల్సిన సామానులన్నీ కానుకలుగా క్రొత్త కాపురానికి దేనికి లోటు లేకుండా యిచ్చి పంపుతారు. మనవాళ్లలో కట్నాలు కానుకలు అన్నీ మధ్యవాళ్ళు తినడంతప్ప అసలు వాళ్ళకి ఏం వుండవు......ఎంత డబ్బు తీసుకున్నా కొత్త సంసారానికి పెళ్లి కొడుక్కి పెళ్లి కూతురికి ఏం వుండవు...లాంఛనాలనడం, పానకం బిందెలు, చెంబులు, బట్టలు అనడం అందరూ పంచుకోడంతప్ప, వధూవరులకి ఏం ఉంటాయి?....కట్నంతీసుకోడం కొడుకుపేర, ఆ కొడుక్కి ఏంవుండవు."....

తీవ్రంగా విమర్శిస్తూ అన్నాడు రామం. జానకమ్మకి పూర్తిగా కోపం వచ్చేసింది.

"పోన్లే నాయనా, మే మందరం మధ్యవాళ్ళం.....హు కన్నతల్లి, తోబుట్టువులు.. మధ్యవాళ్ళట!.....మేం తింటామన్న బాధ నీ కెందుకులే నాయనా వాళ్ళియనంత మాత్రాన మాకేం చీరలకి లోటు రాదులే..' కఠినంగా అంది.

"కోపం ఎందుకమ్మా, నీ వంటేనీవే గాదు, మన తెలుగు వారిమాట చెప్తున్నాను అంతే....."

"నీ యిష్టం వచ్చినట్టు చేసుకోరా. ఇంక మాట్లాడితే వట్టు....ఏదో బుద్ధి



లేక, మనసుండబట్టక...ఇకన్నాం కనక మా కేవో ఆశలుంటాయి గనక అన్నాను... నీ యిష్టం వచ్చినదాన్ని... నీ యిష్టం వచ్చి నట్టే చేసుకో......నీ జోలికివస్తే చెప్పుతో కొడుదుగాని...." విసురుగా లేచి వెళ్ళిపో యింది జానకమ్మ. మొహం ముడుచు కుంటూ కమల కూడా లోపలికి వెళ్ళి పోయింది.

వంటరిగా మిగిలిపోయిన రామం తనని అర్థం చేసికోలేని వారికి ఎలా నచ్చచెప్పాలో తెలియక నిస్సహాయంగా ఆలోచిస్తూ కూర్చున్నాడు.

* * *


రామం ఆఖరికి అన్నమాటమీదే నిలబడి రాధని పెళ్ళి చేసుకున్నాడు, ఎవరి కోపాలు శాపాలూ లెక్క చేయకుండా.

పది రూపాయల ఖర్చుతో గుళ్ళో దేవుడి ఎదుట మిత్రుల సమక్షంలో రాధ మెడలో మంగళసూత్రం కట్టేశాడు. పెళ్ళికి సూర్యనారాయణగారుగాని జానకమ్మగాని రాలేదు. రాధ తల్లిదండ్రులు స్వయంగా వెళ్ళి ఆహ్వానించినా, రామం ఎన్నిసార్లు చెప్పినా ఆఖరికి పెళ్ళికి వాళ్ళి ద్దరూ రానేలేదు. అంతేకాక రాధ తల్లి తండ్రులు పిలవడానికి వెడితే వాళ్ళతో నిష్ఠూరంగా మాట్లాడి అవమానించారని విన్నాడు రామం. తల్లి తండ్రులు రాకుండానే పెళ్ళి జరిగినా తన కర్తవ్యంగా ఎంచి రాధని వెంటబెట్టుకుని తల్లిదండ్రులకి నమస్కారం చేయడానికి వెడితే ఆ ఇంటో వారేగాక, యింటి తలుపులు కూడా స్వాగతం చెప్పలేదు. రెండు మూడుసార్లు పిలిచినా తలుపులు తెరవబడలేదు. రామా నికి పట్టరాని కోపం వచ్చింది. కాసేపాలో చించి రాధని తీసుకుని ఆ యింటి గుమ్మం శాశ్వతంగా దిగిపోయాడు.

రెండు మూడు రోజుల తర్వాత వచ్చిన రిజిష్టర్ ఉత్తరం -ఆశ్చర్యంగా అందు కున్నారు సూర్యనారాయణగారు. రామం నించి అని తెల్సుకొన్నాక కాస్త ఆరాటం హెచ్చింది.

'మీకు కొడుకుకంటె కొడుకు సుఖం కంటె కొడుకువల్ల వచ్చే డబ్బే ముఖ్యమని తేలింది. మీరు ఆశించిన ఆ డబ్బు యీ ఉత్తరం ద్వారా పంపుతున్నాను.

నన్ను కని పెంచి చదువు చెప్పించి


"బరకగా ఉండే పాత కాలపు పళ్ల పొడులు మీ చిగుళ్లకు పళ్లకు చెరుపు చేస్తాయి..."


కాల్గేట్ టూత్ పౌడరుతో మీ చిగుళ్లను, పళ్లను కాపాడుకోండి. చెడు శ్వాసను అరికట్టండి !

కాల్గేట్ టూత్ పౌడరుతో అధునాతన దంత సంరక్షణ పొందు పెనర్చి—దాని ఉల్లాసకరమైన రుచిని మీరు ఎంతో మెచ్చుకుంటారు! మీ కుటుంబం కోసం ఈ నాడే ఒక డబ్బా కొనండి!

(TP.G. 20. 72)

మీ కున్న ఉత్తమ స్నేహితులకు
Alladin COLD DRINKS

తయారు చేయువారు
ఖాన్ బహదూర్ అహమ్మద్ అల్లాడిన్ అండ్ కంపెని
27—29—20&20/1, క్షీరసాగర్ హాస్పిటల్ రోడ్, విజయవాడ—2.

డిస్ట్రిబ్యూటర్లు: గుంటూరు, ఒంగోలు జిల్లాలకు
1. మీర్జా ఖలీయుల్లాబేగ్, మాచెర్లపురం
2. శ్రీ ఏజన్సీస్, చీరాల

నందుకు ప్రతిఫలంగా నానించి పదిహేను వేల రూపాయలు మీరు ఆశించారు. పెళ్లి బజారులో నా వెల పదిహేనువేలని నిర్ణయించి నా ధర కట్టారు.

రాధ తండ్రి మీరు కోరిన డబ్బు ఇచ్చే శక్తిలేనివాడవడంవల్ల వారి అమ్మాయి రాధ ఉద్యోగస్థురాలు కనక ఆమే స్వయంగా నన్ను కొనుక్కొని ఆ డబ్బు మీకు యిస్తూంది. పదిహేను వేలు ఒక్కసారి యిచ్చే శక్తి ఆమెకి లేనందున నెలకి మూడు వందలు చొప్పున మీకు చెల్లించడానికి పదిహేను వేలకి ప్రో నోటురాసి యిందులో జత పరచినది. మీరు చూడగలరు. ఆలస్యానికి అయే వడ్డీ కూడా ఆమె చెల్లిస్తుంది. మొదటి వాయిదాగా మూడు వందలకి చెక్కు పంపుతూంది ఇందులో. ఈ పద్ధతివల్ల

కుక్క తోక

మీకు జరిగే యిబ్బందికి ఆమె విచారిస్తున్నది.

పాడి ఆవుని మరొకరికి అమ్ముకున్నాక ఆ ఆవు పాడిని ఆశించకూడదన్న సంగతి మీకు తెలియనిది కాదు! అలా ఆశిస్తే అది వారి తెలివిహీనతని మాత్రం చాటుతుంది!

అమ్ముడు పోయిన మనిషి అంతే! ఈ రోజునించి నేను సూర్యనారాయణగారికొడుకు కానని, కేవలం రాధ మొగుడనని గుర్తించ గలరు.

ఇట్లు, "రాధమ్మ మొగుడు"

ఉత్తరం చదివి లోపల కాస్త గాభరా పడ్డా అది పైకి కనపడనీయకుండా భార్య వంక తిరిగి "చూశావా, దెబ్బకి దయ్యం కూడా జడుస్తుందంటారు. మనం పెళ్లికి వెళ్లకపోగానే, యింట్లోకి రానీయకపోయే సరికి అబ్బాయిగారు దారికొచ్చారు. మరి లాభంలేదని గ్రహించి డబ్బు పంపించాడు. ఇదేదో ముందే ఏడవకూడదూ, పెద్ద గొప్ప కబుర్లు చెప్పకపోతే....నే చెప్పలేదూ, మనం కాస్త బింకంగావుంటే వాడే దారికి వస్తాడని....' కాస్త గర్వంగా అన్నారు సూర్యనారాయణగారు.


"బాగానే వుంది....కాని ఆ ఉత్తరం ఏమిటి అలా రాశాడు?"

"ఆ....మనల్ని కాస్త బదనాం చేద్దామనుకున్నాడులే....అంతే. అంతకంటే ఇంకేం వుంది....ఉత్తరంలో రెండు లైన్లు రాసినంత మాత్రాన వాడు మన కొడుకు కాకపోడు!....అమ్ముడు పోవడం ఏమిటి, వాడి మొహం, కట్నాలు తీసుకున్న అందరూ అమ్ముడు పోయినట్లేమిటి? ఏదో వేడిలో వున్నాడు. నాలుగు రోజులుపోతే వాడే దారికి వస్తాడు...." ఓటమిని ఒప్పుకోక ఖుహో నిబ్బరంగా నమ్మకంగా అన్నారాయన.

"నిక్షేపంలా ముందే యిదేదో చేస్తే యింత గొడవే జరగకపోను....లక్షణంగా పెళ్లి జరిగేది....ఆదర్శాలు, ఆశయాలు వల్లించి లక్షణంగా జరగాల్సిన పెళ్లి దిక్కు మొక్కులేని వాడిలా పెళ్లి చేసుకున్నాడు.' కాస్త బాధగా అంది జానకమ్మ. 'డబ్బు యివ్వాయక తప్పలేదు ఎలాగో. ఏ ముద్దు ముచ్చట్లు జరగకుండా అయింది, ఏం పిల్లలో...'

"పోన్లే...రెండో కొడుకు పెళ్లిలో ఆ ముచ్చట్లు తీర్చుకుందువుగానిలే ఈ పెళ్లిది కూడా కలిపి లాంఛనాలు ఏకంగా అప్పుడు జరుగుతాయిలే...'నవ్వా రాయన.

"ఆ....ఈ పెళ్లికి యిన్ని జరిగాయి...ఆ పెళ్లికి ఇస్తారు యింక!" పైకి అలా అన్నా ఏ ఏడెనిమిదేళ్ల తర్వాతో జరిగే రెండో కొడుకు పెళ్లిలో పుచ్చుకునే కట్నం..... జరిపించుకోవాల్సిన లాంఛనాలు అన్నీ ఆవిడ కళ్లముందు అప్పుడే కదలాడడం ఆరంభించాయి!! ●



మేషం : ఆదాయం కంటె ఖర్చు అధికంగా ఉంటుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. కొన్ని వ్యవహారాల్లో అనవసరమైన సందేహాలు కలుగుతాయి.

స్త్రీలకు—దైవకార్యాలు నెరవేరతాయి. పోటి వారితో వాదప్రతివాదాలు తగవు.

వృషభం: వ్యాపారంలో పోటివారి పోటీ తగ్గుతుంది. మిత్రులకు సహాయం చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. మీకు మున్ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించగలరు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

మిధునం : మీ ఆలోచనలు ఫలిస్తాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. వారం ఆఖరులో మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

కర్కాటకం : వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

సింహం : శ్రమ పడినా, ప్రయోజనం ఉండదు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం మధ్యలో అనుకూల పరిస్థితి యేర్పడుతుంది. వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి.

కన్య : వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారంమధ్యలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు బాగుంటాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

తుల : అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. పోటివారితో గౌరవం లభిస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. వారం ఆఖరులో ఆకస్మికంగా చికాకులు యేర్పడతాయి.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

వారఫలం

21-4-1972 శుక్రవారం మొదలు 27-4-1972 గురువారం వరకు

వృశ్చికం : రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. అన్నివ్యవహారాల్లోను గౌరవప్రాబల్యాలు బాగుంటాయి. స్థిరాస్థి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

ధనుస్సు : కొన్ని వ్యవహారాల్లో ఆందోళన కలుగుతుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. వారం మధ్యలో అనుకూల వార్తలను వింటారు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సజ్జనసాంగత్యం లభిస్తుంది. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మకరం : మీ ప్రయత్నాలు నెరవేరతాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వారం మధ్యలో వ్యతిరేక పరిస్థితి యేర్పడుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. బంధు మిత్రులను కల్సుకొంటారు.

కుంభం : వ్యాపారంలో శ్రమ మీద అనుకూలత లభిస్తుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. పోటివారిలో గౌరవం లభిస్తుంది. వారం ఆఖరులో ప్రయోజనంలేని శ్రమకు గురి కాగలరు.


స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలోచనలు చేస్తారు.

మీనం : వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. అధిక వ్యయం జరుగుతుంది.

—మహేష్





విమలారామం

జరిగిన కథ

మాధవరావు ఆ వూళ్ళోకి స్కూలుమాస్టారిగా వచ్చాడు. ఎవరికో ఉపకారం చెయ్యపోతే అతను 'ఉక్కుకాటుకు' గురి అయ్యాడు. బామ్మగారు అతన్ని ఇంటికి తీసుకువచ్చింది. అనురాధ తొలి చూపుల్లోనే అతన్ని ఆకర్షించింది. ఆమె తండ్రి అభిప్రాయం ప్రకారం అతను ఆ ఇంట్లోనే వుండిపోవలసి వచ్చింది. ఆ రోజున తూలుతూ వచ్చాడు మాధవరావు. అతనుకూడా తన తండ్రిలాగా తాగుబోతు అయినందుకు విచారించింది అనురాధ. అతనికి హితబోధ చేసింది. మాధవరావు తప్పు తెలుసుకున్నాడు. ఆతర్వాత అనురాధ అతనికి మరింత చేరువైపోయింది. ఆ తర్వాత అతనిదగ్గర చదువుకోవడం ఆరంభించింది. మాధవి అనురాధ స్నేహితురాలు. ఆమె అనురాధని ఆట పట్టించింది. మాధవరావు స్నేహితుడు డా. వేణు, అతను మాధవరావునుచూడ్డానికివచ్చి మాధవితో పరిచయం పెంచుకున్నాడు. అంతా కలిసి పిక్నిక్‌కి వెళ్లారు. మాధవికి పెళ్లి కుదిరింది. ఆమె వేణుతో సరదాగా వుండడం అనురాధకి నచ్చలేదు.

9

తర్వాత రెండు కవర్లు తెచ్చి నాకిచ్చింది పిన్ని. నేనూళ్ళో లేనప్పుడు ఆ కవర్లు వచ్చాయిట!

ఒక కవరుమీద పరిచితమైన మాధవి అక్షరాలు పలకరించాయి. రెండవది అపరిచితమైన వ్రాత. అదేమిటో చూడాలన్న ఆత్రుతతో అది ముందు తెరిచాను.

సౌభాగ్యవతి అనూరాధకు—

సుభాశీస్సులు.

"మా వూరు వచ్చి ఆనందాన్నంతా అనుభవించి కృతజ్ఞత అయినా తెలిపాడు కాదు—ఈయనేం పెద్ద మనిషి ?' అని అనుకుంటున్నావా ? పని తొందరలో ఇంత వరకు జాబు వ్రాయలేకపోయాను. అంతే కాని మరే కారణము లేదు. ఈ ఆలశ్యానికి క్షమిస్తావు కదూ!

మీ వూరు వచ్చి మిమ్మల్నందర్నీ చూసి మీతో కొద్ది గంటలు గడిపి వచ్చాక అటువంటి అదృష్టం ఏ పుణ్యఫలంవల్లనో లభించింది తప్ప అది కాకతాళీయం కాదని పించింది నాకు.

మధురగాయని నిన్ను, స్నేహశీలి మాధవిని ... సహృదయులు మీ పెద్దవాళ్లని చూసాక అందరినడుమ జీవిస్తున్న మాధవ్ అదృష్టానికి నిజంగా అసూయపడని యువకుడుంటాడా అని అనిపించింది!

అందరూ ఉండి అన్నీ ఉండి అందరినీ అన్నిటినీ పోగొట్టుకున్న నిర్భాగ్యుడు మాధవ్. ఎవరూ లేక ఏమీ లేక అతనినాధారం చేసుకొని పైకి వచ్చిన వ్యక్తిని నేను. నాకు అతడున్నాడు. కాని, అతనికి నేను చేయగల్గింది లేదు. అతనికి కావల్సిన వ్యక్తి త్వరలో దొరకాలని అతనికంటె ఎక్కువగా కోరుకున్నది నేను. ఆఖరికి నా ప్రార్థన దేవుడు ఆలకించాడు చెల్లీ! భుక్తికోసం బడిపంతులుగా అతను మీ వూరు రాలేదు. శాంతికోసం అన్వేషిస్తూ అతడు అటు వైపు తిరిగాడు.

నీవు నమ్ము...నమ్మకపో! నీవు దొరికావు. నా స్నేహితుడు మాధవ్ నాకు దక్కాడు. అపును రాధా! మాధవ్‌కి నీవిప్పుడు ప్రాణంలో ప్రాణానివి అంటే అతిశయోక్తి కాదు. ఎంతో నిగ్రహవంతుడు కనుక బయటకు చెప్పలేదు కాని నీ స్నిగ్ధసౌందర్యం, నీ మధురకంఠం, నీ అమృత హృదయం అతనిలోని కళాహృదయాన్ని ఎంతగా ఉత్తేజపరిచాయో నేను కళ్ళారా చూసి గ్రహించాను. ఆ పరవశంలో పొంగిపోయి నేను మీ చిలిపి స్నేహితురాలితో కలిసి అల్లరిచేసాను. 'ఈ అల్లరివాడు డాక్టరేమిటి?' అని నీవనుకున్నావేమో కూడ!

ఏమయినా, నాగులనే పరవశింపజేసిన నీ గానమాధుర్యం నా గుండెల్లో ఇంకా తీవలు తీవలుగా సాగుతూనే వుంది. నా మాధవుడిని రంజింపజేయగల రాధ లభించటం నిజంగా నా అదృష్టం! ఇక నాకే బాధా లేదు. అతనికి నీవున్నావన్న నిశ్చింతతో గడపగలను!

నాన్నగారు మామ్మగార్ని తీసుకొని ఇక్కడికి వచ్చినప్పుడు తప్పక ఈ విషయం ఆయనకి చెప్పి ఒప్పిస్తాను. ఆ శుభ ఘడియకోసం ఎదురు చూస్తున్నాను.

వీలు చూసుకొని త్వరలో మళ్ళీ ఉత్తరం వ్రాస్తాను. అప్పుడు నాన్నగారు బయలుదేరి రావచ్చు. ఈపాటికి నీ పరీక్షలు అయిపోయివుంటాయని తలుస్తాను. మాధవ్ శిష్యురాలు తప్పక బాగా వ్రాస్తుందని నాకు తెలుసు!

పెద్దలకి నా నమస్సులు. పిన్నలకి నా ఆశీస్సులు. త్వరలో నీవు పెళ్ళికూతురివైతే చూడాలని వుంది!

రాధా మాధవుల పెళ్ళిఫోటో తీయ

టానికని ఒక మేచి కెమెరా కొన్నాను కూడా!

ఉండనా మరి. దీనికి జవాబు వ్రాస్తావు కదూ!

—వేణు.

ఆ ఉత్తరం చదవటం పూర్తి చేసేసరికి ఒళ్ళంతా పులకరించిపోయింది. మనస్సు పరవశంతో ఊగి తూగిపోయింది. 'రాధా మాధవుల పెళ్ళి ... ఫోటో' తీస్తాడుట! ఆ మాట చదివినకొద్దీ సిగ్గుతో ముడుచుకొని ముద్దయిపోయాను. ఇందరి శ్రేయోభిలాషుల అండ ఉండగా నాకిక కొదువేమిటి? ఇందరికీ తెల్సిపోయిన విషయం గురించి మేమిద్దరం ఇంతవరకు ముఖాముఖీగా మాటాడుకోనేలేదాయె! అదే విచిత్రం!

ఎంత భావావేశంలోనయినా కనుచూపుల మెరుపులలోను, చిరుహాసాల తళుకులలోను మనసుల్ని చదువుకుంటూ ఉండిపోయాను. కాని, ఈ స్నేహితులు మా గుట్టు రట్టు చేసారు. తీయని వేదనతో ఒడలు గగుర్పొడిచింది!

'త్వరలో నీవు పెళ్ళికూతురివైతే చూడాలని వుంది...' ఆ మాటలు మనస్సులో పదే పదే గుర్తుకు వచ్చి అద్దంలో నా ముఖం చూసుకోవాలనిపించింది — ఎంత దాచుకున్నా మునిపంటితో పెదవుల నెంత నొక్కినా నవ్వులు దొర్లిపోతున్నాయి. నా బుగ్గలంతగా ఎర్రబడి ఉండటం నేనెప్పుడూ చూసుకోలేదు. నా కళ్ళంత కాంతిగా ఉంటాయని నాకు తెలియదు. నాలో తెలియని అందాలు నాకు మొదటిసారిగా కనిపించాయి.

పెళ్ళికూతురినైనట్లూహించుకున్నాను. —బుగ్గన అక్కులు చుక్క — నుదుట కళ్యాణం బొట్టు — కళ్ళకి తీర్చిదిద్దిన కాటుక-చెవులకు జూకాలు — ఒత్తుగా అల్లిన పూలజడ ... ఇంకా ఏవేవో అలంకారాలు మిరిమిట్లు గొలుపుతున్నాయి. మాధవి పరిహాసాలు గుండెల్లో వినిపిస్తున్నాయి. ఎక్కడినుంచో మంగళవాయిద్యాలు మనోజ్ఞంగా వినవస్తున్నాయి. తీయని ఊహలలో తేలిపోతోంది మనస్సు.

పెళ్ళికుమారుడు ఎదురుం వచ్చాడు. ఆ అందానికి ముగ్ధుడై ఏదో పరిహాసమాడాడు. సిగ్గు మొగ్గవేసి ఆమె బుగ్గ లెరుపెక్కాయి. గబుక్కున ఆ బుగ్గల్ని ముద్దిడుకోవాలనిపించింది...కాని, అద్దంలోని అనూరాధ బుగ్గల్ని ఎలా ముద్దు పెట్టుకోగలను?

పెదవులు మాత్రమే అందాయి! ఎవరి బుగ్గల్ని వాళ్ళు ముద్దు పెట్టుకోగలిగితే ఎంత బాగుండును? అలా అనుకొని ఫక్కుని నవ్వుకున్నాను. మధురోహలలో పిచ్చికోరికలు కొల్లలు కొల్లలు!

కదుపునిండా హాయిగా తృప్తిగా నవ్వుకున్నాను. నా ఈ భావన మధూకి చెప్తే ఎంత అల్లరి చేస్తుందనీ! అలా అనుకునే



సరికి మాధవి వ్రాసిన విషయం గుర్తుకు వచ్చింది చటుక్కున.

గబ గబా మాధవి ఉత్తరం విప్పాను. అందులో మరో మడత ఉంది. అది మాధవికి వేణుగోపాల్ వ్రాసిన ఉత్తరం. గుండెలెందుకో దడ దడ లాడాయి. ఆత్రుతగా ముందది చదువసాగాను.

స్నేహశీలి మాధవీదేవికి—

వేణు శుభాశీస్సులు.

వెళ్లిన వెంటనే ఉత్తరం వ్రాస్తానని ఆలస్యం చేసినందుకు ఆగ్రహించకండేం ? మీరు మంచివారు కాబట్టి నన్ను క్షమిస్తారని నాకు తెలుసు! డాక్టర్లు ఇతరులకు వైద్యం చేసినట్లే డాక్టర్లకు వైద్యంచేసే మరికొందరు వ్యక్తులు ఉంటారు. కాని, ఎప్పుడు దేనికి ఎవరు వైద్యం చేయవల్సి వస్తుందో — అన్నది ముందు తెలియదు. ఏకాకినైన నావంటి డాక్టరుకు ఎటువంటి వైద్యమవసరమో మీవంటివాళ్లకు బాగా తెలుసని నాకు మీ వూరు వచ్చాక అనుభవమయింది.

ఏ వ్యక్తికయినా జీవితపర్యంతం ఉత్తేజితమైన అనుభూతులు చాల అపురూపంగా లభిస్తాయి. అలాగే నా జీవితంలోనూ —మీ వూరు వచ్చి మీతోటి గడిపిన ఆ కొద్ది గంటలు నా జీవితంలో మరుపురానివి. మధురాతి మధురమైనవి.

రాగధార

అటువంటి ఆనందం మరెప్పటికైనా తిరిగి లభిస్తుందో లేదో చెప్పలేను కాని— మీరు అస్వతంత్రులు కాకముందే మీతోటి స్నేహం కలగటం నా అదృష్టం!

మనస్సులో ఉన్నమాట ఇప్పుడు చెప్పగలిగినంత ఫ్రీగా రేపు నేను మీకు చెప్పలేకపోవచ్చు. అందుకనే, ఇలా నా మనస్సుని అక్షరాలలో వినిపిస్తున్నాను.

మీ వ్యక్తిత్వం చూసి అబ్బురపడిన నేను మీలోని చిలిపితనానికి ముగ్ధుడినయ్యాను. మీరిచ్చిన స్నేహమాధుర్యాన్ని తనివితీర అనుభవించి ఆనందించాను. ఇది అడక్కుండా దైవమిచ్చిన వరాల్లో ఒకటిగా నేను భావిస్తున్నాను. భవిష్యత్తు ఎలా ఉన్నా నాకీ ఒక్క స్మృతి చాలు!

మీరు మీ జీవిత భాగస్వామిని నిర్ణయించుకున్నారు. త్వరలో అతనికి దగ్గరవుతారు. ఏ వ్యక్తీ అతనికంటె మీకు ముఖ్యుడు కాలేడు! కాకూడదు కూడా! అయినా, మీ మంచి హృదయంలో ఒక్కనాటి ఈ స్నేహితుడు గుర్తు వుంటాడనే ఆశిస్తాను మాధవీదేవీ! నాకాభాగ్యం ఉందని నమ్మమంటారా ? ... పోనీ లెండి. మీ యిష్టం!

ఇక నా మిత్రుని విషయం నాకు భయం లేదు. అతనికి ప్రాణసమానమైన అనూరాధ ఉంది.

మీరు వ్రాయగలిగితే దీనికి జాబు వ్రాయండి. ఎందుచేతనో ఇంతకంటె మరేమీ వ్రాయలేకపోతున్నాను. మీ అమ్మగారికీ, నాన్నగారికి నా నమస్సులందజేయండి.

—మీ స్నేహితుడు,
వేణు.

సాంతం ఆ ఉత్తరం చదివిన నాకు ముచ్చెమటలు పోసాయి. ఇది చదివి మధూ తప్పక మతి పోగొట్టుకొని వుంటుంది. గబ గబ ఆమె ఉత్తరం మడత విప్పాను.

అనూ డియర్ !

నాకేం వ్రాయాలో తెలియటంలేదు. డాక్టరు ఉత్తరం వ్రాసారు. అది చదివినప్పటినుంచి నా మనస్సులో ఏదో బాధ మొదలయింది.


ఆవేళ నేను బయలుదేరి వచ్చేటప్పుడు నీవు నన్ను చివాట్లు వేసావు. మనస్సు నుగ్గపట్టుకొని ఇక్కడికి వచ్చి మళ్లీ చదువులోపడి మర్చిపోవటానికి ప్రయత్నిస్తున్నాను. కాని, ఇంతలో ఈ ఉత్తరం! ఏంచేయనే అనూ! ఎన్నో ప్రగల్భాలు పలికిన నేను ఇప్పుడు చిత్తుగా ఓడిపోయాను.


ఆ వచ్చే డాక్టరు ఆ పెళ్ళి చూపులకు ముందే వచ్చివుంటే ఎంత బాగుండేది? ఇలా అంటే 'క్షణక్షణముల్...' అని నువ్వు ఏకసెక్కాలాడతావు.

నిజంగా డాక్టరుతోటి గడిపిన ఆరోజు గుర్తుకువస్తే నా మనస్సంతా వికలమై పోతోందే అనూ! అటువంటి అనుభవం శాశ్వతమైనా బాగుండిపోయేది — లేకపోతే, అతనితో పరిచయం కాకుండాపోయినా బాగుండిపోయేది! ద్వైధీభావంలోపడి నలిగిపోతున్నాను.

ఇప్పుడు నేనేంచేయను చెప్పు? నన్నీ తుఫానునుండి రక్షించగలదానివి నీవొక్కతివే! అతను వ్రాసిన ఉత్తరం దీనితో పంపుతున్నాను. అతని మనస్సు విప్పిచెప్పే ప్రతిఅక్షరం నన్ను కంగారుపెడుతోంది.

ఇక నీ నిర్ణయంపైనే నా భవిష్యత్తు ఆధారపడి వుంటుంది. ఈ ఉత్తరం అందేసరికి పరీక్షలు వ్రాసి వస్తావనుకుంటాను. బాగా ఆలోచించి నీవే ఏదోటి నాకు వ్రాయి. నీవెలా చెప్తే అలా చేస్తాను. అంతకు




గులాబి పూగుత్తిని ప్రతి రోజూ
మీ కుటుంబమునకు మీ రెట్లా
Binaca
Talc
ఇవ్వగలరు?
క్రొత్త బినాకా రోజ్ టాల్కుతో
గులాబి పూవుల క్రొంగ్రొత్త వాసనలను బినాకా పట్టి ఉంచారు. చర్మమును లాలించే అద్భుతమైన సరిక్రొత్త మెత్తదనం వాటికి జోడించారు. శీతలముల ఉష్ణాల లాగించే చక్కదనాల సరిక్రొత్త ప్యాక్‌లో వాటిని నింపి ఉంచారు. ప్రతి రోజూ మీ కుటుంబమునకు బహూకరించుటకొ ఒక గులాబి పూవుల గుత్తి!
గులాబి పూవులు మీ కుటుంబమునకు కూర్మి నింపక పోతే, క్రొత్త కాండల్‌వుడ్ టాల్కు యొక్క మృదుల పరిమళంతో ప్రాచీన వైభోగం పునరుద్ధరించండి
బినాకా
ఇంటిల్లిపాదికీ ఇష్టమైన టాల్కు
ULKA CTR-33 Tel

మించి నాకోసం ఏమీ చేసుకోగల శక్తి లేదు ఇప్పుడు.

త్వరగా జబాబు వ్రాస్తావుకదూ!

—నీ ప్రాణసఖి.

మధూ.

ఆ ఉత్తరం చదివి చాలసేపు స్థాణువులా కూర్చుండిపోయాను. ఏంచేయటానికి పాలుపోలేదు. మరిగిన పాలమీద క్రమేపీ తొరక కట్టినట్లు వేడెక్కిన మస్తిష్కంలో ఆలోచన కొకరూపం రాసాగింది.

ముందు ఉత్తరాలు అతనికి చూపించి అతని అభిప్రాయం అడుగుదామనుకున్నాను. ఒకవేళ తన మనస్సులోని మాటల్ని తన స్నేహితుడికి కూడా అతను తెలియపర్చి ఉండకపోతాడా అని నా ఊహ! కాని, వేణుగోపాల్ ఉత్తరంలోని కొన్నిమాటలు మళ్ళా చదివాక నా నిర్ణయం మార్చుకున్నాను. మాధవికి. వరనిర్ణయం జరిగిపోయిందని, అతనికంటె ఆమెకెవరూ ముఖ్యులుకాకూడదని అన్న డాక్టరే ఆమెనింకా ఆశిస్తూ ఆ ఉత్తరం వ్రాసాడనుకోవటంలో అర్థం లేదు. అలా అనుకోగానే మళ్ళీ అతని ఉత్తరం పొంతం చదివాను.

అప్పుడా సహృదయుని మనస్సులోని నిజరూపం నాకు బోధపడింది. అతడాశించి నది ఆమె స్నేహమాధుర్యాన్ని కాని, ఆమెను కాదు. అతను చిత్తశుద్ధితోనే అది వ్రాసినా ఉద్రిక్తపూరితమైన అనుభూతులకు అదే సుడిగాలిలో చిక్కుకున్న మాధ

రాగధార

వికి అతని మాటలు విపరీతార్థాన్ని ఇచ్చాయి. ముందే చలించిన ఆమె హృదయం ఇప్పుడు సుడిగుండంలా తయారయింది.

ఒకవేళ అతడామెను ఆకర్షించి ఉండవచ్చు. అతని మనస్సులో ఆమెపై కోరికలు ఏర్పడి ఉండవచ్చు. వాని ఫలితమే అతని ఉత్తరంలో ద్వంద్వార్థమై రూపు కట్టి ఉండవచ్చు కాని, ఆమెకు పెళ్ళి నిశ్చయమైందని తెల్సికూడ ఆమె మనస్సుని మభ్యపెట్టి తనవైపు తిప్పుకోవాలని అతని ఉత్తరం వ్రాసాడంటే నేను విశ్వసించలేకపోయాను.

దానితో నాకు ఒక పరిష్కారం తోచింది. ఏమాత్రం ఆలస్యం చేయకుండ ఇద్దరికీ అర్థాలే స్పష్టంగా ఉత్తరాలు వ్రాసాను.

మధూ డియర్!

నీ లేఖ అందుకున్నాను. డాక్టరు వేణు ఉత్తరంకూడ చదివాను. ఆయన ఉత్తరంలోని వాక్యాల్ని నీవు బాగా అర్థం చేసుకోలేదని నాకు బాగా అర్థమయింది.

నీతో పరిచయమైన క్షణంలో నీకు పెళ్ళి నిశ్చయమైందని తెల్సిన అతను నీమీద ఆశలుపెట్టుకున్నాడని— నిన్ను కదలించాలనే ఆ ఉత్తరం వ్రాసాడని నీవెలా అనుకున్నావు? అమాయకమైన ఆడపిల్ల మనస్సుని మభ్యపెట్టే దృష్టితో అతడు నీతో చనువుగా మెసిలాడని — నీకిలా ఉత్తరం వ్రాసాడని నీవు భావిస్తే అతని వ్యక్తిత్వాన్ని, అంతర్యాన్ని తక్కువగా అంచనా వేసుకున్నావనుకోవాలి!

నేను ముందే నిన్ను హెచ్చరించాను? పెద్దలు చూసిన సంబంధానికి చదువు, ఆస్తిమతు, ఉద్యోగం, అందచందాలు చూసి తల ఊచావు. మరి డాక్టరుతో మసిలేటప్పుడు, నీ ఇంగితజ్ఞానం ఏమైపోయిందా? జరిగింది ఏమయినా ఇకనుంచి అటువంటి మానసిక బలహీనతకు గురికాక పెద్దల మాటకు కట్టుబడి ఉండమని నీకు నచ్చచెప్పి పంపాను. ఇంత చదువుకొని కూడ గుండెబలం తెచ్చుకోని నిన్ను ఏమనాలి మధూ!

ఇప్పుడు అతను వ్రాసిన మాటలకు విపరీతార్థాలు తీసుకొని నిన్ను నీవు క్షోభపెట్టుకొని నీ మనస్సు పాడుచేసుకుంటున్నావు. అతని ఉత్తరాన్ని నీ దృష్టిలో కాకుండ ఒక స్నేహితురాలినుండి స్నేహమాధుర్యాన్ని ఆశించే వ్యక్తి దృష్టితో నువ్వు చదివితే అతని హృదయం అర్థమవుతుంది. పిచ్చి పిచ్చి ఆలోచనలు పెట్టుకోకుండ అతన్ని అపార్థం చేసుకోకుండ త్వరలో పెళ్ళి శుభలేఖ పంపుతానని తప్పక పెళ్ళికి రమ్మని అతనికి వ్రాయి.

మనస్సుని చలింపజేయుని స్నేహమే స్నేహం! స్త్రీపురుషభేదాల కతీతమైనదే నిజమైన స్నేహం! ప్రతిఫలం కోరనిదే నిత్యమైన స్నేహం! అటువంటి స్నేహాన్ని ఆశించిన డాక్టరు వేణుని అవమానించకు. నీ శ్రేయోభిలాషిగా అనూ సలహా ఇదొక్కటే!

నా మాటలు కటువుగా ఉండవచ్చు. కాని, నీక్షేమాన్ని ఆశించి ఇలా వ్రాస్తున్నాను. కావాలంటే డాక్టరును, నిన్ను కలుపగలను. కాని, నీ స్నేహాన్ని తప్ప నిన్నుకోరని డాక్టరును... క్షణికమైన భ్రమలోపడి విచలితురాలవైన అమాయకవు నిన్ను ఏకంచేసి మరింత కష్టాలపాలు చేయుటం నాకిష్టంలేదు. ఓమూల పెళ్ళి సంబంధం నిశ్చయమై విూ వాళ్ళంతా మాటిచ్చివచ్చిన సమయంలో నీవిలా నిర్ణయించుకున్నావని తెలిస్తే నలుగురిలో ఎంత నగుబాటు! దీనివల్ల ఏ పాపమూ ఎరుగని డాక్టరుని అంతా నిందిస్తే దానికి కారణం నీవుకాక మరెవ్వరు?



పెళ్ళిచూపులనాడు అందుకున్న కాబోయే బావగారి ఫోటోతో కబుర్లు చెప్తూ జరిగిన కథను ఒక గమ్మత్తుగా తీసుకొని ఆ శుభఘడియకోసం ఎదురు చూస్తూ గడుపు. ఈ విషయం నా మనస్సులోనే ఉంచుకుంటాను, నువ్వు కృష్ణంగా పెళ్ళికి రమ్మని డాక్టరుకు వ్రాయి. అంతే! నష్టం వెళ్ళింది చదువుకు నేటందుకు అని గుర్తించుకుని అక్కడ చదవగలిగితే ఉండు. లేకపోతె, ఎంత త్వరలో నీవు ఇంటికి తిరిగి వచ్చేస్తే అంత మంచిది !

నా మధూ! ఈమాట చాల కటువుగా వ్రాసాను కదూ! నీ పిచ్చితనం చూసి కోపం వచ్చిందే మరి? నీమనస్సు నొప్పించే మాటలు నేను వాడివుంటే నన్ను క్షమించి వెంటనే తేలికపడిన హృదయంతో జాబు వ్రాయి. వ్రాస్తావు కదూ !

ఇక్కడ అంతా క్షేమం. పరీక్షలు బాగా వ్రాసాను. క్లాసు తప్పక వస్తుంది. నీ క్షేమంతో వచ్చే జాబుకై ఎదురుచూచే—

—నీ ప్రాణప్రియ
అనూ.

క్షేమ సమాచారాలు తెలుపుతూ త్వరలో మాధవి పెళ్ళికాబోతుంది కనుక తప్పక మళ్ళీ అంతా కలుస్తామని ఆశిస్తున్నానని, తఱచు ఉత్తరాలు వ్రాస్తూండమని వేణుగోపాల్‌కి వ్రాసాను.

బాధ్యతను గుర్తించటంకంటె నిర్వర్తించటం ఎంత కష్టమో నాకు మొదటిసారి అనుభవమయింది.

* * *

దసరా దగ్గరకి వచ్చింది. మధూ నా ఉత్తరానికి జవాబు వ్రాసింది కాదు. అసంతృప్తితో ఆమె శలవలకు ఇంటికి వచ్చే వరకు గడిపాను.

ఆమె వచ్చిన విషయం విని నేనే వాళ్ళింటికి వెళ్లాను. గుమ్మంలో ఎదురు వచ్చిన శేషమాంబగారు నవ్వుతూ పలకరించింది.

'అనూ వచ్చిందే మధూ !' అని కేక వేసింది.

మధూ లోపలినుంచి పరుగున వచ్చి తన కౌగిట్లో నన్నుక్కిరి బిక్కిరి చేసింది. నా కళ్ళల్లోకి సూటిగా చూడటానికి జంకుతూంది ఆమె.

'ముహూర్తాలు ఇప్పట్లో లేవా పిన్నిగారూ!' అన్నాను.

'మాఘంలో మంచి ముహూర్తాలున్నాయిట! అంతవరకు ఆగటమే మంచిదని శాస్త్రులుగారు అన్నారమ్మా!'

ఏదో విధంగా దగ్గరిలో ముహూర్తం చూడమని చెబ్దామనుకున్నాను. ఆవిడ యిలా అంటే ఇంకేమనను ?

'పోనీ లెండి. మరి కొన్నాళ్ళపాటు మధూని నా దగ్గరుంచుకున్నట్లవుతుంది. లేకపోతే, బావగారి దగ్గరికి వెళ్ళాక ఇంక దానికి నేను గుర్తుంటానా ఏమన్నానా ?'

'ఫోవే! ఇలా కబుర్లు చెప్పినవాళ్లే ముందు మర్చిపోతారు...'


ఇలా కొంసేపు పరిహాసాలతో గడిచింది. శేషమాంబగారు కాఫీ పెట్టటానికి లోపలికి వెళ్ళగా చూసి, 'మధూ ! నాకు జవాబు వ్రాసావు కాదేం?' అన్నాను.

'పరీక్షలు కదా! తర్వాత ఎలాగా ఇంటికి వస్తున్నాను కదా అని వ్రాయలేదు' అంది తలొంచుకొని.

'మధూ! నా మాటలు బాధ కలిగించాయా నీకు?' అన్నాను ఆమె చుబుకాన్ని పైకెత్తుతూ.

ఆమె కళ్లల్లో నీళ్ళు చూసి కలత పడ్డాను.

'నన్ను క్షమించవూ!' నా గొంతు గాద్



ముఖ్యమైన వార్త

ఇప్పటినుండి, నెలకు రు. 10/— నెలసరి వాయిదాల పద్ధతిపై చెల్లించి, ప్రఖ్యాతి చెందిన 1972 మాడల్, 5 యేండ్ల గ్యారంటీ, 4 బ్యాండు వెదర్ ప్రూఫ్ "ఏర్ మార్షల్" ట్రాన్సిస్టర్లను కొనండి. దీనికి కలర్ లైట్ బంగారు వన్నె కాబినెట్ గలదు. ధర రు. 260 /—కి మాత్రమే తగ్గింపబడినది. కొనువారు తమ పూర్తి పేరును పరియైన అడ్రసును, ఇంగ్లీషులో వ్రాసి పంపవలెను. సరకు పార్సిల్ ద్వారా పంపబడును.

AIR MARSHAL AGENTS
Gandhi Nagar (WAP) Delhi-31.

ఓం తత్ సత్!



సుఖ జీవిత సేవ
"సిద్ధ వైద్య మహిమ"
సిద్ధుల సాటిలేని కీర్తికి ఒక తార్కాణము
కే. టి. కృష్ణమూర్తి ఆచార్యులగారి
'మేల్ మాయిల్ మందు'
(Regd)

దీర్ఘకాల చర్మరోగములకు చక్కని నివారిణి

వెల్లరంగు, ఎర్రరంగు పొడలు, దద్దులు, పోట్లు, గజ్జి (చర్మసంబంధము) పొడలు గల చోట్లలో తిముర్లు, సూదితో పొడిచినప్పుడు నొప్పి లేకుండుట, నిప్పువడి బొబ్బలు గలిగినా తెలియకుండుట, మరనీరు సర్వ అవయవములందు వ్యాపించి, రక్తములో కలిసి మత్తు కలుగజేయుట, (నరముల సంబంధము) చేతివ్రేళ్లు ముడుచుకొనుట, బొబ్బలు లేచుట, ముక్కు బంధనములు, పాదమునందు పెల్లపు పుండ్లు ఏర్పడుట, కాలుచేతులు వ్రేళ్ళు తగ్గుట, ముక్కు పొట్టపడుట, చూచుటకు వినుగు పుట్టించు రణములు (అస్థి సంబంధము) వీటికి చక్కని నివారిణి.

1 మండలం (40 రోజులు) నూనె, లేహ్యము రు. 12/- తపాల ఖర్చు రు. 3-00
8 ఔన్సుల శ్రీ పరమాత్మ తైలం రు.6/- తపాల ఖర్చు రు. 2/-

సిద్ధ డాక్టర్

కే. టి. కృష్ణమూర్తి ఆచార్యులు & సన్సు
5/22, మేల్ మాయిల్ P.O., (N.A. Dt.)

పళ్లు—గుణాలు

ద్రాక్ష పళ్లు

ద్రాక్షపళ్ళలో పచ్చివి, ఎండువి అని— నల్లనివి, తెల్లనివి, అని— తియ్యటివి, పుల్లటివి, అని రకాలున్నాయి.

ఎండుద్రాక్ష పళ్ళు తియ్యగా, కాస్త పుల్లగా, రుచిగా ఉంటాయి. మన శరీరానికి మంచి బలాన్ని యిచ్చి ఎంతో మేలు చేస్తాయి.

ఫలజాతులన్నింటిలోకీ ఈ పళ్ళు మిక్కిలి శ్రేష్ఠమయినవి.

రక్త పైత్యం, జ్వరం, శ్వాస, దాహం, దోషజ్వరం, వాత పైత్యం, శ్లేష్మ వాతం, గలవారికివి మిక్కిలి పథ్యమయినవి. రక్త వృద్ధి, శుక్లవృద్ధి, బాగా చేకూరుస్తాయి. మల మూత్ర బద్ధాల్ని విప్పుతాయి. అతి మూత్రాన్ని పోగొట్టేటందుకు దోహదం చేస్తాయి. శుభ్రమైన రక్తాన్ని పుట్టిస్తాయి. పొట్టను మృదువు పరుస్తాయి. వాత పిత్త శ్లేష్మ సంధిని విడదీస్తాయి. గుండెకు, కిడ్నీస్‌నకు మేలు చేస్తాయి.

తియ్యని పచ్చి ద్రాక్ష పళ్లు త్వరగా జీర్ణమవుతాయి. శరీరానికి మంచి బలాన్ని పుష్టిని యిస్తాయి. శరీరంలో శుభ్రమయిన రక్తాన్ని పుట్టిస్తాయి. పుల్లని ద్రాక్ష పళ్ళు రక్తపైత్యాన్ని, కఫాన్ని కలుగజేస్తాయి. శ్లేష్మాన్ని పెంపొందిస్తాయి.

తొక్కలతో సహా ద్రాక్షపళ్ళు తింటే, వాత శరీరులకు పొట్టకు హాని కల్గుతుంది. వాతం చేస్తుంది. కడుపులో నొప్పి పుడుతుంది. స్ప్లీన్‌నకు, హృదయానికి హాని కల్గుతుంది. శ్లేష్మం ఎక్కువవుతుంది. గింజలతో సహా మెత్తగా నమిలి తింటే, ప్రేపులు, పొట్ట, మూత్రపు పంచి, వీనిలో పుట్టెడి నొప్పి కొంతవరకూ అణగారుతుంది.

ద్రాక్షపళ్ళయొక్క దుర్గుణాలకు విరుగుళ్ళు:— 1. సోపు, 2. జీలకర్ర, 3. తుంగ ముస్తలు, 4. సికంజిబీను.

నారింజపండు

ప్రతి మనిషి ఆయా కాలాలలో లభ్యమయే పండ్లను తగినన్ని తింటే శరీరానికి ఎంతో మేలు చేకూరుతుంది.

మన ఆంధ్ర ప్రదేశ్‌లో నల్లపూడి నారింజపళ్లు ప్రశస్తమయినవిగా ఖ్యాతి గాంచేయి.

చెట్టుని పండిన తియ్యటి నారింజ పండు చలవ చేస్తుంది. సర్వ మేహాల్ని, పైత్యాలను హరిస్తుంది. పొట్టకు బలాన్ని యిస్తుంది. ఆకల్ని వృద్ధి చేస్తుంది. జ్వరాన్ని, జ్వర విదాహాన్ని అణస్తుంది. రక్తాన్ని శుభ్ర పరుస్తుంది.

పుల్లటి నారింజపండు ఉష్ణ తత్వంగల వారికి అనుకూలమైనది. చలవ తత్వంగల వారికి శ్లేష్మాన్ని పెంచుతుంది. దగ్గు పట్టుకుంటుంది. గుండెకు, కళ్ళకు, నష్టాన్ని కలుగజేస్తుంది. నారింజ పండుజాతిలో దేనినైనా తిన్నవెంటనే నీరు త్రాగకూడదు. నీరుత్రాగితే పొట చెడుతుంది. నీళ్ళవిరేచనాలు అవవచ్చును. వాత, శ్లేష్మాలు హెచ్చవుతాయి.

బత్తాయి, నారింజపళ్ళకు కమలాపళ్ళకు తియ్యనిమ్మపళ్ళకు ఈడె పళ్ళకు సుమారుగా నారింజపండు యొక్క గుణాలేఉంటాయి. ఈ పళ్ళను ఆరోగ్యంగా ఉన్నవారు, మేహతత్వం, పైత్య తత్వంగలవారు మితంగా పుచ్చుకుంటే మేలు చేకూరుతుంది. వాత శ్లేష్మ తత్వాలు గలవారు, వాత, శ్లేష్మ జన్య రోగాలు కలవారు అమితంగా తింటే జబ్బు మరింత ఎక్కువవవుతుంది.

దీనియొక్క దుర్గుణాలకు విరుగుళ్ళు:— 1. ఉప్పు, 2. బెల్లం, 3. అరిక బియ్యం, 4. సజ్జాకారం, 5. కాక ఔషధములు, (పుల్లని పళ్ళకు.)

నారింజ జాతి పళ్ళలో దేని తొక్కలకషాయమైనా కడుపులోని వాతాన్ని వెడలిస్తుంది. అగ్ని మాంద్యాన్ని పైత్యాన్ని పోగొడుతుంది. మేహాన్ని అణస్తుంది. కషాయపు మోతాదు పూటకు అర అవున్సు మొదలు 1 ఔన్సు వరకూ రెండు పూటలా యివ్వ వచ్చును.

సేకరణ: ఆకుండి నారాయణమూర్తి.

రాగధార

...తకాయింది.

'అదేం లేదు అనూ! సమయానికి వచ్చిన నీ ఉత్తరం నన్ను రక్షించింది...నా మనస్సులో అప్పటి ఆవేశం, పిచ్చితనం అన్నీ పోయాయి. ఇప్పుడు నేనూ—నా ధర్మమూ మిగిలాము. అంతే!'

ఆమె నెట్లా ఓదార్చాలో నా కర్థం కాలేదు. ఆఖరికి మనసులోని మాట చెప్పాను. 'ఏ గాయాన్నయినా కాలమే మాన్పుతుంది మధూ! మనిషికి మమతలెంత ముఖ్యమో కుటుంబ గౌరవము, సాంఘిక మర్యాదలు అంత అవసరము. కాలాతీత వ్యక్తులుగా మసిలేవాళ్ళు చరిత్రను సృష్టించగలరేకాని కావల్సినవాళ్లకు మంచి చేయలేరు! అలా అహితంగా ప్రవర్తించి అన్నిటికీ అతీతుల మయ్యామనుకునేవాళ్ళు వివేకులు కారు. సంఘంలోని మార్పును ఆశించేవాళ్ళు సంఘానికి నచ్చచెప్పటం కూడ అవసరం అప్పుడే ఎవరి ఆశయాన్నయినా ఇంకొకరు సార్థించగలిగేది. నిచలితులైనవాళ్ళు ఏ కోరికనూ సాధించుకోలేరు. వీటన్నింటికీ ఆత్మబలం ముఖ్యం!...'

జరిగిందంతా కల అన్నట్లుగా శలవలు పదిరోజులు గడిపింది మాధవి.

దసరా పాటలు పాడుకొని మురిసిపోయాము. బుక్కాలు జల్లుకొని చక్కిలింతలతో చిన్నవాళ్లమైపోయాము. పప్పు బెల్లాలు మెక్కాలు పిల్లలకి పంచిపెట్టి గతస్మృతుల్ని నెమరు తెచ్చుకున్నాము.

మధూతో గడిపిన పదిరోజులు పది నిమిషాల్లా గడిచిపోయాయి. ఆమె కాలేజీకి వెళ్లిపోయింది. తిరిగి నేను నిత్యకృత్యాలలో మునిగిపోయాను.

అతను మళ్ళీ పుస్తకాలు తెచ్చి పి.యు.సి. కి చదవమన్నాడు. ఆనందంతో వాటినందుకున్నాను

పిన్నికి చిన్న చిన్న వాక్యాలు వ్రాయటం వచ్చింది. ఆమె ఇంటిలోని వస్తువుల పేర్లన్నీ వ్రాయగలదు. కొంతసేపు తీరిక దొరికితె చాలు కలం కాగితం పట్టుకొని కూర్చుంటుంది. ఆ స్థితిలో ఆమెను చూస్తే నాకెంతో ముచ్చటగా ఉండేది.

ఆరు నెలల క్రితం మా యింటిలోని పరిస్థితి ఎప్పుడయినా గుర్తుకు వస్తే ఎంతలో ఎంత మార్పు అని అనిపించి ఆశ్చర్యం కలిగేది.

(ఇంకా ఉంది)

భారత-సోవియట్ మైత్రి: ఇస్కస్ పాత్ర

భారత — సోవియట్ యూనియన్‌లవంటి రెండు మహత్తరదేశాల ప్రజలమధ్య సన్నిహిత మైత్రీ సంబంధాలను ఒక సాంస్కృతిక సంఘం విజయవంతంగా ఏర్పాటు చేసి, పెంపొందించగలదని 20 సంవత్సరాల ఇస్కస్ చరిత్ర తెలియ చేస్తోంది. శ్రీ కె. షెల్వంకర్ ఇటీవల ఒక ఉపన్యాసంలో పేర్కొన్నట్లుగా, ప్రజల హర్షామోదాలు పొందిన భారత—సోవియట్ శాంతి ఒప్పందంవంటి పరిణామాలు, భారత— సోవియట్ ప్రజలమధ్య స్నేహసంబంధాలు పటిష్టం కావడానికి, క్రమంగా అభివృద్ధి చెందడానికి దోహదం చేస్తాయి. భారత—సోవియట్ స్నేహం కాల పరీక్షలో నిలబడింది.

25 సంవత్సరాల క్రితం ఉభయ దేశాల మధ్య దౌత్యస్థాయిలో సంబంధాలు ఏర్పడక పూర్వమే, భారత—సోవియట్ సాంస్కృతిక సంఘ ఆవశ్యకతను ఉభయ దేశాలలోని నాయకులు, ప్రజలు గుర్తించారు.

1952 మార్చి 14 వ తేదీన డాక్టర్ బాలిగా, శ్రీమతి అరుణా అసఫాలీ, బొంబాయిలోని ఇతర ప్రజానాయకుల అధ్వర్యంలో భారత—సోవియట్ సాంస్కృతిక సంఘం ఆవిర్భావం చెందడానికి 'సోవియట్ యూనియన్ మిత్రులు' అన్న ప్రముఖ సంస్థ ఎంతగానో దోహదం చేసింది. భారత-సోవియట్ ప్రజల మధ్య సాంస్కృతిక అవగాహనను ఏర్పాటు చేయడమే ఈ సంఘం యొక్క ముఖ్యోద్దేశం. భారతదేశంలోని శాంతికాముక, దేశభక్తులందరికీ, వారి రాజకీయ సంబంధాలు ఎలా వున్నా, సోవియట్ ప్రజలతో స్నేహ సంబంధాలు పెంపొందించుకోడానికీ, ఈ సాంస్కృతిక సంఘం ఒక వేదిక రూపొందించింది సోవియట్ ప్రజల జీవనం, వారు సాధించిన విజయాలు గురించి తెలుసుకొనడానికి, సాంస్కృతిక సంఘం భారతదేశంలోని ప్రగతిశీల ప్రజలకు నూతన అవకాశాలు కలుగజేసింది.


అదే సమయంలో, సోవియట్ యూనియన్ గురించిన వివరాలను భారతీయులకు తెలియజేయడంలోనేకాక, సోవియట్ యూనియన్ నుంచి భారతదేశానికి వచ్చే సాంస్కృతిక పరమైన అంశాలను వ్యాప్తిచేయడంలో కూడా ఇస్కస్ ఒక ప్రధాన భూమిక నిర్వహిస్తోంది.

ఉభయదేశాల మధ్య ప్రతినిధి బృందాలు, యాత్రాబృందాల మార్పిడి ఏర్పాట్లతో పాటు ఉపన్యాసాలు, సదస్సులు. గోష్ఠులు, చర్చలు, బహిరంగ సభలు మొదలైన కార్యక్రమాలను ఇస్కస్. నిర్వహిస్తోంది. ఈ విధంగా ప్రజలలో ముఖ్యంగా యువకులలో సోవియట్ యూనియన్ గురించి తెలుసుకోవాలన్న ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది. ఫిలిం ప్రదర్శనలు, ఫోటో ప్రదర్శనలు ఎక్కడ ఏర్పాటు చేసినా అవి ప్రజల మనస్సులను చూరగొంటున్నాయి. ఇది భారతీయ యువకుల్లో రష్యన్ భాషను నేర్చుకోవాలన్న ఉత్సాహాన్ని కలుగజేస్తోంది. నగరాల్లో, పట్టణాల్లో ప్రజల జీవనంలో ఒక భాగంగా ఇస్కస్ రూపొందింది. సోవియట్ యూనియన్‌లో, వ్యవసాయదారుల, గ్రామీణ ప్రజల జీవన పరిస్థితులు తెలుసుకోవాలన్న ఉత్సాహాన్ని ఇస్కస్ భారతదేశంలోని గ్రామీణుల్లో కలుగజేస్తోంది. ఇస్కస్ భారత దేశంలోని అన్ని రాష్ట్రాలకు వ్యాపించింది. ప్రస్తుతం ఇస్కస్‌కు 700 శాఖలు వున్నాయి.

మన పండుగ దినోత్సవాలలో భాగంగా లెనిన్ శతజయంత్యుత్సవాలు అయ్యాయి. లెనిన్ పేరు కూడా, గాంధీ, నెహ్రూ, లాల్‌బహదూర్‌శాస్త్రి పేర్లలా ప్రజలలో ఎంతో ప్రాముఖ్యత సంపాదించుకుంది. ఈ ఉత్సవాలు ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేశాయి. గోర్కీ దినోత్సవం, గురజాడ వర్ధంతి, సాహితీపరుల మనస్సుల్లో ఒకేరకమైన ప్రభావం కలుగజేసింది. కొంత మంది ప్రముఖ ఇస్కస్ సభ్యులు, గోర్కీ, గురజాడల రచనలపై పరిశోధనాత్మక వ్యాసాలు వ్రాసు న్నారు.

భారత—సోవియట్ శాంతి, స్నేహ, సహకార ఒప్పందాన్ని ఒక్క ఇస్కస్ మాత్రమే కాక, యావత్తు దేశభక్త భారతీయులందరూ హర్షించారు. భారత — సోవియట్ మైత్రి, భారత జాతి తన స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోడానికి తోడ్పడుతుందన్న విషయాన్ని గుర్తించారు. సామ్రాజ్యవాద దురాక్రమణదారుల కాలం చెల్లిన ఆయుధమైన యుద్ధాన్ని ఈ రెండు శాంతికాముక దేశాలు అసహ్యించుకుంటాయి.

—డాక్టర్ పి. చిరంజీవినీకుమారి



శిక్షకురాలు శ్రీమతి ఎలిసబెత్ ఆలివర్‌తో చర్చిస్తున్న రాజవంశ క్రీడాకారిణి రాకుమారి అనీ. (రాయిటర్)



తమ్ముడి చేతిలోని కవరు చూసి "ఎక్కణ్ణుంచిరా కోటయ్యా ఉత్తరం?" అని అడిగింది రంగనాయకమ్మ.

"కవరుపైన సౌదామిని పేరే రాసి ఉంది. ఎవరో సినిమా వాళ్ళే పంపి ఉంటారు."

సంతోషంతో రంగనాయకమ్మ ముఖం వాటంతలుంది. కూతురి వంకచూస్తూ "అలైతే ఏదో సినిమాలో నీకు బుకింగు వచ్చిందన్న మాటేనేవ్! మద్రాసులో ఇంత కాలం మనం ఓపిక పట్టి ఉన్నందుకు వృధా కాలేదు".

సౌదామిని నవ్వుతూ, "వూహాల్ని గుర్రాల్లాగ పరిగెత్తనీయకప్పుడే! కవరు చించి అదేమిటో చూడనీ మావయ్యని!" అంది.

కోటయ్య, "ప్రియమైన నాన్నగారికి, నమస్కారములు—" అని చదివి, "ఇదేమిటీ 'నాన్నగారికి' అని ఉంది?" అని ఆశ్చర్యంతో ఆగిపోయాడు.

"పోస్టువాడు ఎవరి ఉత్తరమో పొరబాటున మనకిచ్చిపోయినట్లున్నాడు." అంది సౌదామిని.

కోటయ్య కవరు మీది ఎడ్రెస్సు, ఓసారి పరిశీలించాడు. "పోస్టుమాన్ పొరబాటేం లేదు. 'మిస్ కె. సౌదామిని' అని స్పష్టంగా ఉంది. మన ఇంటి నంబరూ, చిరునామా కరక్టుగానే ఉంది."

సౌదామిని కూడా చూసి, "అవును. చిత్రంగానే ఉంది." అంది.

"చిత్రానికేముందిలే. ఆరాసినాయన, ఎవరో తన తండ్రికి కూడా ఒకజాబు రాసి నీ ఎడ్రెసు రాసిన కవరులో ఆ ఉత్తరం పొరబాటున పెట్టేసి ఉంటాడు." అంది రంగనాయకమ్మ.

"ఉత్తరాలు తారుమారయాయన్న మాట" అన్నాడు కోటయ్య.

"ఐతే ఆయనెవరో తండ్రికి రాసుకున్న ఉత్తరం మనం చదవడమెందుకు?" అంది సౌదామిని.

"కవరు చింపడమైందిగా, చదవనీ!" అంది రంగనాయకమ్మ. కోటయ్య చదివేడు "ప్రియమైన నాన్నగార్కి నమస్కారములు. నా ఉత్తరానికి మీరు సమాధానం కూడా రాయడం మానేశారు. సినిమాల్లో చేరదామన్న సరదాకొద్దీ నేను మీతో చెప్పకుండా వచ్చేసినంత మాత్రాన మీకు నామీద ఇంత కోపం వస్తుందనుకోలేదు. నాకు ఈ కళపైన ఉండే అభిరుచిని మీరు అభినందించడానికి బదులు కోపగించారు. దానికేం లెండి., ఎవరి అభిప్రాయాలువారివి.. నేను ప్రస్తుతం రాయబోయేదేమిటంటే ఇక్కడికి వచ్చినప్పటినుంచీ నాకు సౌదామిని' అనే ఒక అభినేత్రితో పరిచయం, కలిగింది—"

ఆ ఉత్తరంలో తన ప్రసక్తి విని సౌదామిని నిర్ఘాంత పోయినది. "నాతోపరిచయం అంటాడేమిటి?"

కోటయ్య చదవడం సాగించాడు:"ఈ అమ్మాయిలో గొప్ప తార అయ్యే లక్షణాలన్నీ కనబడుతున్నాయి—"

ఆ ప్రశంసా వాక్యాన్ని వినడంతోనే రంగనాయకమ్మ, "నేను చెప్పేనుగా! నీకింకా ఛాన్సంటూ రాలేదుగాని, , వస్తే పేరు సంపాదించడ మెంతసేపు?" అంది.

కోటయ్య తర్వాత వాక్యం చదివేడు. "ఈ సౌదామినిని పెళ్లిచేసుకోవాలన్న దృఢ సంకల్పం నాకు కలిగింది."

సౌదామిని తెల్లబోయింది. "ఆ!ఏమిటీ? పెళ్ళా?" రంగనాయకమ్మ కూడా చెవులు రిక్కించుకు వినింది. కోటయ్య చదవడం పూర్తి చేశాడు. "నేను సినిమాలో చేరడానికి ఇష్టంలేనిమీకు ఈ వర్ణాంతర వివాహం అసలే రుచించదని నాకు తెలుసు. మీ యాభై ఎకరాల పొలంలో ఒక్క సెంటుఐనా నాకు ముట్టదని కూడా తెలుసు. నాకు మీ భూమి అక్కర్లేదు. మా దాంపత్యానికి మీరు అడ్డురాకుండా ఉంటే చాలు.....ఇట్లు మీకుమారుడు, చలపతి రావు."

సౌదామిని, "ఇదంతా రాస్త చలపతి రావుగారా?" అంది తికమక పడుతూ.

కోటయ్య , "అవును....ఐతే ఈ చలపతి రావుతో నీ పరిచయం పెళ్లిదాకా వచ్చిందన్నమాట! చెప్పేవేకాదూ!" అన్నాడు నవ్వుతూ.

సౌదామినికి కోపం వచ్చింది. "చెప్పడానికి ఏమైనా ఉంటేగదా. నిన్న ఆయన బస్సు స్టాండులో కనబడి, 'నమస్తే' అంటే 'నమస్తే' అనుకున్నాం. "మీకెక్కడైనా బుక్కింగు దొరికిందా?"అని అడిగాను మాట వరసకి. ఆయన 'లేదండీ. మీకేమైనా ఛాన్సు వచ్చిందా?' అన్నాడు. 'లేదు. ఐతే మన యిద్దరి అదృష్టం ఒకలాగే ఉందన్న మాట. తెచ్చుకున్న డబ్బు కూడా ఐపోతోంది. పోదాం పదవే అంటే మా అమ్మకింకా ఆశ వదల్లేదు.' అన్నాను. అప్పుడాయన, 'నాకూ ఇబ్బందిగానే ఉందండి డబ్బుకి' అని ఓ నిమిషం వూరుకుని, 'సౌదామినిగారూ, మీతో ఒక సంగతి చెబుదామనుకుంటున్నానండీ.' అని ముసిముసి నవ్వుతూ ఏదో చెప్పబోయాడు."

రంగనాయకమ్మ "ఇంకనేం? దాని అర్థం అదే!' అంది అంతా తెలిసిపోయినట్లు.

సౌదామినికి వళ్లు మండింది. "ఏమిటమ్మా ఆ అర్థం? నా నోట్లోంచి ఏమీ రాకుండానే అల్లుకుపోతావేం?" అంది.

కోటయ్య నవ్వుతూ "కోపమెందుకు సౌదామినీ? చలపతిరావు ఏమన్నదీ చెప్పు" అన్నాడు.

"ఏమి అనడానికీ ఏదీ? ఇంతలో నాకు బస్సు వచ్చేసింది. 'మీరు వెళ్ళండి. నేను చెప్పదలచిందంతా ఒక ఉత్తరంలో రాసి పోస్టు చేస్తాను. అప్పుడు మీకే బోధ పడుతుంది' అన్నాడాయన. నా దార్న నేను బస్సులో వచ్చేశాను."

రంగనాయకమ్మ అందుకుని, "ఇంటికి పోయి చలపతిరావు రాసిన ఉత్తరాలు తారుమారై నీకాతడు రాసిన ప్రేమలేఖ తండ్రికి పోయిందన్న మాట!" అంది.


"ఆ లవ్ లెటరు చూసి ఆ తండ్రి ఏమనుకుంటాడో?" అన్నాడు కోటయ్య.

"ఆ! ఏమనుకుంటాడులే! ఓ విధంగా ఆ లవ్ లెటరు ఆయన చేతిలో పడడమే మంచిదనిపిస్తోంది నామటుక్కి."అంది రంగనాయకమ్మ.

"ఎందుచేత?" అంది సౌదామిని.

"ఎందుచేత నేమిటి? తన కొడుకు నిన్ను ఎంతగా ప్రేమిస్తున్నదీ ఆ ఉత్తరం ద్వారా తెలుసుకున్నప్పుడు ఆయన మనస్సు కరిగి పోతుంది. మొదట కోపం వచ్చినా, తరవాత మీ పెళ్లికి ఒప్పుకోక పోడు."

"కొడుకు సినిమాలో చేరడానికి ఒప్పు



కోని తండ్రి వర్ణాంతర వివాహానికి ఒప్పుకుంటాడా?" అంది సౌదామిని.

"ఒకవేళ ఆ తండ్రి ఒప్పుకోక పోయినా ఈ ఉత్తరాన్ని బట్టి చూస్తే చలపతి మాత్రం నిన్ను తప్పకుండా పెళ్ళి చేసుకుంటాడనే నాకనిపిస్తోంది."

కోటయ్య కలుగజేసుకుని, "తండ్రి ఆస్తిలో సెంటు భూమి కూడా రాకపోతే, ఈ పెళ్ళి వల్ల మాత్రం ఏమిటి లాభం అక్కా?" అన్నాడు.

"భూమి ఎందుకు రాదురా?" అంది రంగనాయకమ్మ. "ఇవ్వనని మొదట భీష్మించుకు కూచున్నా ఏ తండ్రికైనా క్రమంగా కోపం అదే చల్లారి పోతుంది. ఏమైనా కొడుకు కొడుకే కదా! ఆస్తిని కొడుక్కి ఇవ్వక యేం చేసుకుంటాడు?"

సౌదామినికి నవ్వు వచ్చింది. "ఐతే ఇంక ఈ పెళ్ళి నిశ్చయమై పోయినట్టే నన్న మాట!"

"కాక మరి?"

"నా ఇష్టాయిష్టాలతో ప్రమేయమేమీ లేదా ఐతే?" అంది సౌదామిని నవ్వుతూనే.

"నీకిష్టం లేకపోవడమేమిటే పిచ్చిపిల్లా!" అంటూ లేచింది రంగనాయకమ్మ. "సిరి వచ్చి పడుతూంటే మోకాలు అడ్డు తారుటే? ఇలాంటి వెర్రి వూహాలకి పోయి ఏమాత్రం వెనకతీసినా చేజిక్కిన బంగారు

సౌదామిని

పిచిక కాస్తా ఎగిరి పోతుంది ఏమనుకున్నావో?"

*

చలపతి పోస్టు చేసిన రెండో కవరు బళ్ళారిలో ఉన్న అతని తండ్రి భానోజీరావు పంతులుకా మర్నాడు అందింది. ఆయన ఉత్తరాన్ని చదువుకోవడం పూర్తి చేసిన క్షణానికి భార్య రుక్మిణమ్మ ప్రవేశించి, "మన వాడి దగ్గర్నుంచేనా?" అని అడిగింది.

"అవును మనవాడి దగ్గర్నుంచే. మనకి మాత్రం కాదు."

"ఎవరికి రాశాడు మరి?"

"ఎవరో సౌదామినిట. సినిమాపిల్ల".

"సినిమా పిల్లా ? దానికెందుకు రాశాడండీ మన నాయన?"

"ఎందుకో విను." అంటూ పంతులు చదివేడు. 'కుమారి సౌదామినిగారికి—ఈ ఉదయం బస్సుస్టాండులో మీతో చెబుదామనుకున్న సంగతే రాస్తున్నాను. నేను కూడా మీ లాగే సినిమాలో చేరాలని వచ్చి అవకాశం దొరక్క భంగపడ్డాను. కదా. ప్రస్తుతం డబ్బు లేక చిక్కుగా ఉంది. మానాన్న గారికి రాస్తే నామీది కోపం కొద్దీ ఒక్క చిల్లి గవ్వకూడా పంపనన్నారు—"

రుక్మిణమ్మ అడ్డువచ్చి, "అయ్యోపాపం వాడేం ఇబ్బంది పడుతున్నాడో, సొమ్ము పంపకూడదుటండీ?" అంది.

భానోజీరావు పంతులు, "చివరిదాకా విను." అంటూ మళ్ళీ చదవడం మొదలు పెట్టేడు.

"ఆయన వద్దనుంచి సొమ్ము రాబట్టడానికి ఒక ఎత్తు వేశాను. బస్సుస్టాండులో మిమ్మల్ని చూసినప్పుడే మెరుపు లాగ ఈ ఆలోచన తట్టింది. నేను మిమ్మల్ని వివాహం చేసుకుంటున్నానని మా నాన్నకి ఇప్పుడే ఒక జాబురాశాను. ఆజాబు చూసుకోవడంతోనే ఆయన నేను నిజంగా కులభ్రష్టుడిని ఐపోతానన్న భయం కొద్దీ మీవద్దకి పరుగెత్తు కొస్తాడు మీరు నన్ను పెళ్ళి చేసుకోకుండా వదిలేస్తే ఎంత సొమ్మైనా మీకిచ్చుకుంటానని ప్రాధేయ పడతాడు. రెండు వేలో, మూడు వేలో—,ఎంతరాబట్ట గలిగితే అంతా ఆయనవద్ద రాబట్టండి. అందులో సగం మీకూ, సగం నాకూను —

పి. చలపతిరావు"

"డబ్బులేక ఇబ్బంది పడేవాళ్ళకి ఎటువంటి దుర్బుద్ధులైనా పుడతాయి." అని నిట్టూర్చింది రుక్మిణమ్మ.

భానోజీరావు పంతులు "అందరికీ పుడతాయా?" అన్నాడు కోపంగా. "సుపుత్రా కొంప తీకరా! అప్పట్లు ఇలాంటి ప్రబుద్ధులకే పుడతాయి! నన్ను బోల్తాకొట్టిద్దామనుకున్నాడు చవట నాగమ్మ!"

"ఎందుకంటే వాడివిాదంత కసి?సంగతి తెలిసింది కనుక వాడికి డబ్బు పంపించండి." అంది రుక్మిణమ్మ అనునయంగా.


ఆయన వెటకారంగా "పంపడమెందుకూ? స్వయంగానే పట్టుకెళ్ళి ఇస్తాను" అన్నాడు.


* * *

ఆ మరునాడే ఆయన మద్రాసు చేరుకున్నాడు. పాండీ బజారులో కాఫీహొటళ్ళ వద్ద చేరిన సినిమావాళ్ళను వాకబు చేయగా, "సౌదామిని" అన్న పేరుతో తార ఎవరూ లేదే" అన్నారు వాళ్ళు.

"ఆ అమ్మాయి సినిమాలో చేరాలని వచ్చింది. ఇంకా అవకాశం దొరికినట్టు లేదు" అని కొడుకు ఉత్తరాన్ని బట్టి తెలిసిన సంగతిని వివరించాడు భానోజీరావు పంతులు.


"ఓహో, అలాగా? అమధ్య ఒక





మీ ముఖముపైనను, మెడపైనను, ముఖ్యముగా తరుకు ఎక్కువగా ఉన్న భాగాలపైనను. దీనిని మెల్ల మెల్లగా రుద్దండి. రాసుకున్న జాడే లేకుండా అది మాయమై పోతుంది. మీ ముఖములోని తరుకును పీలి పిడలను తనతో పాటే దాచి ఉంచుతుంది. మీ ముఖమును సున్నగా, తరుకు లేకుండా స్వభావ సిద్ధంగా ఉంచుతుంది. మీ ముఖముపై రోజంతా ఉన్నా తేలికగా హాయిగా ఉంటుంది. మీ మేకప్ ఎండి పోకుండా కాలిక శోభ్యరకుండా చేస్తుంది మీ ముఖముపై అరిగి జిడ్డు మరకలు ఏర్పడకుండా చేస్తుంది. మీ ముఖానికి ఇంత మేలు చేస్తుంది. కాని తాను మాత్రం బయటకు కనిపించదు.

ఇదే ఆడంబరరహితమైన మేకప్ యొక్క ప్రత్యేకత, స్వాభావిక రూపము యొక్క సౌందర్యత.



బినాకా® వ్యానిషింగ్ క్రీమ్

mcm/cv/16a tel

అమ్మాయి మారయరటికి వచ్చింది సిఫారసు చేయమంటూ. 'పేరు 'సౌదామిని' అని చెప్పినట్లే జ్ఞాపకం.''అంటూ వారిలో మ్యూజిక్ డైరెక్టరు ఒకతను ఆమెబసకు ఆనవాళ్లు చెప్పేడు.

భానోజీరావు పంతులు రంగనాయకమ్మను చూడడంతోనే పూర్వ పరిచయం ఉన్నవాడిలా ఎంతో చనువు నటిస్తూ మాట్లాడేడు. ''మీ అమ్మాయికిమావాడు రాసిన ఉత్తరం తారుమారై నాకుచేరడం చాలా మంచిదే ఐంది సుమండీ. ఏమంటే మా చలపతిరావుకి మీ సౌదామినిమీద ఎటువంటి అనురాగమూ, ప్రేమా ఉన్నాయో నాకు అర్థమైంది.''

రంగనాయకమ్మేం తక్కువది కాదు. ''మా సౌదామిని కూడా చలపతిగారిని అంతగాఢగానూ ప్రేమించిందండీ అన్నగారూ! 'ఎటొచ్చి నేనే 'వారెక్కడ?మన మెక్కడే?' అంటూ నిరుత్సాహపరచబోయాను....ఏమిరా తమ్ముడూ''అంటూ కోటయ్య వైపు తిరిగింది.

''అవును . పరిపరి విధాల చెప్పేం'' అంటూ వంత పలికేడు కోటయ్య.

భానోజీ రావు పంతులు వాళ్ల మాటలు నమ్మినట్లే నటిస్తూ, ''అలాగా?కాని అమ్మాయిని అలా నిరుత్సాహ పరచడం దేనికి? వాళ్లు అన్యోన్యంగా అలా, ప్రేమించుకున్నప్పుడు ఆ పవిత్ర ప్రేమకు మనం అడ్డురాకూడదు.'' అన్నాడు.


రంగనాయకమ్మ సంబరపడుతూ''తమ్ముడూ చూశావ్రటా పంతులుగారెంత సంస్కార పరులోనూ. ఈ సంగతి తెలుసుకోలేక చలపతిగారు అనవసరంగా భయపడిపోయారు....అన్నయ్యగారూ, మీరు మా సంబంధానికి ఒప్పుకోరేమోనని సందేహించారండీ మీ అబ్బాయి. ఆయన మీకు రాసి పొరబాటున మాకు పంపిన ఉత్తరం చూస్తే ఆయన పడ్డ అపోహ తెలుస్తుంది'' అంది.

''ఎందుకూ, నాకు ఏవిధమైన అభ్యంతరం లేదని మీ ఎదురుగానే మావాడితో చెప్పేస్తాను. వాడి బసకి వెడదాంరండి'' అన్నాడు భానోజీరావు. ''కోటయ్యగారూ! ఒక టాక్సీని రప్పించగలరా?''

''ఓ అలాగేనండి'' అంటూ కోటయ్య

సౌదామిని

వెడుతూ సౌదామితో రహస్యంగా''ఏమి అదృష్టవే నీది!'' అన్నాడు. సౌదామిని వెళ్లిగానే, ''ఐతే మావయ్యా, అక్కడా అక్కడా చూడడం తప్ప ఎటువంటి వాడో తెలియని ఈ చలపతిగారిని నేను



పెళ్లిచేసుకోవలసిందే అంటావా?''అంది.

''ఆ! విధిగా చేసుకోవలసిందే! కల్యాణం వచ్చినా కక్కువచ్చినా ఆగదుగా మరి!''

చలపతి లాడ్జిముందు టాక్సీలోంచి ఆ నలుగురూ దిగేరు. కోటయ్యే, ''చలపతి రావుగారూ,'' అంటూ తలుపు తట్టేడు. తలుపు తెరిచి తండ్రిని చూడడంతోనే చలపతి నిర్ఘాంతపోయాడు. భానోజీరావు పంతులు అది గమనించనట్లు అప్యాయంగా ''ఏమిరా నాయనా, కులాసాగా ఉన్నావా?'' అన్నాడు.

''ఆ. అమ్మ క్షేమంగా ఉందా?''

''క్షేమమేరా నాయనా....ఇంటికబుర్లన్నీ మనం తరవాత సావకాశంగా చెప్పుకోవచ్చు. మొదట నీపెళ్లి వ్యవహారం సెటిల్ చేసి ఈ పెద్దమనుష్యుల్ని పంపేద్దాం.''

తండ్రి మాటలు వినడంతో చలపతి తనలో, ''ఆ డబ్బేదో అక్కడే గుంజుకుని పంపెయ్యక ఈయన్ని ఇక్కడిదాకా తీసుకు వచ్చారెందుకో వీళ్లు?''అనుకున్నాడు.

భానోజీరావు, ''నాయనా, ఈసౌదామినిని నువ్వు ప్రేమించావని నీ ఉత్తరం వల్ల తెలుస్తోంది. ఈ అమ్మాయి కూడా నిన్నే ప్రేమించిందని వీరంతా చెబుతున్నారు. ఏమండీ కోటయ్యగారూ, అంతేనా?''

''అంతేనండి.''

''నాకెంతో సంతోషంగా ఉందిరా అబ్బాయ్.'' అన్నాడు భానోజీరావుపంతులు ''మీ అమ్మా నేనూ కూడా చిన్నప్పుడు ఇలాగే ఒకళ్ల నొకళ్లం ప్రేమించుకుని పెళ్లి చేసుకున్నాం.''

చలపతి తనలో ''అంతా అబద్ధం, ఏదో కొంప మునుగుతోంది!'' అనుకున్నాడు.

''నువ్వు కూడా అలాగే చేసుకుంటున్నందుకు నాకూ మీ అమ్మకి చాలా ఆనందంగా ఉంది. నా సలహా ఏమిటంటే పెద్దహడావిడి ఏమీ లేకుండా మీరిద్దరూ రిజిస్టర్ మారేజి చేసుకుంటే మంచిది.'' అన్నాడు భానోజీరావుగారు. రంగనాయకమ్మ సంతోషం వెలిబుచ్చుతూ, ''అదే మంచిది అన్నగారూ, సింపులుగా తెమిలిపోతుంది. ఏమిరా కోటయ్యా?''

''అవును. బెడద లేకుండా సింపులుగా

తెమిలి పోవడమే మంచిది.'' అనేసికోటయ్య వేనగోడలిని, ''మంచి ఛాన్సు కొట్టేవే సౌదామినీ'' అని అభినందించాడు.

ఆమాటలు వినడం తోనే రంగనాయకమ్మకి సౌదామిని జాతకం జ్ఞాపకం వచ్చింది. ''ఇది చాలా అదృష్టవంతురాలని జ్యోతిష్కుడు గారు చెప్పేరుకాదూ మరి!''

కోటయ్య ఉండబట్టలేక, ''అదృష్టం లోనూ కాస్తానా అక్కా? యాభై ఎకరాలు'' అన్నాడు భానోజీరావు పంతులు''యాభయ్యే కాదు కోటయ్యగారూ, ఈ మధ్య మళ్లీ మరొక పుట్టెడు భూమికొన్నాను.''అన్నాడు. రంగనాయకమ్మ ''అలాగాండీ'' అంటూ కూతురి అదృష్టానికి మరోసారి పొంగి పోయింది. చలపతికేసి చూసి, ''ఏమండీ అల్లుడుగారూ, మీరేమీ మాట్లాడరేం?' అంది.

చలపతి మొహం తెల్ల కాగితంలాఉండడం చూసి రంగనాయకమ్మ ఆశ్చర్యపోతూ, ''అదేమిటీ, అలా ఉన్నారు?''అంది. కోటయ్య, ''ఏమండీ,ఒంట్లో బావుండలేదా'' అని ప్రశ్నించాడు. ''ఏమిరా నాయనా?'' అని ఆదుర్దా నటించారు భానోజీరావుగారు.

చలపతి దుఃఖం ఆపుకుంటూ,''నాన్న గారూ, క్షమించాలి!'' అన్నాడు.

''ఏమిట్రా బాబూ, ఎందుకు?''

''నాబుద్ధి గడ్డి తింది. మిమ్మల్ని మోసం చేసి డబ్బు రాబట్టాలనుకున్నాను. ఈ నీచులతో గూడు పుఠాణి చేసి నందుకు బాగా శాస్తి ఐంది!''

రంగనాయకమ్మకేం అర్థం కాలేదు. ''గూడుపుఠాణి ఏమిటి?''


''నీచులంటాడేమిటి? ఎవర్ని?''అన్నాడు కోటయ్య.

''ఎవర్నా? మిమ్మల్నే!'' అంటూ చలపతి గద్గదస్వరంతో, ''నాన్నగారూ, వినండి. చేసిన పాపం చెప్పేస్తాను. ఈ సినిమా అమ్మాయిని పెళ్లి చేసుకుంటానంటే మీరు ఒప్పుకోరనీ, మావాణ్ణి వదిలిపెట్ట వలసిందని మీరు వచ్చి వీళ్లని బ్రతి మాలుతారనీ అనుకున్నాను. మీరలా వచ్చి ప్రాధేయ పడ్డప్పుడు మీదగ్గర్నుంచి డబ్బు లాగమని ఈ సౌదామినికి రాశాను. వీళ్లు నన్ను లోకువ కట్టి ఆయాభై ఎక రాలకోసం ఈ సౌదామినిని నాకు కట్టిపెట్ట డానికి సిద్ధమవుతున్నారు!'' అన్నాడు.

రంగనాయకమ్మ ఉగ్రురాలై,''నాన్సెన్స్! ఏమన్నావ్? నీ యాభై ఎకరాలకోసమూనా'' అంది.

భానోజీరావు పంతులు తాపిగా, ''యాభయ్యేకాదు రంగనాయకమ్మగారూ, మరో ఎనిమిది ఎకరాలు కూడా కొన్నా నని చెప్పేనుగా.'' అన్నాడు.

''ఎనిమిదికాదు ఎనభై కొనుక్కోండి,



2354B/1 TEL

మాకెందుకు? మధ్య మేమేదో చేశా మంటాడేమిటి? ఏదిరా కోటయ్యా, ఆ ఉత్తరం?" అంటూ తీసుకుని రంగ నాయకమ్మ దాన్ని చలపతిముందుపడేస్తూ "ఈ ఉత్తరం రాస్త నువ్వేకదా" అని గద్దించింది.

చలపతి ఆఉత్తరం చూసి, "ఇదిమా వాన్నకి రాసిన జాబు. సౌదామినికి రాసిన ఉత్తరం చూపించండి. యధార్థం తెలు స్తుంది." అన్నాడు.

భానోజీరావుపంతులు, "అబ్బాయ్, జరి గిన సంగతి చెపుతావిను. నువ్వు సౌదామినికి రాసిన ఉత్తరం తారుమారై నాకుఅందింది. అందులో నువ్వు తలపెట్టిన గూడు పుఠాణి సంగతి తెలియక వీళ్లు అదేదో లవ్ లెటరయి ఉంటుందని వూహించి మన్ని ప్రేమించడం మొదలు పెట్టేరు." అని తనజేబులోంచి చలపతి సౌదామినికి రాసిన ఉత్తరాన్ని తీశాడు. "రంగనాయ కమ్మగారూ, ఈ ఉత్తరం చదవండి. మావాడు మీ అమ్మాయిని ఏంతవరకూ ప్రేమించేడో తెలుస్తుంది!" అంటూ దాన్ని ఆమెకు అనదించేడు.

రంగనాయకమ్మ ఆ ఉత్తరం చదివి మండి పడుతూ, "ఏం మర్యాదస్తుడవయ్యా చలపతీ! నీతో లాలోచీ ఐ మీనాన్న దగ్గర డబ్బు లాగడానికి మేమంత చెత్తా కారీ మనుషులమనుకున్నావా?....మామానాన మమ్మల్ని ఉండనివ్వక పని గట్టుకుని పిలిచి ఇలా అవమానపరుస్తారా?" అంది.

అంతా చూస్తూ ఉండిపోయినసౌదామిని కలుగ జేసుకుని, "అమ్మా, సంగతేమిటో తెలుసుకోకుండా గాలిమేడలు కడుతూ పోయినందుకు బాగా అయిందిలే మనకి శాస్తి!"అంది. ఆమె కంఠంలో కాఠిన్యం ఏర్పడింది. కోపంతో ముఖం ఎర్రబడింది "చలపతిరావుగారూ, మీరు మమ్మల్ని 'నీచులు' అని కదూ అన్నారు? ఎవరు నీచులైందీ ఈ ఉత్తరంలో లిఖితపూర్వ కంగా కనబడుతూనే ఉంది! కన్నతండ్రికి ఇలా ద్రోహం తలపెట్టిన మీనైచ్యం మీతో ఆగక నన్ను కూడా ఈ బురదలోకి లాగింది!" అంది.

భానోజీరావు పంతులు "శభాష్ సౌదా మినీ" అని మెచ్చుకున్నాడు. "కోటినరహాలి కిమ్మత్తు చేసేమాట అన్నావు! నువ్వేవం చవకబారు మనిషివనుకుని పొరబడ్డాను. అందుకు క్షమాపణ కోరుకుంటున్నాను.. నీ ఔచిత్యం నాలో మార్పు కలిగించింది నాకింక కులంతో పనిలేదు. మావాడికి అభ్యంతరం లేకపోతే, నిన్ను నాకోడలిగా చేసుకోవడానికి నేను అడ్డు చెప్పను."


"క్షమించాలి పంతులుగారూ! ఈనాడు తండ్రికి దగా తలపెట్టిన చలపతిగారు రేపు భార్యని బోల్తాకొట్టించడానికి వెను దియ్యరు.....ఈయనను నేను భర్తగా అంగీకరించలేను..... అమ్మా, పద. రా మావయ్యా" అంటూ వాళ్లని తీసుకుని వెనక్కి తిరిగిచూడకుండావెళ్లిపోయింది సౌదా మిని. ●

FREE! ఉచితం!

అడ్డుగా నున్న పాపపు గోడ

"రక్షింప నేరక యుండునట్లు యెహోవా హస్తము కురుచగాలేదు. వినినేరక యుండునట్లు ఆయన చెవులు మందముకాలేదు. మీ దోషములు మీకును, మీ దేవునికి అడ్డముగా వచ్చెను. మీ పాపములు ఆయన ముఖమును మీకు మరుగు పరచెను. కనుక ఆయన ఆలకింపకున్నాడు" యెషయా. 59—1.2.

విలువ గల పుస్తకములు ఉచితముగా పొందవలెనన్నను, బైబిల్ పరిశోధన పై చక్కని సర్టిఫికేట్ పొందగోరినను మీ చిరునామా మాకు తెల్పండి. పోస్టు ఖర్చులు మావే. **ఎస్. జాన్ డేవిడ్, విరీకుణ, బాక్సు, 12, చిలకలూరి పేట, గుంటూరు జిల్లా.** A. M. G,





మోహన్ కుమార్

జమున

'ఆయామ్ వెరీ ప్రవుడాఫ్ ఇట్'' అన్నారు జమున. 'పండంటి కాపురం' సెట్స్‌లో, ఆ చిత్రంలోని తన పాత్ర గురించి, చెబుతూ..... ఆమె నటించిన 'తాసిల్దారు గారి అమ్మాయి' ఇటీవల శతదినోత్సవం జరుపుకున్నది. ఆ తర్వాత విడుదలయిన 'కలెక్టర్ జానకి' వసూళ్లలో రోజురోజుకీ పెరుగును సూచిస్తూ శతదినోత్సవానికి ముందడుగు వేస్తున్నది.

జమున ఇదివరలో పెక్కు చిత్రాలలో నటించినప్పటికీ ఈ రెండు చిత్రాలలోనూ ఆమె పోషించిన పాత్రలు ఎంతో వైవిధ్యం కలిగినటువంటివి. క్లిష్టమయిన 'కలెక్టర్ జానకి' పాత్రపోషణపట్ల శ్రద్ధాసక్తులు కనబరచి రక్తి కట్టించారు.



జమున

"నేను చలనచిత్ర సీమలోకి నటిగా అడుగుపెట్టి రెండు దశాబ్దాలు దాటుతున్నా, ఇంతవరకు 120 చిత్రాలకు మించి నటించినా— ఇంతకుముందు ఏ చిత్రంలోనూ నటించని పాత్ర నాకు 'పండంటి కాపురం'లో లభ్యమయింది. అపూర్వమయిన యీ పాత్రపోషణ చేసే అవకాశం నాకు కలిగినందుకు నటిగా నేనెంతో గర్వపడుతున్నాను'' అన్నారు జమున.

నిజమయిన ఆర్టిస్టుకి చక్కని కేరెక్టరు లభించటం కన్న కావలసిందేమున్నది? .... పండంటి కాపురంలో జమున పోషిస్తున్న పాత్రపేరు —రాణీమాలినీదేవి.

ప్రభాకరరెడ్డి కొత్తకథ!

"నో డెప్త్ హేజ్ డన్ సచ్ ఎ కేరెక్టర్ **ఆన్ ది ఇండియన్ స్క్రీన్''** అన్నారు డాక్టర్ ప్రభాకరరెడ్డి — రాణీ మాలినీదేవి పాత్ర గురించి మాట్లాడుతూ. ఈ చిత్ర కథను ఆయనే రూపొందించారు. విజయవంతంగా నడచిన 'పచ్చనిసంసారం' చిత్రానికి కూడా శ్రీ ప్రభాకరరెడ్డే కథ రాశారు. ఆ చిత్రానికి ఉత్తమ కథకునిగా ఆయన గత సంవత్సరం బహుమతి బడసిన సంగతి పాఠకులకు విదితమే!

శ్రీ ప్రభాకరరెడ్డి నటుడిగానే చాలామందికి తెలుసు. ఎం.బి.బి.యస్. పాసయి, డాక్టరు వృత్తిని చేపట్టక యాక్టరు అయ్యారు. లలిత కళల పట్ల ఆయనకు గల మక్కువే అందుకు కారణమని వేరుగా చెప్పనక్కరలేదు. తెలుగు సాహిత్యంలో చక్కని కృషి చేసి, కథకుడికి కావలసిన అర్హతలు సంపాయించుకున్నారు ప్రభాకరరెడ్డి. వ్యక్తిగా నాకు తెలిసినంత వరకు



ప్రభాకరరెడ్డి

మనసులో కలిగే భావాలను మనసులోనే దాచుకుంటారు. అవసరమనుకున్నప్పుడు పేపరు మీద పెడతారు. వాటిని పబ్లిక్ చేసి పత్రికలకు పంపే అలవాటు లేదాయనకు. సినిమాకు కావలసిన కథ గురించే శ్రీ రెడ్డి ఆలోచిస్తారు.

"ఇది పూర్తిగా కొత్తదనాన్ని సంతరించుకున్న కథ. కరుణ, అనురాగం, దర్పం, విప్లవధోరణి—యీ కథలోని ప్రధానపాత్రల స్వభావం. ప్రతిపాత్రకూ ఒక ప్రయోజనం ఉంది. ఒక ప్రత్యేకత ఉంది. అందుకే యిది ప్రయోజనాత్మకమయిన ఇతివృత్తమని చెప్పటానికి సాహసిస్తున్నాను!'' అన్నారు, ప్రభాకరరెడ్డి.

తన భావాలపట్ల, కథపట్ల, ఆయనకి



శ్రీదేవి

ప్రగాఢమయిన విశ్వాసం ఉన్నది. ఇప్పుడు ఆయన వద్ద సినిమాకని రాసిన మరోకథ సబ్జెక్టు 'రామరాజ్యంలో రక్తపాతం' కూడా రెడీగా ఉన్నది. 'పండంటికాపురం' పూర్తి అయినతర్వాత అది జయప్రద పిక్చర్స్ పతాకం క్రిందనే నిర్మింపబడవచ్చును.


శ్రీదేవి

సినిమాతారలు స్టూడియోకి వచ్చేటప్పుడు తమకూడా కార్లలో కుర్చీలు తెచ్చుకోవడం పరిపాటి. స్టూడియోవాళ్లిచ్చే కుర్చీలలో కూచోవటం కష్టమనో లేక తమకొక ప్రత్యేకత ఉండాలనో, సౌకర్యవంతంగా ఉంటాయనో ఆ కుర్చీలను తెచ్చుకుంటారు. అవి అల్యూమినియం ఫ్రేములో నైలాన్ పట్టెడలలో ఉంటాయి. మామూలు పిల్లోకవర్ గుడ్డలో అంభాగపు

(64వ పేజీ చూడండి)

యన్. టి. ఆర్. తో ఇంటర్వ్యూ

ఇటీవల శ్రీ యన్. టి. రామారావును, వారి కార్యాలయంలో కలుసుకున్నపుడు ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా కనిపించారు. "తిరుపతి శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం ఎపుడు ప్రారంభిస్తారు?" అని నే నడిగిన ఒక ప్రశ్నకు శ్రీ యన్. టి.ఆర్. సమాధానం యిస్తూ "ఆ చిత్రం ప్రారంభిస్తామని ప్రకటించాం. శ్రీ పుల్లయ్యగారు (పద్మశ్రీ పిక్చర్సు) నన్ను కలిసి 'ఇదివరలో రెండుసార్లు ఆ చిత్రాన్ని నేను నిర్మించాను. ఈసారి కూడా నాకు తియ్యాలని వుంది. మీరు అంగీకరిస్తే మీతోనే నేను తీస్తాను!' అని అడిగారు. నేను అంగీకరించాను. అందుచేత నే నా చిత్రనిర్మాణాన్ని డ్రాప్ చేసుకోవటం జరిగింది" అన్నారు.



విరామసమయంలో కుమారునితో ముద్దు ముచ్చట్లు.

ప్రస్తుత చిత్రం వివరాలు

నిర్విరామంగా షూటింగ్ జరుగుతున్న వారి ప్రస్తుత చిత్రం 'కులగౌరవం' గురించి శ్రీ రామారావు ముచ్చటిస్తూ "సగానికి పైగా తయారయింది. మే నెలకల్లాపూర్తి అవుతుంది" అని చెప్పారు. ఈ చిత్రంలో ఆయన వైవిధ్యం కలిగిన తాత, తండ్రి, కొడుకు— మూడు భూమికల్ని పోషిస్తున్నారు. మనిషి జన్మలోని యీ మూడు పరిణామ దశల్ని మూడువేషాలుగా విభజించి నటిస్తున్నారు యన్. టి. ఆర్. ఆపాత్రల పోషణ పట్ల ఆయన తీసుకుంటున్న శ్రద్ధ గణనీయమయినది.

కులగౌరవం తర్వాత...?

"కులగౌరవం తర్వాత మీరు ఆరంభించబోయే చిత్రమేమిటి?" అని అడిగినపుడు "ఇంకా ఇదమిద్ధంగా 'ఫలానా' అని నిశ్చయించుకోలేదు" అన్నారు యన్.టి. ఆర్.

ఆయనవద్ద ప్రస్తుతం శ్రీరామపట్టాభిషేకం, చాణక్యశపథం, అల్లూరి సీతారామరాజు స్క్రిప్టులు రెడీగా ఉన్నాయి. శ్రీ డి. వి. నరసరాజు రచన చేసిన 'తమ్ముడిపెళ్లి—మామభరతం' స్క్రిప్టు కూడా రామారావుగారి దగ్గర సిద్ధంగా ఉంది. నలుపు—తెలుపుల్లో నిర్మించబడుతున్న 'కులగౌరవం' తర్వాత యన్. టి. ఆర్ ఏది నిర్మిస్తారో చెప్పటం కష్టమే అయినా, 'తమ్ముడిపెళ్లి—మామభరతం' నిర్మించబడవచ్చునని ఈ విలేఖరి భావన.

చిత్రాల ప్రోగ్రెస్

యన్. టి. ఆర్. నటిస్తున్న చిత్రాలలో — 'శ్రీ కృష్ణాంజనేయయుద్ధం' మే 11 న కొత్త డిస్ట్రిబ్యూషన్ సంస్థ "తారకరామా ఫిలింస్" ద్వారా విడుదలవుతుంది. ఈ సంస్థ ద్వారా విడుదలయ్యే తొలి చిత్రం యిదే! జూన్‌లో 'దేశోద్ధారకులు' వర్ణచిత్రం వస్తుంది. ఆగస్టులో

మీకు తెలుసా?

నిర్మాత వాసంతి, తమిళనాడు డిప్యూటీ స్పీకర్ శ్రీనివాసన్ గార్ల వివాహం ఏప్రిల్ 3వ మద్రాసు ముఖ్యమంత్రి తిరు. కరుణానిధి అధ్యక్ష్యంలో వైభవోపేతంగా జరిగింది.

'బీదలపాట్లు' విడుదల సందర్భంగా ఏ. ఎన్. ఆర్. ఆర్ట్స్ అసోసియేషన్ సభ్యులు [కాకినాడ], బీదలకు అన్నదానం చేసారు.

తెలుగు నటి రేఖ [పుష్పవల్లి కుమార్తె] శివాజీతో రెండు తమిళ చిత్రాల్లో నటించగలదట.

హిందీ నటుడు జితేంద్రను జీతూ అని పిలుస్తారట.

రుషీకపూర్‌ని ముద్దుగా చింటూ అని పిలుస్తారట.

హిందీ నటి మీనాకుమారి తన 41వ యేట, లివర్ వ్యాధి ముదిరి అకాల మరణం చెందింది. ఈమె ఉర్దూలో కవిత్వం వ్రాసేదికూడా.

వారి స్వంత చిత్రం 'కులగౌరవం', ఆ తర్వాత వాసువిూనన్‌గారి వర్ణచిత్రం విడుదల అవుతాయి. రామారావుగారు నటిస్తున్న కొత్తచిత్రాలలో యస్. వి. యస్. వారి 'డబ్బుకు లోకందాసోహం' షూటింగ్ ముహూర్తం మార్చి 21న, త్రివేణివారి 'బడిపంతులు'కు రికార్డింగు ముహూర్తం మార్చి 27న జరిగాయి. రామారావుగారు నటించనున్న మరిమూడు చిత్రాలు రానున్న నెలల్లో సెట్స్‌కి వెళతాయి. వాసువిూనన్ గారి వర్ణచిత్రంలోను, 'డబ్బుకులోకం దాసోహం' లోను ఆయన ప్రక్కన నాయిక జమున.

— మోహన్ కుమార్

సినిమా

మహాబలిపురంలో హెలికాప్టర్ ఫైటింగ్!

మద్రాసుకు 20 మైళ్ల దూరంలో మహాబలిపురం వుంది. చరిత్ర ప్రసిద్ధి చెందిన స్థానవిశేషం వున్న మహాబలిపురంలో ఏప్రిల్ 12, 13 తేదీల్లో హెలికాప్టర్ల ఫైటింగు జరిగింది. ఈ వింత దృశ్యాన్ని చూడడానికి వందలాది జనం వచ్చారు.

ఫైటింగు ఎవరెవరికి జరిగిందో తెలుసా? అక్కినేనికి, నాగభూషణానికీ. ఏ చిత్రంకోసం యీ యుద్ధం జరిగిందో మీకు తెలియాలిగా. జగపతి ఆర్ట్ పిక్చర్స్ కలర్‌లో నిర్మిస్తున్న 'బంగారు బాబు' కోసమే. 'దసరాబుల్లోడు' ఫేం. వి. బి రాజేంద్రప్రసాద్ నిర్మిస్తూ, దర్శకత్వం వహిస్తున్న మరొక వెరైటీ చిత్రమే 'బంగారు బాబు.'

టైటిల్ పాత్రను నాగేశ్వరరావు పోషించే యీ చిత్రంలో వాణిశ్రీ, రమాప్రభ; నాగభూషణం, రాజబాబు, ఎస్వీ రంగారావు (అతిథి) ముఖ్య భూమికలను ధరిస్తున్నారు. టెక్నికల్ యూనిట్ అంటారా .. 'దసరాబుల్లోడు' విజయానికి కారకులయిన వాళ్లందరూ వున్నారు. విడుదల: అన్నపూర్ణా.

జగపతిలో జయంతి!

'కలెక్టరు జానకి' విడుదలకు ముందే జగపతి అధినేత జయంతిని 'బంగారు బాబు'లోని ఒక ప్రధానపాత్రకి నిర్ణయించడం జరిగింది. చిత్రంలో ప్రేక్షకుల సానుభూతిని అందుకునే క్లిష్టమైన పాత్ర యీమెకు దక్కింది. ఈ చిత్రం విడుదలయితే, జయంతి (నటిగా) అంతస్తు ఎంత పెరుగుతుందన్న విషయాన్ని ప్రేక్ష



* కృష్ణాంజనేయయుద్ధం'లో రామారావు, వాణిశ్రీ



'మానవుడు—దానవుడు'లో శారద, శోభన్‌బాబు.

సినిమా

...కుకే నిర్ణయిస్తారు.

'కలెక్టరు జానకి' చిత్రంలో జయంతి సహజమైన నటన ఆంధ్ర ప్రేక్షకులను ఆకట్టుకుంది. తమిళ ప్రతిలో కూడా ఆదే పాత్రను జయంతి పోషించి, రాణించింది. తెలుగులో అంతకంటె బాగా చేసిందని అన్న పేరును సంపాయించుకొంది.

జయంతి నటనలో ఈజీ వుంది. తమిళనాడులో ఆమె నటనపై విపరీతమైన మోజు వుంది. ఆమెకు సరిపడ్డ పాత్రలనిస్తే, జయంతి తప్పక రాణిస్తుందని నిరూపించింది.

జగపతి లాంటి వుత్తమసంస్థలో, 'నటసామ్రాట్'తో నటించే అవకాశం వచ్చిన జయంతి తన సత్తా యేమిటో చూపించాలి.

సినిమా డైరీ

● త్రివేణీ ప్రొడక్షన్స్ 'బడిపంతులు' చిత్రం ఏప్రిల్ 3వ వాహినీలో ప్రారంభమైంది. పూర్ణా జి. కామరాజు స్విచ్ ఆన్ చెయ్యగా త్రివిక్రమరావు క్లాప్ కొట్టారు. ఎన్టీరామారావు, అంజలిదేవి, రామకృష్ణ, కృష్ణంరాజు, సూర్యకాంతం మరియు జయంతి పాల్గొన్నారు. పి. చంద్రశేఖర్‌రెడ్డి దర్శకుడు

● సుందరం మూవీస్ 'ఊరికి ఉపకారి' షూటింగు ఏప్రిల్ 4 నుండి 8 వరకు హార్స్లీ కొండల్లో జరిగింది చలం—ఆరతి పాల్గొన్నారు దాసు దర్శకుడు

● మమతా ప్రొడక్షన్స్ 'కాలంమారింది' చిత్రంలో గుమ్మడి, అంజలీదేవి, సూర్యకాంతం శోభన్—శారదలు పాల్గొన్న దృశ్యాలను ఏప్రిల్ మొదటి వారంలో దర్శకుడు కె. విశ్వనాథ్ చిత్రీకరించారు

● పద్మశ్రీ పిక్చర్స్ ఈస్ట్‌మన్‌కలర్ చిత్రం షూటింగు ఏప్రిల్ 3 నుండి 10 వరకు సారథిలో జరిగింది అక్కినేని, వాణిశ్రీ, గుమ్మడి, లక్ష్మి అండ్ రంగారావు పాల్గొన్నారు. వి. మధుసూదనరావు దర్శకుడు.

● జగపతి ఆర్ట్ పిక్చర్స్ కలర్‌చిత్రం 'బంగారుబాబు' షూటింగు ఏప్రిల్ 12వ ప్రారంభమవుతుంది. నాగేశ్వరరావు, నాగభూషణం, వాణిశ్రీ, రమాప్రభ, రాజబాబు పాల్గొంటారు. దర్శకుడు వి.బి. రాజేంద్రప్రసాద్.

● మాధవీ ఆర్ట్ ప్రొడక్షన్స్ 'వంశోద్ధారకుడు' ఏప్రిల్ 14న లక్ష్మీద్వారా విడుదలవుతుంది. వి. సాంబశివరావు దర్శకుడు.

● జయప్రద పిక్చర్స్ కలర్‌చిత్రం 'పండంటికాపురం' నాలుగుపాటను కోదండపాణి ఏప్రిల్ 4న గార్డెన్స్‌లో రికార్డింగు జరిపారు. సి. నా. రె. వ్రాసినపాటను సుశీల—బాలసుబ్రహ్మణ్యం పాడారు. పి. లక్ష్మీదీపక్ దర్శకుడు.

మద్రాసులో ముజిబుర్ రహమాన

ఏప్రిల్ 3 న నేను వాహినీ స్టూడియోకి వెళ్ళాను. మొదటి ఫ్లోర్‌లో త్రివేణీ ప్రొడక్షన్స్ వారి 'బడిపంతులు' చిత్రం ప్రారంభానికి వెండితెర యోధులందరూ అక్కడే కనిపించారు. ఇంతలో వృద్ధుని గెటప్‌లో నటరత్న రామారావు వచ్చారు. ఆయన్ను చూసి విస్తుపోయాను అచ్చంగా ముజిబుర్ రహమాన్ వలె కనిపించారు, నేను చెప్పింది నిజమని సినిమా చూస్తున్నప్పుడు మీరూ ఫీలవుతారు.

బడిపంతులు ప్రారంభం

మధ్యాహ్నం గం. 4—30 ని. లకు పూర్ణా జి కామరాజు స్విచ్ ఆన్ చేయగా, త్రివిక్రమరావు క్లాప్ కొట్టగా, మొదటి పాటను నాయకుడు రామారావుపై, దర్శకుడు చంద్రశేఖరరెడ్డి చిత్రీకరించారు. తొలినాటి షూటింగులో నాయిక అంజలీదేవి, రామకృష్ణ, కృష్ణంరాజులు పాల్గొన్నారు.

'బడిపంతులు' చిత్రంలో ఎన్టిఆర్—అంజలీదేవి ధరిస్తున్న పాత్రలు వుదాత్తమైనవి, వుత్తమోత్తమమయినవి. వీరిద్దరి కాంబినేషన్ను చూచి చాలాకాలం అయింది, ఈ చిత్రంలో వీరిద్దరికీ కుమారులు, కోడళ్ళు వున్నారు. రామకృష్ణ—జయంతి, కృష్ణంరాజు, విజయలలితలే వాళ్ళు. పిల్లకు ఒక్కగానొక్క కుమార్తె వుంది. ఆ పాత్రను పద్మిని ధరిస్తుంది.

'బడిపంతులు' చిత్రానికి డి. వి. నరసరాజు సంభాషణలను ఆచార్య ఆత్రేయ పాటలను సమకూర్చారు. సంగీతాన్ని - కె. వి.

అదొక పిచ్చాసుపత్రి. ఎనిమిది రకాల పిచ్చి కన్నెలు ఆసుపత్రిలో నానా భీభత్సం చేస్తున్నారు. వాళ్ల నడుమ 'బుల్లోడు' చలం యిరుక్కుని, నానా అవస్థలు పడతాడు. ఒకరు కూనిరాగాలు తీస్తే, మరొకరు కథాకాలక్షేపం చేస్తారు. ఒకరు పిచ్చి పిచ్చిగా నవ్వితే, వేరొకరు జంతువుల గొంతుకతో అరుస్తూ, చలంను తికమక పెడతారు. ఈ దృశ్యాన్ని దర్శకుడు కె. ఎస్. ఆర్. దాసు ఏప్రిల్ 3వరకు చిత్రీకరించారు. పిచ్చివాళ్ళకు ఒకపాట కూడా వుంది. 'గొబ్బిళ్లో...గొబ్బిళ్లో' అన్న పాటే యిది. అది కూడా చిత్రీకరించబడింది. పిచ్చిపట్టిన పడుచు పిల్లలెవరో తెలుసా? రాజశ్రీ, మీనాకుమారి, సంధ్యారాణి, ఝాన్సీ, విజయభాను, లీలారాణి మరో యిద్దరు.

'ఊరికి వుపకారి' నాయిక ఆరతిని చూసాను. ఇంత మంచి అందకత్తెను, మన పరిశ్రమ సరిగ్గా వినియోగించుకోలేదే అన్న భావం నాకు కలిగింది. తెలుగు ఉచ్చారణ కాస్త యిబ్బంది పెట్టవచ్చు. కానీ, కాస్త టైం స్పేర్‌చేస్తే, తెలుగు ఉచ్చారణ సరిగ్గా వచ్చే అవకాశం కనిపిస్తుంది. ఈ చిత్రం ఎం. ఎస్. రెడ్డి జాతకాన్ని మార్చడం తథ్యం అనిపిస్తుంది, కథ విన్న తర్వాత.

పై చిత్రానికి రాజశ్రీ మాటలను, అన్నయ్య ఛాయను, సత్యం సంగీతాన్ని నిర్వహిస్తున్నారు. ముఖ్యపాత్రలను గుమ్మడి, అంజలీదేవి, పద్మనాభం, రమాప్రభ, అల్లు రామలింగయ్య పోషిస్తున్నారు.

తగవు తెచ్చిన తంటా!

మెడికల్ కాలేజీలో వేణు, రాధలు చదువుతున్నప్పుడు ఇద్దరూ చీటికిమాటికి తగవులాడుకొనే వాళ్ళు. ఇద్దరూ డాక్టర్లు అయిన తర్వాత తగవు మరచిపోయి, మనస్సు విప్పి మాట్లాడుకునేవాళ్ళు. ఇద్దరి ధ్యేయం ఒక్కటే గావడంతో, తరచుగా కలుసుకోవడంతో, వాళ్ళ పరిచయం ప్రణయంగా మారింది. హృదయాలు కలిసాయి; భావాలు కలిసాయి; కళ్ళూ కళ్ళూ కలిసాయి. వలచిన వాడితోటి జీవితం వనవాసమైనా అంగీకారమేనని చిన్నవాడి అండకు చేరింది రాధ. మరి వేణు ఆమెను చేరదీసి, పరిణయం

ధ్రువతార అస్తమించింది

దాదాపు రెండు దశాబ్దాలకి పైగా హిందీ చలనచిత్రరంగంలో ప్రముఖ తారగా ప్రకాశించిన మీనాకుమారి మార్చి 31వ తేదీ మధ్యాహ్నం బొంబాయిలోని సెయింట్ ఎలిజబెత్ నర్సింగ్‌హోమ్‌లో మరణించింది. కాలేయానికి సంబంధించిన జబ్బుతో గత ఆరు సంవత్సరాలుగా బాధపడుతూనే ఉందామె. చనిపోవడానికి మూడు రోజులక్రితం ఆమెని స్పృహలేని పరిస్థితిలో ఆస్పత్రిలో చేర్చారు. తుది క్షణం దాకా ఆమెకి తెలివి రానే లేదు.

మీనాకుమారి అసలుపేరు శ్రీమతి మెహజబీనారా బేగం కమాల్. 1932 ఆగస్టు 1 వ తేదీన బొంబాయిలో జన్మించింది. ఆమె తల్లి శ్రీమతి ఇక్బాల్‌బేగం కూడా ఒకప్పుడు పేరు పొందిన నటే. మీనాకుమారి చిన్న వయసులోనే నట జీవితాన్ని బాలతార



బేబీమీనాగా ప్రారంభించింది. ఇంత వరకూ మీనాకుమారి నటించిన చిత్రాల సంఖ్య దాదాపు వంద దాకా ఉంటుంది. ప్రముఖ నటులతో వైవిధ్యం గల పాత్రల నెన్నిటినో ప్రతిభావంతంగా పోషించింది. శోక పాత్రలలో నటించి ప్రేక్షకులకుల కంట తడి పెట్టించింది. ఆమె నటించిన చిత్రాలు చాలావరకూ అఖండవిజయాలు సాధించాయి. ఉత్తమ నటిగా ఎన్నో ఎవార్డులని అందుకున్నది మీనాకుమారి.

బైజుబావరా, శారద, సాహెబ బీబీ అవుర్‌గులామ్, పరిణీత, దిల్ అప్‌నా ఔర్ ప్రీత్‌పరాయా, ఏక్‌హీ రాస్తా, మేరే అప్‌నే, ఫూల్ ఔర్ పత్తర్ చిత్రాలు మీనాకుమారి నట జీవితానికి గీటురాళ్ల వంటివి.

మీనాకుమారి నటించిన ఆఖరి చిత్రం పకీజా. ఆ చిత్రానికి ఆమెభర్త కమాల్ అమ్‌రోహి దర్శకనిర్మాత. ప్రముఖ నటుడు రాజ్‌కుమార్‌తోకలిసి నాయికగా నటించింది ఆ చిత్రంలో.

మీనాకుమారి మంచినటే కాక చక్కని కవయిత్రి, మధురగాయని కూడా. ఉర్దూలో ఆమె కూర్చిన, గానం చేసిన కవితలలో కొన్ని లాంగ్‌ప్లే రికార్డులలో కూడా వచ్చాయి.

మీనాకుమారి మరణవార్త తెలియగానే బొంబాయిలోని పాలీహిల్స్‌లో ఉన్న ఆమె యింటికి బంధుమిత్రులు, అభిమానులు, ప్రముఖ నటీనటులు, దర్శక నిర్మాతలు ప్రవాహంగా వచ్చి సజలనయనాలతో, వ్యధిత హృదయాలతో ఆ మహానటికి అంతిమ వీడ్కోలు యిచ్చారు.

ఇస్లామ్ మతాచారం ప్రకారం ఆమె భౌతికకాయాన్ని మధ్య బొంబాయిలో ఉన్న మజగావ్‌లోని రెహ్మెట్‌బాగ్ కబరస్తాన్‌లో ఖననం చేశారు.

(ఒ. వి.)

చేసుకున్నాడా? లేక వద్దు పొమ్మని కసిరి కొట్టాడా? అనేడి ప్రశ్నలకు సమాధానం దొరకాలంటే ఉషశ్రీ వారి 'మానవుడు—దానవుడు' సినిమా చూడాల్సిందే. వేణుగా శోభన్, రాధగా శారద నటించారు. శోభన్ బాబు జగన్‌గా కూడా ఈ చిత్రంలో కని పిస్తాడు. రాధ తండ్రిగా సత్యనారాయణ, వేణు అక్కగా కృష్ణకుమారి నటించారు. హాస్యం లేనిదే యే చిత్రం శోభించదుగదా. అందుకే రాజబాబు పాత్ర.

సినిమా

'మానవుడు - దానవుడు' కథను చిన్నవ రెడ్డి వ్రాయగా, మాటలను మోదుకూరి జాన్సన్ సమకూర్చారు. పతాక సన్నివేశంలో జాన్సన్ కలం విజృంభించింది. శోభన్, శారద, సత్యనారాయణ, కృష్ణకుమారి క్లైమాక్స్ దృశ్యంలో పోటీ పడి నటించారట. ఈ చిత్రానికి సుఖదేవ్ ఛాయను, అంకిరెడ్డి కూర్పును, అశ్వద్ధామ సంగీతాన్ని నిర్వహించారు. దర్శకత్వం పి. చంద్రశేఖరరెడ్డి. విడుదల: అసిల్ ప్రభాస్ ద్వారా నవయుగ.

చలనచిత్ర పరిశ్రమను క్రుంగదీస్తున్న పన్నులు! వైజయంతిమాలకు మగబిడ్డ!

అసలే పన్నుల భారంతో సతమతమవుతున్న చలనచిత్ర పరిశ్రమ మీద—ఇటీవల అదనపు పన్ను విధించి ఆ బాధను మరింత అధికం చేశారు కేంద్ర అర్థిక మంత్రి. ప్రతి సంవత్సరం ఏదో ఒక రూపాన సినిమా పరిశ్రమ మీద కొత్త పన్నులు వేస్తూనే వున్నది ప్రభుత్వం.

శరణార్థుల సహాయం పేరిట కిందటి డిశంబర్‌లో వినోదపు పన్నుమీద అదనపు సర్‌చార్జి విధించారు. ఇది ఈ తాత్కాలికం అన్నారు కాని, పర్మినెంటు అయింది. ఇపుడు ఎక్సయిజు డ్యూటీ పెంచారు. ఈ పెరిగిన ఎక్సయిజు సుంకం వల్ల కలర్ చిత్రాలు నిర్మించేవారు పెద్ద ఇబ్బందిని ఎదుర్కోవలసి ఉంటుంది. హిందీలో నిర్మించబడే కలర్ చిత్రానికయితే ఇప్పుడు లక్షరూపాయలు అదనంగా అవుతుంది. తమిళ చిత్రానికయితే రూ. 60, 000, తెలుగు చిత్రానికయితే రూ. 30 వేల నుంచి 40వేలవరకూ ఎక్కువ అవుతుంది. అంటే ఈ ఎక్సయిజు సుంకం విడుదలయ్యే ప్రింట్లను బట్టీ వాటి పొడవును బట్టీ ఉంటుంది. 4000 మీటర్లు దాటిన ఒక చిత్రం ఒక ప్రింటు మీద సుమారుగా వెయ్యిరూపాయలు అదనపు సుంకం పడిందన్నమాట!

మన తెలుగుచిత్రాల ప్రింట్లు సాధారణంగా 25 నుంచి 30 వరకూ వేస్తారు. కొందరు 40 ప్రింట్లు కూడా వేస్తారు. నలుపు తెలుపు చిత్రం ప్రింటు ఒకటికి ఇప్పుడు 10 నుంచి 15 వేల వరకూ అవుతూంది.

లక్షలకు లక్షలు వెచ్చించి, నానా యాతనలూ పడి ఒక చిత్రాన్ని పూర్తిచేసిన నిర్మాతకి— ఆ డబ్బు పైసల రూపంలోవస్తుంది. పెట్టుబడులు, కమిషన్‌లు, ఎగ్జిబిటర్ల శాతాలు, ప్రభుత్వపు పన్నులు, అన్నిపోయాక నిర్మాతకి వస్తుంది. ఆ వచ్చేది అతనుపెట్టిన డబ్బులో సగం కావచ్చు. పాతిక కావచ్చు. ఒకోసారి అసలు రాకపోవచ్చు. ఇంతకీ నష్టపోయేది ఒక్క నిర్మాత మాత్రమే. అతని మంచి—చెడుల్ని గుర్తించే వాళ్లు ఎవరూ లేరు. నిర్మాత పచ్చగా ఉన్నప్పుడే పరిశ్రమ పదికాలాలపాటు వర్ధిల్లుతుంది. మంచి చిత్రాలు వచ్చే అవకాశమూ వుంటుంది.

బంగారు గుడ్లను పెట్టే బాతును చంపటం ప్రభుత్వం అభిమతం కాకపోవచ్చు, కాని, ఆపరిస్థితి రాకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. ఏపరిశ్రమద్వారా అయితే ఏటా కొన్ని కోట్ల రూపాయలు వస్తున్నదో— ఆపరిశ్రమ పట్ల చిన్నచూపు మానేసి— ఉదార బుద్ధిని కనపరచటం ప్రభుత్వ తక్షణ కర్తవ్యం!.

వైజయంతిమాలకు మగబిడ్డ!

ప్రముఖనటి సర్తకి శ్రీమతి వైజయంతిమాల మార్చి 29న బొంబాయిలోని ఒక ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌లో మగబిడ్డను కన్నది. ఆ బిడ్డ పుట్టినప్పటి బరువు 7 పౌన్లు అని— వైజయంతిమాల భర్త డాక్టర్ బాలి చెప్పారు.

—మోహన్ కుమార్

జమున—పాత్రలు

1972 లో జమున అతి క్లిష్టమైన పాత్రలను పోషిస్తూంది. ఆమె పరిశ్రమకి వచ్చి 20 సంవత్సరాలు అయింది. ఇంతవరకు జమున ఎన్నో రకాల పాత్రలను పోషించింది. పడుచు పిల్లగా, అల్లరిపిల్లగా బాధ్యత గల స్త్రీమూర్తిగా, అమాయకురాలిగా, త్యాగశీలిగా నటించి, అన్నిటా తన ప్రత్యేకతను నిరూపించింది.

జమునకి వయస్సు పెరుగుతున్న కొద్దీ వర్చస్సు, తేజస్సు మరింతగా పెరిగి, కొత్త అందంతో విరాజిల్లుతూ వుంది. ఇప్పుడామె నటిస్తున్న పాత్రలన్నీ వెరైటీ నటన్ను చూపెట్టేవిగా వున్నాయి. ప్రస్తుతం జమునకి ఒక్క రోజు కూడా తీరిక దొరకడం లేదు. అంత బిజీగా షెడ్యూల్సు వున్నాయి ఆమెకు. 'తాసిల్దారుగారి అమ్మాయి' లోని పాత్రకి, 'సంపూర్ణ రామాయణం' లోని కైకేయి పాత్రకి ఎంత వ్యత్యాసం ఉందో, కైక వేషానికి, కలెక్టరు జానకి భూమికకీ అంత తేడా ఉంది. ఒక పాత్రలో జమున జీవించింది, అన్నారు. రెండవ దానికోసమే ఆమె పుట్టిందిరా అన్నారు. కలెక్టర్ అంటే ఇలా ఉండాలి, అంటున్నారు. దీన్ని బట్టి మనకేం అర్థమవుతూంది. జమునకు ప్రజాదరణ ఎప్పుడూ ఉంటుంది అన్న నిజం బయట పడింది.

జమున అంగీకరించిన చిత్రాలు: పేద కోడలు, సుభాషిణి, వాహినీ స్టూడియో, డబ్బుకు లోకం దాసోహం, వెంకటరంగా పిక్చర్స్, సూర్యరాజ్ పిక్చర్స్, పండంటి కాపురం, చిరంజీవి చిత్ర గాక మరి మూడు చిత్రాలకు ఒప్పందం జరగబోతూంది.

పేరు మార్పు

అమర్‌ఛాయా నిర్మిస్తున్న హిందీ చిత్రానికి మొదట్లో 'మగ్‌రూర్' అని పేరు పెట్టారు. అదిప్పుడు 'వాస్తా' అని మార్చబడింది. ఈ చిత్రంలో రాజేష్ ఖన్నా—రాఖీ ముఖ్యపాత్రధారులు.

సినిమాల్లో నటించే మిస్ ఇండియా

ఇండియా అందగత్తెగా ఎన్నుకోబడిన 'ప్రేమా' సినిమాల్లో నటించడానికి నిర్ణయించింది. అందుకోసం, ప్రేమా యిప్పుడు పూనా ఫిలిం యినిస్టిట్యూట్‌లో చేర బోతూంది.

జెక్ వెళ్తున్న రాజ్!

జెకోస్లవేకియా దేశంలో జరగనున్న కార్లవేరి చిత్ర వుత్సవంలో పాల్గొనవలసిందిగా రాజకపూర్‌కి ఆహ్వానం వచ్చింది. ఈ వుత్సవంలో మృణాలసేన్ నిర్మించిన 'ఇంటర్వ్యూ' వంగచిత్రం ప్రదర్శింపబడుతుంది. ఈ వుత్సవం జూన్‌లో జరుగుతుంది.

నాయిక పాత్రలో జీనత్ అమన్

'హరేరామ హరేకృష్ణ' చిత్రంలో నటించిన జీనత్ అమన్‌కి నసీర్ హుసేన్ కథానాయిక పాత్రను యిచ్చారు. ఆవిడకి భర్తగా విజయ్ అరోరా నటిస్తారు. సంగీతం; ఆర్. డి. బర్మన్.

మైసూరులో దేవ్ ఆనంద్

నవకేతన్ ఇంటర్నేషనల్ తరఫున నటుడు దేవానంద్ నిర్మిస్తున్న 'హీరా పన్నా' చిత్రం యొక్క షూటింగు మైసూర్లో జరుగుతూంది. దేవ్‌తో జీనత్ అమన్ నాయికగా నటిస్తూంది. ఆర్. డి. బర్మన్ సంగీత సారథి. దేవానంద్ దర్శకుడు.

జయభాదురి విజృంభణ

'గుడ్డీ' చిత్రంలో జయభాదురి అద్భుతంగా నటించింది. యావద్భారతం ఆమె నటన్ని మెచ్చుకుంది. అందుకే, ఆమెకు యిప్పుడు హిందీలో 20 చిత్రాలకు ఒప్పందం జరిగింది. ట్యాలెంటు వున్న వాళ్ళకీ, పొర్కెట్టు వెతుక్కుంటూ వస్తుంది.

—శ్రీనివాస్

పుస్తకాలు

నాలుగు పుస్తకాలు

1. కనరా నీ దేశం

రచన:—వడ్డెపల్లి కృష్ణ, యువ సాహితీ ప్రచురణ. పుటలు—96. వెల రు. 2—50 ప్రతులకు: వడ్డెపల్లి కృష్ణ, సిరిసిల్ల: కరీంనగర్.

2. భావజ్యోత్స్న

రచన:—తాడాల సుబ్బరాజు 'శాంత్యశ్రీ' పుటలు—101. వెల రు. 2—00 ప్రతులకు:—శ్రీవాసవీ పబ్లికేషన్సు. 9/211. పోస్టాఫీస్ వీధి. భవశేశ్వరం—తూర్పుగోదావరి జిల్లా.

3. ఎరుపు


రచన:— సుబ్బారావు పాణిగ్రాహి. పుటలు—54. మూల్యం — అమూల్యం. ప్రతులకు:— చెరబండరాజు. 2—2—359 అంబరుపేట, హైదరాబాదు—3.

4. మధుకాలం

రచన:— నారపరెడ్డి. పుటలు — 72. వెల రు 2—00, ప్రతులకు : — అరుణరేఖా గ్రంథమాల. సోమరాజు పల్లె పోస్టు. (వయా) వైపాడు. నెల్లూరుజిల్లా.

1. ఇది 87 గేయాల సంపుటి. ప్రబోధ గేయాలతోపాటు దేశభక్తి, వర్ణన, శృంగార, భక్తి మొదలయిన గేయాలు కలగాపులగంగా సమీకరించబడినవి. అన్నిటిది చక్కని నడక. 'మాట లేమో తీపిరా, మనసేమో పాపిరా,' అంటూ గోముఖ వ్యాఘ్రాలను ఎత్తిచూపే ప్రబోధగేయాలు, 'చేయువాడు ఒకడైతే మేయువాడు ఇంకొకడు' లాంటి తేలిక పదాల సామ్యవాద గీతికలు 'భరత దేశ వాసులం, భరతమాత అనుపులం' వంటి చాలన గేయాలు పాఠకుల మనస్సుల్లో హత్తుకొని పోగలవు.

'జై జవాన్, జై కిసాన్' నినాదం ముఖచిత్రంలో భావాత్మకంగా చిత్రీకరింపబడింది. ఉత్తమ భావాలు, తేలిక భాషలో, ఉద్రూతలూగించే ఉత్తేజంతో గేయ రూపం ధరించాయి. అనేక భావాల గేయాలుండటం చేత ప్రతివారికి దీని అవసరం గోచరిస్తుంది.



అమెరికా జియోలాజికల్ సర్వేవారు తయారు చేసిన అంగారకగ్రహంయొక్క దక్షిణధృవం 'స్కోరియా మాప్.' ఇది ఆ గ్రహంమీద ఎగుడు దిగుళ్ళని కొలమానప్రకారం చూపిస్తుంది. (—యూసిస్)

ఈ యువకవి 'ఎగిరి ఎగిరి గగనసీందిర సిగపువ్వు'గా, వెలుగుతూ 'మనిషి మనిషిలో వాడని మల్లె మనసు పూయిస్తా'నని చేసిన ప్రతిన సార్థక పరచుకొంటాడనటంలో సందేహం లేదు.

* *

2. తన వృత్తి వేరయ్యి, అవకాశము లభించడమే దుర్లభమైనా గూడా కవితా కన్యను చేబట్టి తన ప్రథమ కృతికే పండిత వర్యుల ఆశీసులను పొందగలిగిన కవి. కాని ఈ రచనలో గేయాల కన్న పద్యాలు చాలా బాగున్నాయి కొన్ని గేయాలల నడక కుంటు పడుతున్నది. 'ప్రబోధం' అనే శీర్షికలో 4వ గేయం ఇందు కుదాహరణ 'పరమావధి' 'మహాత్మ'లోని కందరచన చాలా బాగుంది.

మానవుని మనోల్లాసం, సంఘ సంస్కారం విశ్వశాంతి, ఇవే తన ఆశయాలని కవి మొదటనే చెప్పినారు. చాలా గేయాలు అందు కనుగుణ్యంగానే ఉన్నాయి. 'సంస్కారం', 'ఉన్మేషం'లో సంస్కార పిపాస ప్రకటిత మౌతుంది. మానవ శృంగార విలాస చేష్టలు ప్రకృతి సుందరీ విలాసాలతో మేళవించే తులనాత్మక గేయాలు చాలా సొంపుగా వున్నాయి. 'మధుర స్మృతి', 'నాట్యకుమారి' 'కంది చెట్టు' ఇందుకు తార్కాణము.

నిగూఢ భావాలను తేలిక భాషతో కరతలామలకం చేసే 'విసర్గము' ఇందలి ప్రత్యేకత. 'ఆశయే జీవము ఆదర పాశము'— మార్పులే కోర్కెలు —మమతల దారులు' కఠోరమగు సమస్యలకు చక్కని విశ్లేషము.

'భరత మాత' అనే గేయము 'మా తెలుగు తల్లి' అనే ప్రసిద్ధ గేయాన్ని 'పిపీలికా విలాపము' కరుణశ్రీ గారి పుష్ప విలాపాన్ని మరపించే టట్టుగా ఉన్నాయి. మొత్తముమీద కొమ్మ కొమ్మకో కోయిలను కూయిస్తూ రెమ్మ రెమ్మకో పూవును పూయించడంలో కవికి సాఫల్యత దొరకగలదని చెప్పవచు.

* * *

3. శ్రీకాకుళపు కొరడవుల్లో కాన రాకుండా పోయిన లావా ప్రవాహాన్ని ఆంధ్ర పాఠకులకు సుపరిచితం చేసిన సంకలన కర్త రమణారెడ్డి గారు, ఈ హృదయోత్తేజక సాహిత్యాన్ని మనకందించిన 'విరసం' వారు అభినందనీయులు.

'త్యాగే నైకే అమృతత్వ మానశుః' అని వేదము. ఒక్క త్యాగములోనే అమరత్వముంది. అట్టి అమర జీవి, సుబ్బారావు. మాతృభాష ఒడియా అయినా తేనెలొలికే తెలుగు భాషను ఆయన స్వంత పరచుకొన్నాడు. ఈ త్యాగమూర్తి విగ్రహంలోనే గాక, భావాల్లో, కవిత్వంలో గూడా విప్లవం ఖంగు ఖంగున మ్రోగుతుంది.

మొత్తం గేయాలు 'అంకితం'తో సహా 20. అన్నీ ముత్యపు తునకలే. ఆయన నిర్భయత్వం, దృఢదీక్ష, వీటిలో మూర్తీభవించింది. 'ఎరుపు'ను [illegible]పడే వారిని 'మీకంటే పసిపిల్లలు [illegible]దార్పి చిచ్చి కొట్టినాడు. 'కష్టజీవులం మేము కమ్యూనిస్టులం— అవునన్నా కాదన్నా ఆదే యిష్టులం' అని, రొమ్ము విరిచి గర్జించాడు. బుర్రకథను గూడా చక్కగా కదం త్రొక్కించాడు. 'అంచాలకు తల వంచం' అంటూ అంచ గొండిసమాజానికి చక్కని వివాదం సూచించాడు.

'నిర్బంధానికి భయపడే రివిజనలిస్టులం కాము.' అనటంలో మాత్రం కమ్యూనిష్టు ప్రపంచంలోని చీలికను ఇంకా పెద్దది చేస్తున్నట్లు కనుపిస్తుంది. 'తుపాకి గొట్టంలలోనే స్వాతంత్ర్యం' అనే నినాదం అందరికీ గిట్టదు. ఏమైనా సుబ్బారావుగారి వీర కృత్యాలు, పలుకులు, చివరకు కవితలు గూడా ఆదర్శ పూర్ణమయిన అమరత్వాన్ని సంపాదించుకొన్నాయి.

* * *

4. ఇది హిందీ మహాకవి, హరివంశ రాయ్ బచ్చన్ గారి మధుశాల కనువాదము. మధుశాల కవితా పరంపరకు మూలకందము ఉమర్ ఖయ్యాంగారి రుబాయితులు. బచ్చన్‌గారి మధుశాలపై గూడ వాని ప్రభావం పూర్తిగా పడినా, దీనికొక ప్రత్యేకత ఉంది. ఆనాటి హిందీసాహిత్యంలో వెల్లుబుకుతూ యున్న దుఃఖవాదాన్ని విరోధిస్తూ కవి హాలావాదాన్ని సృష్టించినాడు. అదే మధుశాల రచనకు నాంది. ప్రథమంలోనే మహాకవి 'భావు కతా అంగూర్ లతాసే ఖీంచ్ కల్పనాకీహాలా— కవి బన్‌కర్‌హై సాకీ ఆయా భర్‌కర్ మధు కావ్యాలా' అని తన లక్ష్యాన్ని స్పష్టం చేశారు. అంతేకాదు. ఈ మధుశాల ప్రత్యేకతను గూడా నొక్కి చెప్పాడు 'కభీన కణ్ భర్ ఖాలీహోగా— లాఖ్ పియే, దోలాఖ్ పియే, పాఠక గణ్ హై పీనేవాలే— పుస్తక్ మేరీ మధుశాలా— 'అన్నారు.

బచ్చన్‌గారి మధుశాల— ధర్మ గ్రంథాలను తగుల పెట్టేవారికి, పండిత, ఫాదరీల ఉచ్చులను ఛేదించే వారికి, మందిరములు, మసీదులు చర్చీలను ధ్వంసం చేసేవారికి మాత్రమే స్వాగతం పలుకుతుంది.

మద్యపానం వేదోక్తమని నిరూపించినాడు. మసీదులు, మందిరాలు, తగాదాలను రెచ్చగొడతాయి. కాని మదిరాలయం మానవులందరినీ కలుపుతుంది. అంతేకాదు 'ఆసవాలయ మందు ధనికుండు పేదయన్ తారతమ్యము లేదు.' అందుచేతనే అంత్యకాలములో తులసీ జలముకు బదులుగా మధువే తన నోటిలో గ్రుమ్మరించమన్నాడు. తన చితిని గంగాజలముతో కాక మధురసముతో ప్రోక్షించ మన్నాడు.

అనువాదకులు నారపరెడ్డిగారు మొదటిలోనే 'ఇందులో కొంచెమైనా రసానుభూతి నందగలిగితే బచ్చన్‌గారి కవితా సౌందర్యాన్నభినందించండి. ఏదైనా నీరసం కనిపిస్తే అనువాదకుని దౌర్బల్యానికి సానుభూతి చూపండి.' అని తన విశాలహృదయాన్ని వెల్లడించుకొన్నారు. వీరు చెప్పిన మొదటి భావాన్ని కాదనలేముగాని తన అసమాన కావ్య ప్రతిభతో ఈ అనువాదంలోగూడా మూల రచనను మించిన సౌందర్యాన్ని వీరు ప్రదర్శింప గలిగారు,

—డి. కామేశ్వరరావు

ముఖాముఖీ

(55వ పేజీ తరువాయి)

కవర్ చేయబడి వుంటుంది. ఆ గుడ్డమీద ఆ తారపేరు రాసి ఉంటుంది.

ఇటీవల నేను ఒకరోజు వాహినీ స్టూడియోలో ఒకచిత్రం షూటింగ్ సందర్భంగా వెళ్ళినపుడు— ఆ ఫ్లోర్‌లో ఒక తార కుర్చీ కనిపించింది. కవరుమీద 'శ్రీదేవి' అని ఉంది. అపుడు సెట్లో ఆ ఆర్టిస్టు లేదు. కొంతసేపటికి బి.సరోజాదేవి వచ్చి ఆ సీట్లో కూచున్నారు.

"ఈ కుర్చీ మీదా?" అని అడిగాను. అందుకామె "అవును!" అంటూ నా సందేహాన్ని పసిగట్టి—నవ్వి "ఈ కుర్చీమీద "శ్రీదేవి"అని వుందనా అలా అడిగారు?" అన్నారు.

"అవును! మీ పేరు ఉండక ఆ కుర్చీ మీద మరి శ్రీదేవి అని ఉందేమిటి?" ప్రశ్నించాను.

"మా వారి పేరులోని మొదటి అక్షరమూ, నా పేరులోని చివరి అక్షరాలు కలిపితే శ్రీదేవి అయింది. అందుకే ఆ పేరు పెట్టాను. బెంగుళూర్‌లో వున్న మాయింటి పేరు కూడా శ్రీదేవే!" అన్నారు సరోజాదేవి.

ఆమెకి శనివారం అంటే చెప్పలేనంత యిష్టం. ఆ రోజున ఆంజనేయస్వామికి పూజ చేస్తారు. ఆంజనేయస్వామిని బ్రహ్మచారులు ఆరాధిస్తారు. అదయినా మగవాళ్ళు మాత్రమే చేస్తారు సాధారణంగా. స్త్రీ, అందునా గృహస్థ జీవితం గడుపుతున్న సరోజాదేవి ఇంకా ఆంజనేయస్వామిని ఆరాధించటం ఒక విశేషమేమరి! ఆమె జీవితంలో ఇంతవరకు జరిగిన గొప్ప పనులన్నీ శనివారం రోజునే జరిగాయట! తనకు 'పద్మశ్రీ' బిరుదురావటం, భర్తతో కలసి రష్యా వెళ్లటం మున్నగు సంఘటనలన్నీ శనివారంరోజునే సంభవించాయని సరోజాదేవి చెప్పారు.

సరోజాదేవి ఇపుడు విశ్వజ్యోతి పిక్చర్స్ వారి 'మా అమ్మ దేవత'లోనూ, జయప్రద పిక్చర్స్‌వారి వర్ణచిత్రం 'పండంటి కాపురం' చిత్రంలోనూ నటిస్తున్నారు.

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1; and at Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada 3.
Editor : S. Sambhu Prasad.



అందమైన కురులుగల ఈ సుందరి టెలివిజన్ తార కాదు; అత్యాధునికమైన
బికినీలను ప్రదర్శించే మోడల్ అమ్మాయి లీజ్ హాలీ



అశోకా శాండల్ వుడ్ (Regd)
ఫేస్-టాల్కం & ఆల్ పర్పస్ పౌడర్లు
మీకు సదా నవయవ్వనశోభ-నిత్య నూతన సౌందర్యము
మరియు మరులుగొల్పు-చందనపరిమళము కావలెననిన
సదా అశోకా శాండల్ వుడ్ పౌడర్సునే వుపయోగించండి

విజయా కెమికల్సు, మద్రాసు-7.